# The Third Book of Moses, called Leviticus

## లేవీయ కాండము 1వ అధ్యాయము

### దహనబలి-గోవుల మందలో నుండి

1 యెహోవా మోషేను పిలిచి ప్రత్యక్షపు గుడారములో నుండి అతనికీలాగు సెలవిచ్చెను. 2- నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము - మీలో ఎవరైనను యెహోవాకు బలి అర్పించునప్పుడు, గోవుల మందలో నుండిగాని గొఱ్ఱెల మందలోనుండిగాని మేకలమందలోగాని దానిని తీసికొని రావలెను. 3 అతడు దహనబలిరూపముగా అర్పించునది గోవులలోనిదైన యెడల నిర్దోషమైన మగదానిని తీసికొని రావలెను. తాను యెహోవా సన్నిధిని అంగీకరింపబడునట్లు ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వార మునకు దానిని తీసికొని రావలెను. 4 అతడు దహనబలిగా అర్పించు పశువు తలమీద తన చెయ్యి నుంచవలెను. అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము కలుగునట్లు అది అతని పక్షముగా అంగీకరింపబడును. 5 అతడు యెహోవా సన్నిధిని ఆ కోడెదూడను వధించిన తరువాత యాజకులైన అహరోను కుమారులు దాని రక్తమును తెచ్చి ప్రత్యక్షపు గుడారము ఎదుటనున్న బలిపీఠము చుట్టు ఆ రక్తమును ప్రోక్షింపవలెను. 6 అప్పుడతడు దహనబలిరూపమైన ఆ పశుచర్మమును ఒలిచి, దాని అవయవములను విడదీసిన తరువాత 7 యాజకుడైన అహరోను కుమారులు బలిపీఠము మీద అగ్నియుంచి ఆ అగ్నిమీద కట్టెలను చక్కగా పేర్చవలెను. 8 అప్పుడు యాజకులైన అహరోను కుమారులు ఆ అవయవములను తలను క్రొవ్వును బలిపీఠము మీద నున్న అగ్నిమీది కట్టెలపైని చక్కగా పేర్చవలెను. దాని ఆంత్రములను కాళ్లను నీళ్లతో కడుగవలెను. 9 అది యెహోవాకు ఇంపైన సువాసనగల దహనబలియగునట్లు యాజకుడు దానినంతయు బలిపీఠము మీద దహింపవలెను.

**Leviticus 1** :***The offerings. - From the herds.*** 1:1 And the LORD called unto Moses, and spake unto him out of the tabernacle of the congregation, saying, 1:2 Speak unto the children of Israel, and say unto them, If any man of you bring an offering unto the LORD, ye shall bring your offering of the cattle, *even* of the herd, and of the flock. 1:3 If his offering *be* a burnt sacrifice of the herd, let him offer a male without blemish: he shall offer it of his own voluntary will at the door of the tabernacle of the congregation before the LORD. 1:4 And he shall put his hand upon the head of the burnt offering; and it shall be accepted for him to make atonement for him. 1:5 And he shall kill the bullock before the LORD: and the priests, Aaron’s sons, shall bring the blood, and sprinkle the blood round about upon the altar that *is by* the door of the tabernacle of the congregation. 1:6 And he shall flay the burnt offering, and cut it into his pieces. 1:7 And the sons of Aaron the priest shall put fire upon the altar, and lay the wood in order upon the fire: 1:8 And the priests, Aaron’s sons, shall lay the parts, the head, and the fat, in order upon the wood that *is* on the fire which *is* upon the altar: 1:9 But his inwards and his legs shall he wash in water: and the priest shall burn all on the altar, *to be* a burnt sacrifice, an offering made by fire, of a sweet savour unto the LORD.

### దహనబలి-గొఱ్ఱెల యొక్కగాని మేకలయొక్కగాని మందలో నుండి

10 దహనబలిగా అతడు అర్పించునది గొఱ్ఱెల యొక్కగాని మేకలయొక్కగాని మందలోనిదైన యెడల అతడు నిర్దోష మైన మగదాని తీసికొని వచ్చి 11 బలిపీఠపు ఉత్తరదిక్కున యెహోవా సన్నిధిని దానిని వధింపవలెను. యాజకులగు అహరోను కుమారులు బలిపీఠము చుట్టు దాని రక్తమును ప్రోక్షింపవలెను. 12 దాని అవయవములను దాని తలను క్రొవ్వును విడదీసిన తరువాత యాజకుడు బలిపీఠము మీద నున్న అగ్నిమీది కట్టెలపైని చక్కగా పేర్చవలెను. 13 దాని ఆంత్రములను కాళ్లను నీళ్లతో కడుగువలెను. అప్పుడు యాజకుడు దానినంతయు తెచ్చి బలిపీఠముమీద దానిని దహింపవలెను. అది దహనబలి, అనగా యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము. 14 అతడు యెహోవాకు దహనబలిగా అర్పించునది పక్షిజాతిలోనిదైన యెడల తెల్లగువ్వలలో నుండిగాని పావురపు పిల్లలలో నుండిగాని తేవలెను. 15 యాజకుడు బలిపీఠము దగ్గరకు దాని తీసికొనివచ్చి దాని తలను త్రుంచి బలిపీఠము మీద దాని దహింపవలెను, దాని రక్తమును బలిపీఠము ప్రక్కను పిండవలెను. 16 మరియు దాని మలముతో దాని పొట్టను ఊడదీసి బలి పీఠపు తూర్పుదిక్కున బూడిదను వేయుచోట దానిని పారవేయవలెను. 17 అతడు దాని రెక్కలసందున దాని చీల్చవలెను గాని అవయవ విభాగములను విడదీయకూడదు. యాజకుడు బలిపీఠముమీద, అనగా అగ్ని మీది కట్టెలపైని దానిని దహింపవలెను. అది దహనబలి, అనగా యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము.

***From the flocks, and of fowls.*** 1:10 And if his offering *be* of the flocks, *namely,* of the sheep, or of the goats, for a burnt sacrifice; he shall bring it a male without blemish. 1:11 And he shall kill it on the side of the altar northward before the LORD: and the priests, Aaron's sons, shall sprinkle his blood round about upon the altar. 1:12 And he shall cut it into his pieces, with his head and his fat: and the priest shall lay them in order on the wood that *is* on the fire which *is* upon the altar: 1:13 But he shall wash the inwards and the legs with water: and the priest shall bring *it* all, and burn *it* upon the altar: it *is* a burnt sacrifice, an offering made by fire, of a sweet savour unto the LORD. 1:14 And if the burnt sacrifice for his offering to the LORD *be* of fowls, then he shall bring his offering of turtledoves, or of young pigeons. 1:15 And the priest shall bring it unto the altar, and wring off his head, and burn *it* on the altar; and the blood thereof shall be wrung out at the side of the altar: 1:16 And he shall pluck away his crop with his feathers, and cast it beside the altar on the east part, by the place of the ashes: 1:17 And he shall cleave it with the wings thereof, *but* shall not divide *it* asunder: and the priest shall burn it upon the altar, upon the wood that *is* upon the fire: it *is* a burnt sacrifice, an offering made by fire, of a sweet savour unto the LORD.

# లేవీయ కాండము 2వ అధ్యాయము

## ధాన్యార్పణల నైవేద్యము

1 ఒకడు యెహోవాకు నైవేద్యము చేయునప్పుడు అతడు అర్పించునది గోధుమపిండిదై యుండవలెను. అతడు దానిమీద నూనెపోసి సాంబ్రాణి వేసి 2 యాజకులగు అహరోను కుమారుల యొద్దకు దానిని తేవలెను. అందులో నుండి యాజకుడు తన చేరతో చేరెడు నూనెయు చేరెడు గోధుమపిండియు దాని సాంబ్రాణి అంతయు తీసికొని యెహోవాకు ఇంపైన సువాసనగల హోమముగా బలిపీఠము మీద అందులో ఒక భాగమును జ్ఞాపకార్థముగా దహింపవలెను. 3 ఆ నైవేద్యశేషము అహరోనుకును అతని కుమారులకును ఉండును. యెహోవాకు అర్పించు హోమములలో అది అతి పరిశుద్ధము. 4 నీవు పొయ్యిలో కాల్చిన నైవేద్యము చేయునప్పుడు అది నూనె కలిసి నదియు, పొంగనిదియునైన గోధుమపిండి అప్పడములేగాని నూనె రాచినదియు పొంగనిదియునైన పూరీలేగాని కావలెను. 5 నీ అర్పణము పెనముమీద కాల్చిన నైవేద్యమైనయెడల అది నూనె కలిసినదియు పొంగనిదియునైన గోధుమపిండిదై యుండవలెను. 6 అది నైవేద్యము గనుక నీవు దాని ముక్కలుగా త్రుంచి వాటి మీద నూనె పోయవలెను. 7 నీవు అర్పించునది కుండలో వండిన నైవేద్యమైన యెడల నూనె కలిసిన గోధుమపిండితో దానిని చేయవలెను. 8 వాటితో చేయబడిన నైవేద్యమును యెహోవా యొద్దకు తేవలెను. యాజకుని యొద్దకు దానిని తెచ్చిన తరువాత అతడు బలిపీఠము దగ్గరకు దానిని తేవలెను 9 అప్పుడు యాజకుడు ఆ నైవేద్యములో ఒక భాగమును జ్ఞాపకార్థముగా తీసి బలిపీఠముమీద యెహోవాకు ఇంపైన సువాసన గల హోమముగా దాని దహింపవలెను. 10 ఆ నైవేద్య శేషము అహరోనుకును అతని కుమారులకును జెందును. యెహోవాకు అర్పించు హోమములలో అది అతి పరిశుద్ధము. 11 మీరు యెహోవాకు చేయు నైవేద్యమేదియు పులిసి పొంగినదానితో చేయకూడదు. ఏలయనగా పులిసినదైనను తేనెయైనను యెహోవాకు హోమముగా దహింపవలదు.

**Leviticus 2 :** ***The meat-offering of flour.*** 2:1 And when any will offer a meat offering unto the LORD, his offering shall be *of* fine flour; and he shall pour oil upon it, and put frankincense thereon: 2:2 And he shall bring it to Aaron's sons the priests: and he shall take thereout his handful of the flour thereof, and of the oil thereof, with all the frankincense thereof; and the priest shall burn the memorial of it upon the altar, *to be* an offering made by fire, of a sweet savour unto the LORD: 2:3 And the remnant of the meat offerings *shall be* Aaron's and his sons': *it is* a thing most holy of the offerings of the LORD made by fire. 2:4 And if thou bring an oblation of a meat offering baken in the oven, *it shall be* unleavened cakes of fine flour mingled with oil, or unleavened wafers anointed with oil. 2:5 And if thy oblation *be* a meat offering *baken* in a pan, it shall be *of* fine flour unleavened, mingled with oil. 2:6 Thou shalt part it in pieces, and pour oil thereon: it *is* a meat offering. 2:7 And if thy oblation *be* a meat offering *baken* in the frying pan, it shall be made *of* fine flour with oil. 2:8 And thou shalt bring the meat offering that is made of these things unto the LORD: and when it is presented unto the priest, he shall bring it unto the altar. 2:9 And the priest shall take from the meat offering a memorial thereof, and shall burn *it* upon the altar: *it is* an offering made by fire, of a sweet savour unto the LORD. 2:10 And that which is left of the meat offering *shall be* Aaron's and his sons': *it is* a thing most holy of the offerings of the LORD made by fire. 2:11 No meat offering, which ye shall bring unto the LORD, shall be made with leaven: for ye shall burn no leaven, nor any honey, in any offering of the LORD made by fire.

## ప్రథమ ఫలముల నైవేద్యము

12 ప్రథమ ఫలముగా యెహోవాకు వాటిని అర్పింపవచ్చునుగాని బలిపీఠముమీద ఇంపైన సువాసనగా వాటి నర్పింప వలదు.
13 నీవు అర్పించు ప్రతి నైవేద్యమునకు ఉప్పు చేర్చవలెను. నీ దేవుని నిబంధనయొక్క ఉప్పు నీ నైవేద్యము మీద ఉండవలెను, నీ

అర్పణములన్నిటితోను ఉప్పు అర్పింపవలెను. 14 నీవు యెహోవాకు ప్రథమ ఫలముల నైవేద్యమును చేయునప్పుడు సారమైన భూమిలో పుట్టిన పచ్చని వెన్నులలోని ఊచబియ్యమును వేయించి విసిరి నీ ప్రథమ ఫలముల నైవేద్యముగా అర్పింపవలెను. 15 అది నైవేద్య రూపమైనది. నీవు దానిమీద నూనెపోసి దాని పైని సాంబ్రాణి వేయవలెను. 16 అందులో జ్ఞాపకార్థమైన భాగమును, అనగా విసిరిన ధాన్యములో కొంతయు, దాని సాంబ్రాణి అంతయు యాజకుడు దహింపవలెను. అది యెహోవాకు హోమము.

***The offering of first-fruits.*** 2:12 As for the oblation of the firstfruits, ye shall offer them unto the LORD: but they shall not be burnt on the altar for a sweet savour. 2:13 And every oblation of thy meat offering shalt thou season with salt; neither shalt thou suffer the salt of the covenant of thy God to be lacking from thy meat offering: with all thine offerings thou shalt offer salt. 2:14 And if thou offer a meat offering of thy firstfruits unto the LORD, thou shalt offer for the meat offering of thy firstfruits green ears of corn dried by the fire, *even* corn beaten out of full ears. 2:15 And thou shalt put oil upon it, and lay frankincense thereon: it *is* a meat offering. 2:16 And the priest shall burn the memorial of it, *part* of the beaten corn thereof, and *part* of the oil thereof, with all the frankincense thereof: *it is* an offering made by fire unto the LORD.

# లేవీయ కాండము 3వ అధ్యాయము

## సమాధానబలి-గోవుల మందలో నుండి

1 అతడు అర్పించునది సమాధానబలియైన యెడల అతడు గోవులలోనిది తీసికొని వచ్చినయెడల అది మగదేగాని ఆడుదేగాని యెహోవా సన్నిధికి నిర్దోషమైన దానిని తీసికొనిరావలెను. 2 తాను అర్పించు దాని తలమీద తన చెయ్యి ఉంచి ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమున దానిని వధింపవలెను. యాజకులగు అహరోను కుమారులు బలిపీఠము చుట్టు దాని రక&తమును ప్రోక్షింపవలెను. 3 అతడు ఆ సమాధాన బలిపశువు యొక్క ఆంత్రముల లోపలి క్రొవ్వును ఆంత్రములమీది క్రొవ్వంతటిని 4 రెండు మూత్రగ్రంథులను వాటిమీదను డొక్కలమీదనున్న క్రొవ్వును కాలేజముమీదను మూత్రగ్రంథులమీదనున్న వపను యెహోవాకు హోమముగా అర్పింపవలెను. 5 అహరోను కుమారులు బలిపీఠముమీద, అనగా అగ్నిమీద కట్టెలపైన్ను దహనబలి ద్రవ్యముపైని దానిని దహింపవలెను. అది యెహోవాకు ఇంపైన సువాసనగల హోమము.

**Leviticus 3 :*****The peace-offering of the herd.*** 3:1 And if his oblation *be* a sacrifice of peace offering, if he offer *it* of the herd; whether *it be* a male or female, he shall offer it without blemish before the LORD. 3:2 And he shall lay his hand upon the head of his offering, and kill it *at* the door of the tabernacle of the congregation: and Aaron's sons the priests shall sprinkle the blood upon the altar round about. 3:3 And he shall offer of the sacrifice of the peace offering an offering made by fire unto the LORD; the fat that covereth the inwards, and all the fat that *is* upon the inwards, 3:4 And the two kidneys, and the fat that *is* on them, which *is* by the flanks, and the caul above the liver, with the kidneys, it shall he take away. 3:5 And Aaron's sons shall burn it on the altar upon the burnt sacrifice, which *is* upon the wood that *is* on the fire: *it is* an offering made by fire, of a sweet savour unto the LORD.

## సమాధానబలి-గొఱ్ఱెల యొక్కగాని మేకలయొక్కగాని మందలో నుండి

6 యెహోవాకు సమాధానబలిగా ఒకడు అర్పించునది గొఱ్ఱె మేకలలోనిదైన యెడల అది మగదేగాని ఆడుదేగాని నిర్దోషమైన దానిని తీసికొని రావలెను. 7 అతడర్పించు అర్పణము గొఱ్ఱెపిల్లయైన యెడల యెహోవా సన్నిధికి దానిని తీసికొని రావెలను. 8 తాను అర్పించు దాని తలమీద అతడు తనచెయ్యి ఉంచి ప్రత్యక్షపు గుడారము నెదుట దానిని వధింపవలెను.అహరోను కుమారులు బలిపీఠము చుట్టు దాని రక్తమును ప్రోక్షింపవలెను. 9 ఆ సమాధాన బలిపశువు యొక్క క్రొవ్వును ముడ్డిపూస మొదలుకొని క్రొవ్విన తోన అంతటిని ఆంత్రములలోని క్రొవ్వును ఆంత్రములమీది క్రొవ్వు అంతటిని 10 రెండు మూత్రగ్రంథులను వాటిమీది డొక్కలపైనున్న క్రొవ్వును మూత్రగ్రంథులమీది కాలేజము యొక్క వపను తీసి యెహోవాకు హోమము చేయవలెను. 11 యాజకుడు బలిపీఠముమీద దానిని దహింపవలెను. అది యెహోవాకు హోమరూపమైన ఆహారము. 12 అతడు అర్పించునది మేకయైన యెడల యెహోవా సన్నిధికి దానిని తీసికొని రావలెను. 13 తాను దాని తలమీద చెయ్యి ఉంచి ప్రత్యక్షపు గుడారమునెదుట దానిని వధింపవలెను. అహరోను కుమారులు బలిపీఠము చుట్టు దాని రక్తమును ప్రోక్షింపవలెను. 14 తాను దానిలో అర్పించు ఆంత్రములను కప్పు క్రొవ్వును ఆంత్రములమీది క్రొవ్వు అంతటిని 15 రెండు మూత్రగ్రంథులను వాటిమీది డొక్కలపైనున్న క్రొవ్వును రెండు మూత్రగ్రంథులపైనున్న కాలేజము యొక్క వపను యెహోవాకు హోమముగా అర్పింపవలెను. 16 యాజకుడు బలిపీఠము మీద వాటిని దహింప వలెను. క్రొవ్వంతయు యెహోవాదే; అది సువాసనగల హోమరూపమైన ఆహారము. మీరు క్రొవ్వునైనను రక్తమునైనను తినకూడదు 17అది మీ తరతరములకు

మీ నివాసస్థలము లన్నిటిలోను నిత్యమైన కట్టడ.

***The peace-offering of the flock*** 3:6 And if his offering for a sacrifice of peace offering unto the LORD *be* of the flock; male or female, he shall offer it without blemish. 3:7 If he offer a lamb for his offering, then shall he offer it before the LORD. 3:8 And he shall lay his hand upon the head of his offering, and kill it before the tabernacle of the congregation: and Aaron's sons shall sprinkle the blood thereof round about upon the altar. 3:9 And he shall offer of the sacrifice of the peace offering an offering made by fire unto the LORD; the fat thereof, *and* the whole rump, it shall he take off hard by the backbone; and the fat that covereth the inwards, and all the fat that *is* upon the inwards, 3:10 And the two kidneys, and the fat that *is* upon them, which *is* by the flanks, and the caul above the liver, with the kidneys, it shall he take away. 3:11 And the priest shall burn it upon the altar: *it is* the food of the offering made by fire unto the LORD. 3:12 And if his offering *be* a goat, then he shall offer it before the LORD. 3:13 And he shall lay his hand upon the head of it, and kill it before the tabernacle of the congregation: and the sons of Aaron shall sprinkle the blood thereof upon the altar round about. 3:14 And he shall offer thereof his offering, *even* an offering made by fire unto the LORD; the fat that covereth the inwards, and all the fat that *is* upon the inwards, 3:15 And the two kidneys, and the fat that *is* upon them, which *is* by the flanks, and the caul above the liver, with the kidneys, it shall he take away. 3:16 And the priest shall burn them upon the altar: *it is* the food of the offering made by fire for a sweet savour: all the fat *is* the LORD'S. 3:17 *It shall be* a perpetual statute for your generations throughout all your dwellings, that ye eat neither fat nor blood.

# లేవీయ కాండము 4వ అధ్యాయము

## పొరబాటున చేయరాని కార్యములు చేసి పాపియైన యెడల

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2- నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము - యెహోవా ఆజ్ఞలన్నిటిలో దేని
విషయమైనను ఎవరైన పొరబాటున చేయరాని కార్యములు చేసి పాపియైన యెడల, ఎట్లనగా 3 - ప్రజలు అపరాధులగునట్లు
అభిషిక్తుడైన యాజకుడు పాపము చేసిన యెడల, తాను చేసిన పాపమునకై నిర్దోషమైన కోడెదూడను యెహోవాకు పాపపరిహారార్థబలిగా
అర్పింపవలెను. 4 అతడు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునకు యెహోవా సన్నిధిని ఆ కోడెను తీసికొనివచ్చి కోడె తలమీద చెయ్యి
ఉంచి యెహోవా సన్నిధిని కోడెను వధింపవలెను 5 అభిషిక్తుడైన యాజకుడు ఆ కోడెదూడ రక్తములో కొంచెము తీసి ప్రత్యక్షపు
గుడారమునకు దానిని తేవలెను. 6 ఆ యాజకుడు ఆ రక్తములో తన వ్రేలు ముంచి పరిశుద్ధ మందిరము యొక్క అడ్డతెర యెదుట
ఆ రక్తములో తన వ్రేలు ముంచిపరిశుద్ధ మందిరము యొక్క అడ్డతెర యెదుట ఆ రక్తములో కొంచెము ఏడుమారులు యెహోవా సన్నిధిని
ప్రోక్షింపవలెను. 7 అప్పుడు యాజకుడు ప్రత్యక్షపు గుడారములో యెహోవా సన్నిధినున్న సుగంధద్రవ్యముల ధూపవేదిక కొమ్ములమీద
ఆ రక్తములో కొంచెము చమిరి ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారము నొద్దనున్న దహనబలిపీఠము అడుగున ఆ కోడె యొక్క రక్త
శేషమంతయు పోయవలెను. 8 మరియు అతడు పాపపరిహారార్థ బలిరూపమైన ఆ కోడె క్రొవ్వు అంతయు దానినుండి తీయవలెను.
ఆంత్రములలోని క్రొవ్వును ఆంత్రములమీది క్రొవ్వంతటిని 9 మూత్ర గ్రంథులను వాటిమీది డొక్కలపైన్ను క్రొవ్వును మూత్రగ్రంథులపైను
కాలేజము మీది వపను 10 సమాధానబలియగు ఎద్దునుండి తీసినట్లు దీనినుండి తీయవలెను. యాజకుడు దహనబలిపీఠముమీద
వాటిని ధూపము వేయవలెను. 11 ఆ కోడెయొక్క శేషమంతయు, అనగా దాని చర్మము దాని మాంసమంతయు, దాని తల దాని కాళ్లు
దాని ఆంత్రములు దాని పేడ 12 పాళెము వెలుపల, బూడిదెను పారవేయు పవిత్రస్థలమునకు తీసికొనిపోయి అగ్నిలో కట్టెలమీద కాల్చి
వేయవలెను. బూడిదె పారపోయు చోట దానిని కాల్చివేయవలెను.

**Leviticus 4 :*****The sin-offering of ignorance for the priest.*** 4:1 And the LORD spake unto Moses, saying, 4:2 Speak unto the children of Israel, saying, If a soul shall sin through ignorance against any of the commandments of the LORD *concerning things* which ought not to be done, and shall do against any of them: 4:3 If the priest that is anointed do sin according to the sin of the people; then let him bring for his sin, which he hath sinned, a young bullock without blemish unto the LORD for a sin offering. 4:4 And he shall bring the bullock unto the door of the tabernacle of the congregation before the LORD; and shall lay his hand upon the bullock's head, and kill the bullock before the LORD. 4:5 And the priest that is anointed shall take of the bullock's blood, and bring it to the tabernacle of the congregation: 4:6 And the priest shall dip his finger in the blood, and sprinkle of the blood seven times before the LORD, before the vail of the sanctuary. 4:7 And the priest shall put *some* of the blood upon the horns of the altar of sweet incense before the LORD, which *is* in the tabernacle of the congregation: and shall pour all the blood of the bullock at the bottom of the altar of the burnt offering, which *is at* the door of the tabernacle of the congregation. 4:8 And he shall take off from it all the fat of the bullock for the sin offering; the fat that covereth the inwards, and all the fat that *is* upon the inwards, 4:9 And the two kidneys, and the fat that *is* upon them, which *is* by the flanks, and the caul above the liver, with the kidneys, it shall he take away, 4:10 As it was taken off from the bullock of the sacrifice of peace offerings: and the priest shall burn them upon the altar of the burnt offering. 4:11 And the skin of the bullock, and all his flesh, with his head, and with his legs, and his inwards, and his dung, 4:12 Even the whole bullock shall he carry forth without the camp unto a clean place, where the ashes are poured out, and burn him on the wood with fire: where the ashes are poured out shall he be burnt.

## సంఘమునకు పాపపరిహార్ధబలి

13 ఇశ్రాయేలీయుల సమాజమంతయు పొరబాటున ఏ తప్పిదము చేసి, యెహోవా ఆజ్ఞలన్నిటిలో దేనినైనను మీరి చేయరానిపని
చేసి అపరాధులైన యెడల 14 వారు ఆ యాజ్ఞకు విరోధముగా చేసిన ఆ పాపము తమకు తెలియబడునప్పుడు, సంఘము పాపపరి
హార్ధబలిగా ఒక కోడెదూడను అర్పించి ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునకు దానిని తీసికొని రావలెను. 15 సమాజము యొక్క
పెద్దలు యెహోవా సన్నిధిని ఆ కోడెమీద తమ చేతులుంచిన తరువాత యెహోవా సన్నిధిని ఆ కోడెదూడను వధింపవలెను. 16 అభి
షిక్తుడైన యాజకుడు ఆ కోడె యొక్క రక్తములో కొంచెము ప్రత్యక్షపు గుడారము లోనికి తీసికొనిరావలెను. 17 ఆ యాజకుడు ఆ
రక్తములో ఏడు మారులు దాని ప్రోక్షింపవలెను. 18 మరియు అతడు దాని రక్తములో కొంచెము ప్రత్యక్షపు గుడారములో యెహోవా
సన్నిధిన్ను బలిపీఠపు కొమ్ములమీద చమిరిప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునొద్దనున్న దహనబలిపీఠము అడుగున ఆ శేషమంతయు
పోయవలెను. 19 మరియు అతడు దాని క్రొవ్వు అంతయు తీసి బలిపీఠము మీద దహింపవలెను. 20 అతడు పాపపరిహార్ధాబలియగు
కోడెను చేసినట్లు దీనిని చేయవలెను; అట్లే దీని చేయవలెను; యాజకుడు వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా వారికి క్షమాపణ
కలుగును. 21 ఆ కోడెను పాళెము వెలుపలికి మోసికొనిపోయి ఆ మొదటి కోడెను కాల్చినట్లు కాల్చవలెను. ఇది సంఘమునకు
పాపపరిహార్ధబలి.

***For the whole congregation.*** 4:13 And if the whole congregation of Israel sin through ignorance, and the thing be hid from the eyes of the assembly, and they have done *somewhat against* any of the commandments of the LORD *concerning things* which should not be done, and are guilty; 4:14 When the sin, which they have sinned against it, is known, then the congregation shall offer a young bullock for the sin, and bring him before the tabernacle of the congregation. 4:15 And the elders of the congregation shall lay their hands upon the head of the bullock before the LORD: and the bullock shall be killed before the LORD. 4:16 And the priest that is anointed shall bring of the bullock's blood to the tabernacle of the congregation: 4:17 And the priest shall dip his finger *in some* of the blood, and sprinkle *it* seven times before the LORD, *even* before the vail. 4:18 And he shall put *some* of the blood upon the horns of the altar which *is* before the LORD, that *is* in the tabernacle of the congregation, and shall pour out all the blood at the bottom of the altar of the burnt offering, which *is at* the door of the tabernacle of the congregation. 4:19 And he shall take all his fat from him, and burn *it* upon the altar. 4:20 And he shall do with the bullock as he did with the bullock for a sin offering, so shall he do with this: and the priest shall make an atonement for them, and it shall be forgiven them. 4:21 And he shall carry forth the bullock without the camp, and burn him as he burned the first bullock: it *is* a sin offering for the congregation.

## అధికారి పొరబాటున పాపముచేసి అపరాధియైన యెడల

22 అధికారి పొరబాటున పాపముచేసి తన దేవుడైన యెహోవా ఆజ్ఞలన్నిటిలో దేనినైనను మీరి చేయరాని పనులు చేసి అపరాధి
యైన యెడల 3 అతడు ఏ పాపము చేసి పాపియాయెనో అది తనకు తెలియబడినయెడల, అతడు నిర్దోషమైన మగమేకపిల్లను అర్పణ
ముగా తీసికొని వచ్చి 24 ఆ మేకపిల్ల తలమీద చెయ్యి ఉంచి, దహనబలి పశువును వధించు రోట యెహోవా సన్నిధిని దానిని
వధింపవలెను. ఇది పాపపరిహారార్ధ బలి. 25 యాజకుడు పాపపరిహారార్ధబలి పశురక్తములో కొంచెము తన వ్రేలితో తీసి, దహనబలి
పీఠము కొమ్ములమీద చమిరి, దాని రక్తశేషమును దహనబలిపీఠము అడుగున పోయవలెను. 26 సమాధాన బలిపశువు యొక్క క్రొవ్వు
వలె దీని క్రొవ్వంతయు బలిపీఠము మీద దహింపవలెను. అట్లు యాజకుడు అతని పాప విషయములో అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము
చేయగా అతనికి క్షమాపణ కలుగును.

***For a ruler.*** *4*:22 When a ruler hath sinned, and done *somewhat* through ignorance *against* any of the commandments of the LORD his God *concerning things* which should not be done, and is guilty; 4:23 Or if his sin, wherein he hath sinned, come to his knowledge; he shall bring his offering, a kid of the goats, a male without blemish: 4:24 And he shall lay his hand upon the head of the goat, and kill it in the place where they kill the burnt offering before the LORD: it *is* a sin offering. 4:25 And the priest shall take of the blood of the sin offering with his finger, and put *it* upon the horns of the altar of burnt offering, and shall pour out his blood at the bottom of the altar of burnt offering. 4:26 And he shall burn all his fat upon the altar, as the fat of the sacrifice of peace offerings: and the priest shall make an atonement for him as concerning his sin, and it shall be forgiven him.

## దేశస్థులలో ఎవడైనను పొరబాటున పాపము చేసి అపరాధియైన యెడల

27 మీ దేశస్థులలో ఎవడైనను పొరబాటున పాపము చేసి చేయరానిపనుల విషయములో యెహోవా ఆజ్ఞలలో దేనినైనను మీరి
అపరాధియైన యెడల 28 తాను చేసినది పాపమని యొకవేళ తనకు తెలియబడిన యెడల, తాను చేసిన పాపము విషయమై నిర్దోషమైన
ఆడు మేకపిల్లను అర్పణముగా తీసికొని వచ్చి 29 పాప పరిహారార్ధబలి పశువుయొక్క తలమీద తన చెయ్యి ఉంచి, దహనబలి పశువు

లను వధించు స్థలమున దానిని వధింపవలెను. 30 యాజకుడు దాని రక్తములో కొంచెము వ్రేలితో తీసి దహనబలిపీఠపు కొమ్ములమీద
చమిరి, దాని రక్తశేషమును ఆ పీఠము అడుగున పోయవలెను. 31 మరియు సమాధాన బలిపశువు యొక్క క్రొవ్వును తీసినట్లే దీని
క్రొవ్వంతటిని తీయవలెను. యెహోవాకు ఇంపైన సువాసనగా యాజకుడు బలిపీఠము మీద దానిని దహింపవలెను. అట్లు యాజకుడు
అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును. 32 ఎవడైనను పాపపరిహారార్థబలిగా అర్పించుటకు గొఱ్ఱెను తీసి
కొని వచ్చినయెడల నిర్దోషమైనదాని తీసికొనివచ్చి 33 పాపపరిహారార్థ బలియగు ఆ పశువు తలమీద చెయ్యి ఉంచి దహనబలి
పశువులను వధించు చోటను పాపపరిహారార్థబలియగు దానిని వధింపవలెను. 34 యాజకుడు పాపపరిహారార్థబలియగు పశువు రక్త
ములో కొంచెము తన వ్రేలితో తీసి దహనబలిపీఠపు కొమ్ములమీద చమిరి, ఆ పీఠము అడుగున ఆ రక్తశేషమంతయు పోయవలెను.
35 మరియు సమాధానబలి పశువు యొక్క క్రొవ్వును తీసినట్లు దీని క్రొవ్వంతయు తీయవలెను. యాజకుడు యెహోవాకు అర్పించు
హోమముల రీతిగా బలిపీఠముమీద వాటిని ధూపము వేయవలెను. అతడు చేసిన పాపము విషయమైన యాజకుడు అతని నిమిత్తము
ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును.

***For any of the people.*** 4:27 And if any one of the common people sin through ignorance, while he doeth *somewhat against* any of the commandments of the LORD *concerning things* which ought not to be done, and be guilty; 4:28 Or if his sin, which he hath sinned, come to his knowledge: then he shall bring his offering, a kid of the goats, a female without blemish, for his sin which he hath sinned. 4:29 And he shall lay his hand upon the head of the sin offering, and slay the sin offering in the place of the burnt offering. 4:30 And the priest shall take of the blood thereof with his finger, and put *it* upon the horns of the altar of burnt offering, and shall pour out all the blood thereof at the bottom of the altar. 4:31 And he shall take away all the fat thereof, as the fat is taken away from off the sacrifice of peace offerings; and the priest shall burn *it* upon the altar for a sweet savour unto the LORD; and the priest shall make an atonement for him, and it shall be forgiven him. 4:32 And if he bring a lamb for a sin offering, he shall bring it a female without blemish. 4:33 And he shall lay his hand upon the head of the sin offering, and slay it for a sin offering in the place where they kill the burnt offering 4:34 And the priest shall take of the blood of the sin offering with his finger, and put *it* upon the horns of the altar of burnt offering, and shall pour out all the blood thereof at the bottom of the altar: 4:35 And he shall take away all the fat thereof, as the fat of the lamb is taken away from the sacrifice of the peace offerings; and the priest shall burn them upon the altar, according to the offerings made by fire unto the LORD: and the priest shall make an atonement for his sin that he hath committed, and it shall be forgiven him.

# లేవీయ కాండము 5వ అధ్యాయము

## పాపపరిహారార్థబలి.

1 ఒకడు ఒట్టుపెట్టుకొనినవాడై తాను చూచినదాని గూర్చిగాని తనకు తెలిసినదానిగూర్చిగాని సాక్షియై యుండి దాని తెలియచేయక
పాపము చేసినయెడల అతడు తన దోషశిక్షను భరించును. 2 మరియు నొకడు ఏ అపవిత్ర వస్తువునైనను ముట్టినయెడల, అది
అపవిత్ర మృగకళేబరమేగాని అపవిత్ర పశు కళేబరమేగాని అపవిత్రమైన ప్రాకెడు జంతువు కళేబరమేగాని అది అపవిత్రమని తనకు
తెలియక పోయినను అతడు అపవిత్రుడై అపరాధియగును. 3 మనుష్యులకు తగులు అపవిత్రలలో ఏదైనను ఒకనికి తెలియకుండ
అంటిన యెడల, అనగా ఒకనికి అపవిత్రత కలిగిన యెడల ఆ సంగతి తెలిసిన తరువాత వాడు అపరాధి యగును. 4 మరియు కీడైనను
మేలైనను, మనుష్యులు వ్యర్థముగా ఒట్టుపెట్టుకొని చేసెదమని పలుకు మాటలలో మరి దేనినైనను యోచింపక చేసెదనని యొకడు
పెదవులతో వ్యర్థముగా ఒట్టుపెట్టుకొనిన యెడల, అది తెలిసిన తరువాత వాడు అపరాధియగును. 5 కాబట్టి అతడు వాటిలో ఏవిషయ
మందైనను అపరాధియగునప్పుడు ఆ విషయమందే తాను చేసిన పాపమును ఒప్పుకొని6 తానుచేసిన పాపవిషయమై యెహోవా సన్నిధికి
మందలోనుండి ఆడు గొఱ్ఱెపిల్లనేగాని ఆడు మేకపిల్లనేగాని పాపపరిహార్థబలిగా అర్పింపవలెను. అతనికి పాపక్షమాపణ కలుగునట్లు
యాజకుడు అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయును. 7 అతడు గొఱ్ఱెపిల్లను తేజాలని యెడల, అతడు పాపియగునట్లు తాను చేసిన
అపరాధ విషయమై రెండు తెల్లగువ్వలనేగాని రెండు పావురపు పిల్లలనేగాని పాపపరిహారార్థబలిగా ఒకదానిని దహనబలిగా ఒకదానిని
యెహోవా సన్నిధికి తీసికొనిరావలెను. 8 అతడు యాజకుని యొద్దకు వాటిని తెచ్చిన తరువాత అతడు పాపరిహారార్థమైనదానిని మొదట
నర్పించి, దాని మెడనుండి దాని తలను నులమవలెనుగాని దాని నూడదీయకూడదు. 9 అతడు పాపపరిహారార్థబలి పశురక్తములో
కొంచెము బలిపీఠము ప్రక్కను ప్రోక్షింపవలెను. దాని రక్తశేషమును బలిపీఠము అడుగునపిండవలెను. అది పాపపరిహారార్థబలి.
10 విధిచొప్పున ెండవదానిని దహనబలిగా అర్పింపవలెను. అతడు చేసిన పాపము విషయమై యాజకుడు అతని నిమిత్తము
ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును. 11 రెండు తెల్ల గువ్వలైనను రెండు పావురపు పిల్లలైనను తనకు దొరకని యెడల
పాపము చేసినవాడు తూమెడు గోధుమపిండిలో పదియవంతును పాపపరిహార్థబలి రూపముగా తేవలెను. అది పాపపరిహార్థబలి గనుక
దానిమీద నూనెపోయవలదు. సాంబ్రాణి దానిమీద ఉంచవలదు. 12 అతడు యాజకుని యొద్దకు దానిని తెచ్చిన తరువాత యాజకుడు

జ్ఞాపకార్థముగా దానిలో పిడికెడు తీసి యెహోవాకు అర్పించు హోమద్రవ్యముల రీతిగా బలిపీఠముమీద దానిని దహింపవలెను. అది
పాపపరిహార్థబలి. 13 పై చెప్పినవాటిలో దేని విషయమైనను పాపము చేసినవాని నిమిత్తము యాజకుడు ప్రాయశ్చిత్తము చేయగా అతనికి
క్షమాపణ కలుగును. దాని శేషము నైవేద్యమువలె యాజకునిదగును.

**Leviticus 5 :*Concerning various trespasses.*** 5:1 And if a soul sin, and hear the voice of swearing, and *is* a witness, whether he hath seen or known *of it;* if he do not utter *it,* then he shall bear his iniquity. 5:2 Or if a soul touch any unclean thing, whether *it be* a carcase of an unclean beast, or a carcase of unclean cattle, or the carcase of unclean creeping things, and *if* it be hidden from him; he also shall be unclean, and guilty. 5:3 Or if he touch the uncleanness of man, whatsoever uncleanness *it be* that a man shall be defiled withal, and it be hid from him; when he knoweth *of it,* then he shall be guilty. 5:4 Or if a soul swear, pronouncing with *his* lips to do evil, or to do good, whatsoever *it be* that a man shall pronounce with an oath, and it be hid from him; when he knoweth *of it,* then he shall be guilty in one of these. 5:5 And it shall be, when he shall be guilty in one of these *things,* that he shall confess that he hath sinned in that *thing:* 5:6 And he shall bring his trespass offering unto the LORD for his sin which he hath sinned, a female from the flock, a lamb or a kid of the goats, for a sin offering; and the priest shall make an atonement for him concerning his sin. 5:7 And if he be not able to bring a lamb, then he shall bring for his trespass, which he hath committed, two turtledoves, or two young pigeons, unto the LORD; one for a sin offering, and the other for a burnt offering. 5:8 And he shall bring them unto the priest, who shall offer *that* which *is* for the sin offering first, and wring off his head from his neck, but shall not divide *it* asunder: 5:9 And he shall sprinkle of the blood of the sin offering upon the side of the altar; and the rest of the blood shall be wrung out at the bottom of the altar: it *is* a sin offering. 5:10 And he shall offer the second *for* a burnt offering, according to the manner: and the priest shall make an atonement for him for his sin which he hath sinned, and it shall be forgiven him. 5:11 But if he be not able to bring two turtledoves, or two young pigeons, then he that sinned shall bring for his offering the tenth part of an ephah of fine flour for a sin offering; he shall put no oil upon it, neither shall he put *any* frankincense thereon: for it *is* a sin offering. 5:12 Then shall he bring it to the priest, and the priest shall take his handful of it, *even* a memorial thereof, and burn *it* on the altar, according to the offerings made by fire unto the LORD: it *is* a sin offering. 5:13 And the priest shall make an atonement for him as touching his sin that he hath sinned in one of these, and it shall be forgiven him: and *the remnant* shall be the priest's, as a meat offering.

## అపరాధపరిహారార్థబలి

14 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 15 ఒకడు యెహోవాకు పరిశుద్ధమైన వాటి విషయములో పొరబాటున
పాపము చేసిన యెడల తాను చేసిన అపరాధమునకు నీవు ఏర్పరచు వెలచొప్పున పరిశుద్ధమైన తులముల విలువగల నిర్దోషమైన
పొట్టేలును మందలో నుండి అపరాధ పరిహారార్థబలిగా యెహోవా యొద్దకువాడు తీసికొని రావలెను. 16 పరిశుద్ధమైనదాని విషయములో
తాను చేసిన పాపమువలని నష్టము నిచ్చుకొని దానితో అయిదవ వంతు యాజకునికియ్యవలెను. ఆ యాజకుడు అపరాధపరిహారార్థబలి
యగు పొట్టేలువలన అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతనికి క్షమాపణ కలుగును. 17 చేయకూడదని యెహోవా ఆజ్ఞాపించిన
వాటిలో దేనినైనను చేసి ఒకడు పాపియైన యెడల అది పొరబాటున జరిగినను అతడు అపరాధియై తన దోషమునకు శిక్ష భరించును.
18 కావున నీవు ఏర్పరచిన వెలచొప్పున మందలో నుండి నిర్దోషమైన పొట్టేలును అపరాధపరిహారార్థబలిగా అతడు యాజకునియొద్దకు
తీసికొనిరావలెను. అతడు తెలియకయే పొరబాటున చేసిన తప్పును గూర్చి యజకుడు అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా దానికి
క్షమాపణ కలుగును. 19 అది అపరాధపరిహారార్థబలి. అతడు యెహోవాకు విరోధముగా అపరాధము చేసినది వాస్తవము.

***Concerning trespasses against the Lord.*** 5:14 And the LORD spake unto Moses, saying, 5:15 If a soul commit a trespass, and sin through ignorance, in the holy things of the LORD; then he shall bring for his trespass unto the LORD a ram without blemish out of the flocks, with thy estimation by shekels of silver, after the shekel of the sanctuary, for a trespass offering: 5:16 And he shall make amends for the harm that he hath done in the holy thing, and shall add the fifth part thereto, and give it unto the priest: and the priest shall make an atonement for him with the ram of the trespass offering, and it shall be forgiven him. 5:17 And if a soul sin, and commit any of these things which are forbidden to be done by the commandments of the LORD; though he wist *it* not, yet is he guilty, and shall bear his iniquity. 5:18 And he shall bring a ram without blemish out of the flock, with thy estimation, for a trespass offering, unto the priest: and the priest shall make an atonement for him concerning his ignorance wherein he erred and wist *it* not, and it shall be forgiven him. 5:19 It *is* a trespass offering: he hath certainly trespassed against the LORD.

# లేవీయ కాండము 6వ అధ్యాయము

## తన పొరుగువాని యెడల చేసిన అపరాధమునకు

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 ఒకడు యెహోవాకు విరోధముగా ద్రోహముచేసి పాపియైనయెడల, అనగా
తనకు అప్పగింపబడినదాని గూర్చియేగాని తాకట్టు ఉంచినదాని గూర్చియేగాని తాకట్టు ఉంచినదాని గూర్చియేగాని, దోచుకొనినదాని
గూర్చియేగాని, తన పొరుగువానితో బొంకినయెడలనేమి, తన పొరుగువాని బలాత్కరించిన యెడలనేమి 3 పోయినది తనకు దొరికి

నప్పుడు దానిగూర్చి బొంకినయెడల నేమి, మనుష్యులు వేటిని చేసి పాపులగుదురో వాటనన్నిటిలో దేనివిషయమైనను అబద్ధప్రమాణము
చేసిన యెడల నేమి, 4 అతడు పాపముచేసి అపరాధి యగును గనుక అతడు తాను దోచుకొనిన సొమ్మునుగూర్చి గాని బలాత్కరముచే
తను అపహరించినదానిగూర్చిగాని తనకు అప్పగింపబడిన దానిగూర్చిగాని, పోయి తనకు దొరికినదాని గూర్చిగాని, దేనిగూర్చియైతే
తాను అబద్ధప్రమాణము చేసెనో దానినంతయు మరల ఇచ్చుకొనవలెను. 5 ఆ మూలధనము నిచ్చుకొని, దానితో దానిలో అయిదవ
వంతును తాను అపరాధపరిహారార్థ బలి అర్పించు దినమున సొత్తుదారునికి ఇచ్చుకొనవలెను. 6 అతడు యెహోవాకు తన అపరాధ
విషయములో నీవు ఏర్పరచు వెలకు మందలో నుండి నిర్దోషమైన పొట్టేలును యాజకుని యొద్దకు తీసికొని రావలెను. 7 ఆ యాజకుడు
యెహోవా సన్నిధిని అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా అతడు అపరాధియగునట్లు తాను చేసిన వాటన్నిటిలో ప్రతిదాని
విషయమై అతని క్షమాపణ కలుగును.

**Leviticus 6 :*Concerning trespasses against our neighbour.*** 6:1 And the LORD spake unto Moses,
saying, 6:2 If a soul sin, and commit a trespass against the LORD, and lie unto his neighbour in that which was delivered him to
keep, or in fellowship, or in a thing taken away by violence, or hath deceived his neighbour; 6:3 Or have found that which was
lost, and lieth concerning it, and sweareth falsely; in any of all these that a man doeth, sinning therein: 6:4 Then it shall be,
because he hath sinned, and is guilty, that he shall restore that which he took violently away, or the thing which he hath
deceitfully gotten, or that which was delivered him to keep, or the lost thing which he found, 6:5 Or all that about which he hath
sworn falsely; he shall even restore it in the principal, and shall add the fifth part more thereto, *and* give it unto him to whom it
appertaineth, in the day of his trespass offering. 6:6 And he shall bring his trespass offering unto the LORD, a ram without
blemish out of the flock, with thy estimation, for a trespass offering, unto the priest: 6:7 And the priest shall make an atonement
for him before the LORD: and it shall be forgiven him for any thing of all that he hath done in trespassing therein.

## దహనబలిని గూర్చి

8 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – నీవు అహరోనుతోను అతని కుమారులతోను ఇట్లనుము 9 – ఇది దహన
బలిని గూర్చిన విధి. దహనబలిద్రవ్యము ఉదయమువరకు రాత్రి అంతయు బలిపీఠముమీద దహించుచుండును; బలిపీఠము మీద అగ్ని
దానిని దహించుచుండును. 10 యాజకుడు తన సన్ననార నిలువుటంగీని తొడుగుకొని తన మానమునకు తన నారలాగును తొడుగు
కొని బలిపీఠము మీద అగ్ని దహించు దహనబలి ద్రవ్యపు బూడిదెను ఎత్తి బలిపీఠమునొద్ద దానిని పోసి11 తన వస్త్ర ములను తీసివేరు
వస్త్రములను ధరించుకొని పాళెము వెలుపలనున్న పవిత్రస్థలమునకు ఆ బూడిదెనుతీసికొని పోవలెను. 12 బలిపీఠము మీద అగ్ని మండు
చుండవలెను, అది ఆరిపోకూడదు. ప్రతి ఉదయమున యాజకుడు దాని మీద కట్టెలు వేసి, దానిమీద దహనబలి ద్రవ్యమును ఉంచి,
సమాధానబలియగు పశువు క్రొవ్వును దహింపవలెను. 13 బలిపీఠముమీద అగ్ని నిత్యము మండుచుండవలెను, అది ఆరిపోకూడదు.

***Concerning the burnt-offering.*** 6:8 And the LORD spake unto Moses, saying, 6:9 Command Aaron and his sons,
saying, This *is* the law of the burnt offering: It *is* the burnt offering, because of the burning upon the altar all night unto the
morning, and the fire of the altar shall be burning in it. 6:10 And the priest shall put on his linen garment, and his linen breeches
shall he put upon his flesh, and take up the ashes which the fire hath consumed with the burnt offering on the altar, and he shall
put them beside the altar. 6:11 And he shall put off his garments, and put on other garments, and carry forth the ashes without the
camp unto a clean place. 6:12 And the fire upon the altar shall be burning in it; it shall not be put out: and the priest shall burn
wood on it every morning, and lay the burnt offering in order upon it; and he shall burn thereon the fat of the peace offerings.
6:13 The fire shall ever be burning upon the altar; it shall never go out.

## నైవేద్యమునుగూర్చి

14 నైవేద్యమునుగూర్చిన విధియేదనగా, అహరోను కుమారులు యెహోవా సన్నిధిని బలిపీఠము నెదుట దానిని నర్పించవలెను.
15 అతడు నైవేద్య తైలమునుండి దాని గోధుమపిండియు చేరెడు పిండిని నూనెను, దాని సాంబ్రాణి యావత్తును దానిలోనుండి తీసి
జ్ఞాపక సూచనగాను వాటిని బలిపీఠముమీద యెహోవాకు ఇంపైన సువాసనగాను దహింపవలెను. 16 దానిలో మిగిలిన దానిని
అహరోనును అతని సంతతివారును తినవలెను. అది పులియనిదిగా పరిశుద్ధస్థలములో తినవలెను. వారు ప్రత్యక్షపు గుడారము యొక్క
ఆవరణములో దానిని తినవలెను; 17 దాని పులియబెట్టి కాల్చవలదు; నా హోమద్రవ్యములలో వారిని పాలుగా దాని నిచ్చియున్నాను.
పాపపరిహారార్థబలివలెను అపరాధపరిహారార్థబలివలెను అది అతిపరిశుద్ధము. 18 అహరోను సంతతిలో ప్రతివాడును దానిని తినవలెను.
ఇదియెహోవా హోమముల విషయములో మీతరతరములకు నిత్యమైన కట్టడ. వాటికి తగిలిన ప్రతి వస్తువు పరిశుద్ధమగును. 19 మరియు
యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను20–అహరోనుకు అభిషేకముచేసిన దినమున, అతడును అతని సంతతివారును అర్పించవలసిన
అర్పణమేదనగా, ఉదయమున సగము సాయంకాలమున సగము నిత్యమైన నైవేద్యముగా తూమెడు గోధుమపిండిలో పదియవంతు.
21 పెనముమీద నూనెతో దానిని కాల్చవలెను; దానిని కాల్చిన తరువాత దానిని తేవలెను. కాల్చిన నైవేద్యభాగములను యెహోవాకు

ఇంపైన సువాసనగా అర్పింపవలెను. 22 అతని సంతతివారిలో అతనికి మారుగా అభిషేకము పొందిన యాజకుడు అలాగుననే
అర్పింపవలెను. అది యెహోవా నియమించిన నిత్యమైన కట్టడ, అదంతయు దహింపవలెను. 23 యాజకుడు చేయు ప్రతి నైవేద్యము
నిశ్శేషముగా వ్రేల్చబడవలెను; దాని తినవలదు.

***Concerning the meat-offering.*** 6:14 And this *is* the law of the meat offering: the sons of Aaron shall offer it before the
LORD, before the altar. 6:15 And he shall take of it his handful, of the flour of the meat offering, and of the oil thereof, and all
the frankincense which *is* upon the meat offering, and shall burn *it* upon the altar *for* a sweet savour, *even* the memorial of it, unto
the LORD. 6:16 And the remainder thereof shall Aaron and his sons eat: with unleavened bread shall it be eaten in the holy place;
in the court of the tabernacle of the congregation they shall eat it. 6:17 It shall not be baken with leaven. I have given it *unto them*
*for* their portion of my offerings made by fire; it *is* most holy, as *is* the sin offering, and as the trespass offering. 6:18 All the
males among the children of Aaron shall eat of it. *It shall be* a statute for ever in your generations concerning the offerings of the
LORD made by fire: every one that toucheth them shall be holy. 6:19 And the LORD spake unto Moses, saying, 6:20 This *is* the
offering of Aaron and of his sons, which they shall offer unto the LORD in the day when he is anointed; the tenth part of an
ephah of fine flour for a meat offering perpetual, half of it in the morning, and half thereof at night. 6:21 In a pan it shall be made
with oil; *and when it is* baken, thou shalt bring it in: *and* the baken pieces of the meat offering shalt thou offer *for* a sweet savour
unto the LORD. 6:22 And the priest of his sons that is anointed in his stead shall offer it: *it is* a statute for ever unto the LORD, it
shall be wholly burnt. 6:23 For every meat offering for the priest shall be wholly burnt: it shall not be eaten.

## పాపపరిహారార్థబలిని గూర్చి

24 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 25– నీవు అహరోనుకును అతని సంతతివారికిని ఈలాగు ఆజ్ఞాపించుము
– పాపపరిహారార్థబలిని గూర్చిన విధియేదనగా, నీవు దహనబలి రూపమైన పశువులను వధించుచోట పాపపరిహార్థబలి పశువులను
యెహోవా సన్ని ధిని వధింపవలెను; అది అతిపరిశుద్ధము. 26 పాపపరిహారార్థబలిగా దాని నర్పించిన యాజకుడు దానిని తినవలెను;
పరిశుద్ధస్థలమందు, అనగా ప్రత్యక్షపు గుడారముయొక్క ఆవరణములో దానిని తినవలెను. 27 దాని మాంసమునకు తగులు ప్రతి వస్తువు
ప్రతిష్ఠితమగును. దాని రక్తములోనిది కొంచెమైనను వస్త్రముమీద ప్రోక్షించినయెడల అది దేనిమీద ప్రోక్షింపబడెనో దానిని పరిశుద్ధ
స్థలములో ఉదుకవలెను. 28 దాని వండిన మంటికుండను పగులగొట్టవలెను; దానిని ఇత్తడిపాత్రలో వండినయెడల దాని తోమి నీళ్లతో
కడుగవలెను 29 యాజకులలో ప్రతి మగవాడు దానిని తినవలెను; అది అతిపరిశుద్ధము. 30 మరియు పాపపరిహారార్థబలిగా
తేబడిన యే పశువు రక్తములో కొంచెమైనను అతి పరిశుద్దస్థలములో ప్రాయశ్చిత్తము చేయుటకై ప్రత్యక్షపు గుడారములోనికి తేబడునో
ఆ బలిపశువును తినవలదు, దానిని అగ్నిలో కాల్చివేయవలెను.

***Concerning the sin-offering.*** 6:24 And the LORD spake unto Moses, saying, 6:25 Speak unto Aaron and to his sons,
saying, This *is* the law of the sin offering: In the place where the burnt offering is killed shall the sin offering be killed before the
LORD: it *is* most holy. 6:26 The priest that offereth it for sin shall eat it: in the holy place shall it be eaten, in the court of the
tabernacle of the congregation. 6:27 Whatsoever shall touch the flesh thereof shall be holy: and when there is sprinkled of the
blood thereof upon any garment, thou shalt wash that whereon it was sprinkled in the holy place. 6:28 But the earthen vessel
wherein it is sodden shall be broken: and if it be sodden in a brasen pot, it shall be both scoured, and rinsed in water. 6:29 All the
males among the priests shall eat thereof: it *is* most holy. 6:30 And no sin offering, whereof *any* of the blood is brought into the
tabernacle of the congregation to reconcile *withal* in the holy *place,* shall be eaten: it shall be burnt in the fire.

# లేవీయ కాండము 7వ అధ్యాయము

## వివిధ రకముల అర్పణలను గూర్చి

1 అపరాధపరిహారార్థబలి అతి పరిశుద్ధము. దాని గూర్చిన విధియేదనగా 2 దహనబలి పశువులను వధించుచోట అపరాధ
పరిహారార్థబలియైన పశువులను వధింపవలెను. బలిపీఠముచుట్టు దాని రక్తమును ప్రోక్షింపవలెను. 3 దానిలోనుండి దాని క్రొవ్వంతటిని,
అనగా దాని క్రొవ్విన తోకను దాని ఆంత్రములలోని క్రొవ్వును 4 రెండు మూత్ర గ్రంథులను డొక్కలపైన్ను క్రొవ్వును మూత్రగ్రంథుల
మీది క్రొవ్వును కాలేజము మీది వపను తీసి దానినంతయు అర్పింవలెను. 5 యాజకుడు యెహోవాకు హోమముగా బలిపీఠముమీద
వాటిని దహింపవలెను; అది అపరాధ పరిహారార్థబలి; యాజకులలో ప్రతి మగవాడు దానిని తినవలెను; 6 అది అతిపరిశుద్ధము;
పరిశుద్ధస్థలములో దానిని తినవలెను. 7పాపపరిహార్థబలిని గూర్చిగాని అపరాధపరిహారార్థబలిని గూర్చిగాని విధియొక్కటే. ఆ బలిద్రవ్యము
దానివలన ప్రాయశ్చిత్తము చేయు యాజకునిదగును. 8 ఒకడు తెచ్చిన దహనబలిని ఏ యాజకుడు అర్పించునో ఆ యాజకుడు
అర్పించిన దహనబలిపశువు చర్మము అతనిది; అది అతనిదగును. 9 పొయ్యిమీద వండిన ప్రతి నైవేద్యమును, కుండలోనేగాని పెనము
మీదనేగాని కాల్చినది యావత్తును, దానిని అర్పించిన యాజకునిది, అది అతనిదగును. అది నూనె కలిసినదేగాని 10 పొడిదేగాని
మీ నైవేద్యములన్నిటిని అహరోను సంతతివారు సమముగా పంచుకొనవలెను.

**Leviticus 7:*Concerning the trespass-offering.*** 7:1 Likewise this *is* the law of the trespass offering: it *is* most holy. 7:2 In the place where they kill the burnt offering shall they kill the trespass offering: and the blood thereof shall he sprinkle round about upon the altar. 7:3 And he shall offer of it all the fat thereof; the rump, and the fat that covereth the inwards, 7:4 And the two kidneys, and the fat that *is* on them, which *is* by the flanks, and the caul *that is* above the liver, with the kidneys, it shall he take away: 7:5 And the priest shall burn them upon the altar *for* an offering made by fire unto the LORD: it *is* a trespass offering. 7:6 Every male among the priests shall eat thereof: it shall be eaten in the holy place: it *is* most holy. 7:7 As the sin offering *is,* so *is* the trespass offering: *there is* one law for them: the priest that maketh atonement therewith shall have *it.* 7:8 And the priest that offereth any man's burnt offering, *even* the priest shall have to himself the skin of the burnt offering which he hath offered. 7:9 And all the meat offering that is baken in the oven, and all that is dressed in the fryingpan, and in the pan, shall be the priest's that offereth it. 7:10 And every meat offering, mingled with oil, and dry, shall all the sons of Aaron have, one *as much* as another.

## సమాధాన బలులను గూర్చి

11 ఒకడు యెహోవాకు అర్పింపవలసిన సమాధానబలిని గూర్చిన విధియేదనగా 12 వాడు కృతజ్ఞతార్పణముగా దాని నర్పించు
నప్పుడు తన కృతజ్ఞతార్పణరూపమైన బలిగాక నూనెతో కలిసినవియు పొంగనివియునై పిండి వంటలను, నూనె పూసినవియు పొంగనవి
యునైన పలచని అప్పడలములను, నూనె కలిపి కాల్చిన గోధుమపిండి వంటలను అర్పింవలెను. 13 ఆ పిండివంటలనేకాక సమాధాన
బలిరూపమైన కృతజ్ఞతాబలి ద్రవ్యములో పులిసిన రొట్టెను అర్పణముగా అది అర్పింపవలెను. 14 మరియు ఆ అర్పణములలో ప్రతి దాని
లోనుండి ఒక దాని యెహోవాకు ప్రతిష్టార్పణముగా అర్పించవలెను. అది సమాధానబలి పశురక్తమును ప్రోక్షించిన యాజకునిది, అది
అతనిదగును. 15 సమాధానబలిగా తాను అర్పించు కృతజ్ఞతాబలిపశువును అర్పించుదినమే దాని మాంసమును తినవలెను; దానిలోనిది
ఏదియు మరునాటికి ఉంచుకొనకూడదు. 16 అతడు అర్పించుబలి మ్రొక్కుబడియేగాని స్వేచ్ఛార్పణమేగాని అయిన యెడల అతడు దాని
నర్పించునాడే తినవలెను. 17 మిగిలినది మరునాడు తినవచ్చును; మూడవనాడు ఆ బలిపశువు మాంసములో మిగిలినదానిని అగ్నిలో
కాల్చివేయవలెను. 18 ఒకడు తన సమాధానబలి పశువు మాంసములో కొంచె మైనను మూడవనాడు తినినయెడల అది అంగీకరింప
బడదు; అది అర్పించినవానికి సమాధానబలిగా ఎంచబడదు; అది హేయము; దాని తినువాడు తన దోషశిక్షను భరించును. 19 అపవిత్ర
మైన దేవనికైనను తగిలిన మాంసమును తిన కూడదు; అగ్నితో దానిని కాల్చివేయవలెను; మాంసము విషయమైతే పవిత్రులందరు
మాంసమును తినవచ్చునుగాని 20 ఒకడు తనకు అపవిత్రత కలిగియుండగా యెహోవాకు అర్పించు సమాధానబలి పశువుమాంసములో
కొంచెమైనను తినినయెడల వాడు ప్రజలలో నుండి కొట్టి వేయబడును. 21 ఎవడు మనుష్యుల పవిత్రతనేగాని అపవిత్రమైన జంతువునే
గాని యే అపవిత్రమైన వస్తువునేగాని తాకి యెహోవాకు అర్పించు సమాధాన బలిపశువు మాంసమును తినునో వాడు ప్రజలలో నుండి
కొట్టివేయబడును. 22 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 23 నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము– ఎద్దుదేగాని గొఱ్ఱెదే
గాని మేకదేగాని దేని క్రొవ్వును మీరు తిన కూడదు. 24 చచ్చినదాని క్రొవ్వును చీల్చినదాని క్రొవ్వును ఏ పనికైనను వినియోగపరచ
వచ్చునుగాని దాని నేమాత్రమును తినకూడదు. 25 ఏలయనగా మనుష్యులు యెహోవాకు హోమముగా అర్పించు జంతువులలో దేని
క్రొవ్వునైనను తినినవాడు తన ప్రజలలో నుండి కొట్టివేయబడును. 26 మరియు పక్షిదేగాని జంతువుదేగాని యే రక్తమును మీనివాసము
లన్నిటిలో తినకూడదు. 27 ఎవడు రక్తము తినునో వాడు తన ప్రజలలో నుండి కొట్టివేయబడును.

***Concerning the peace-offering.*** 7:11 And this *is* the law of the sacrifice of peace offerings, which he shall offer unto the LORD. 7:12 If he offer it for a thanksgiving, then he shall offer with the sacrifice of thanksgiving unleavened cakes mingled with oil, and unleavened wafers anointed with oil, and cakes mingled with oil, of fine flour, fried. 7:13 Besides the cakes, he shall offer *for* his offering leavened bread with the sacrifice of thanksgiving of his peace offerings. 7:14 And of it he shall offer one out of the whole oblation *for* an heave offering unto the LORD, *and* it shall be the priest's that sprinkleth the blood of the peace offerings. 7:15 And the flesh of the sacrifice of his peace offerings for thanksgiving shall be eaten the same day that it is offered; he shall not leave any of it until the morning. 7:16 But if the sacrifice of his offering *be* a vow, or a voluntary offering, it shall be eaten the same day that he offereth his sacrifice: and on the morrow also the remainder of it shall be eaten: 7:17 But the remainder of the flesh of the sacrifice on the third day shall be burnt with fire. 7:18 And if *any* of the flesh of the sacrifice of his peace offerings be eaten at all on the third day, it shall not be accepted, neither shall it be imputed unto him that offereth it: it shall be an abomination, and the soul that eateth of it shall bear his iniquity. 7:19 And the flesh that toucheth any unclean *thing* shall not be eaten; it shall be burnt with fire: and as for the flesh, all that be clean shall eat thereof. 7:20 But the soul that eateth *of* the flesh of the sacrifice of peace offerings, that *pertain* unto the LORD, having his uncleanness upon him, even that soul shall be cut off from his people. 7:21 Moreover the soul that shall touch any unclean *thing, as* the uncleanness of man, or *any* unclean beast, or any abominable unclean *thing,* and eat of the flesh of the sacrifice of peace offerings, which *pertain* unto the LORD, even that soul shall be cut off from his people. 7:22 And the LORD spake unto Moses, saying, 7:23 Speak unto the children of Israel, saying, Ye shall eat no manner of fat, of ox, or of sheep, or of goat. 7:24 And the fat of the beast that dieth of itself, and the fat of that which is torn with beasts, may be used in any other use: but ye shall in no wise eat of it. 7:25 For whosoever eateth the fat of the beast, of which men offer an offering made by fire unto the LORD, even the soul that eateth *it* shall be cut off from his

people. 7:26 Moreover ye shall eat no manner of blood, *whether it be* of fowl or of beast, in any of your dwellings. 7:27 Whatsoever soul *it be* that eateth any manner of blood, even that soul shall be cut off from his people.

## ఊపుచూ అల్లాడింపబడు అర్పణము

28 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 29 నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – ఎవడు యెహోవాకు సమాధాన
బలి ద్రవ్యములను తెచ్చునో వాడు ఆ ద్రవ్యములలోనుండి తాను అర్పించునది యెహోవా సన్నిధికి తేవలెను. 30 అతడు తన చేతులలోనే
యెహోవాకు హోమ ద్రవ్యములను, అనగా బోర మీది క్రొవ్వును తేవలెను. యెహోవా సన్నిధిని అల్లాడింపబడు అర్పణముగా దానిని
అల్లాడించుటకు బోరతో దానిని తేవలెను. 31 యాజకుడు బలిపీఠము మీద ఆ క్రొవ్వును దహింపవలెనుగాని, బోర అహరోనుకును
అతని సంతతతి వారికిని చెందును. 32 సమాధాన బలిపశువులలో నుండి ప్రతిష్ఠార్పణముగా యాజకునికి కుడి జబ్బనియ్యవలెను.
33 అహరోను సంతతివారిలో ఎవడు సమాధానబలియగు పశువు రక్తమును క్రొవ్వు అర్పించునో కుడిజబ్బ వానిదగును. 34 ఏలయనగా
ఇశ్రాయేలీయుల యొద్దనుండి, అనగా వారి సమాధానబలి ద్రవ్యములలోనుండి అల్లాడించిన బోరను ప్రతిష్ఠితమైన జబ్బను తీసికొని,
నిత్యమైన కట్టడ చొప్పున యాజకుడైన అహరోనుకును అతని సంతతివారికిని ఇచ్చియున్నాను.

***The wave and heave offerings.*** 7:28 And the LORD spake unto Moses, saying, 7:29 Speak unto the children of Israel, saying, He that offereth the sacrifice of his peace offerings unto the LORD shall bring his oblation unto the LORD of the sacrifice of his peace offerings. 7:30 His own hands shall bring the offerings of the LORD made by fire, the fat with the breast, it shall he bring, that the breast may be waved *for* a wave offering before the LORD. 7:31 And the priest shall burn the fat upon the altar: but the breast shall be Aaron's and his sons'. 7:32 And the right shoulder shall ye give unto the priest *for* an heave offering of the sacrifices of your peace offerings. 7:33 He among the sons of Aaron, that offereth the blood of the peace offerings, and the fat, shall have the right shoulder for *his* part. 7:34 For the wave breast and the heave shoulder have I taken of the children of Israel from off the sacrifices of their peace offerings, and have given them unto Aaron the priest and unto his sons by a statute for ever from among the children of Israel.

## బలులను గూర్చిన విధులు సమాప్తము

35 వారు తనకు యాజకులగునట్లు యెహోవా వారిని చేరదీసిన దినమందు యెహోవాకు అర్పించు హోమద్రవ్యములలో నుండినది
అభిషేకమునుబట్టి అహరోనుకును అభిషేకమునుబట్టియే అతని సంతతివారికి కలిగెను. 36 వీటిని ఇశ్రాయేలీయులు వారికియ్యవలెననని
యెహోవా వారిని అభిషేకించిన దినమున వారి తరతరములకు నిత్యమైన కట్టడగా నియమించెను. 37 ఇది దహనబలిని గూర్చియు
అపరాధ పరిహారార్థపు అపరాధపరిహారార్థబలినిగూర్చియు ప్రతిష్ఠితార్పణమును గూర్చియు సమాధానబలినిగూర్చియు చేయబడిన విధి.
38 ఇశ్రాయేలీయులు యెహోవాకు అర్పణములను తీసికొని రావలెనని సీనాయ అరణ్యములో ఆయన ఆజ్ఞాపించిన దినమున యెహోవా
సీనాయి కొండమీద మోషేక ఆలాగుననే ఆజ్ఞాపించెను

***The conclusion of these institutions.*** 7:35 This *is the portion* of the anointing of Aaron, and of the anointing of his sons, out of the offerings of the LORD made by fire, in the day *when* he presented them to minister unto the LORD in the priest's office; 7:36 Which the LORD commanded to be given them of the children of Israel, in the day that he anointed them, *by* a statute for ever throughout their generations. 7:37 This *is* the law of the burnt offering, of the meat offering, and of the sin offering, and of the trespass offering, and of the consecrations, and of the sacrifice of the peace offerings; 7:38 Which the LORD commanded Moses in mount Sinai, in the day that he commanded the children of Israel to offer their oblations unto the LORD, in the wilderness of Sinai.

# లేవీయ కాండము 8వ అధ్యాయము

## అహరోను అతని కుమారుల అభిషేకము

1 మరియు యెహోవా 2 – నీవు అహరోనును అతని కుమారులను వారి వస్త్రములను అభిషేక తైలమును పాప పరిహారార్థబలి
రూపమైన కోడెను రెండు పొట్టేళ్లను గంపెడు పొంగని భక్ష్యములను తీసికొని 3 ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్దకు సర్వ
సమాజమును సమకూర్చుమనగా 4 యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు అతడు చేసెను. సమాజము ప్రత్యక్షపు గుడారము యొక్క
ద్వారమునొద్దకు కూడిరాగా 5 మోషే సమాజముతో చేయవలెనని యెహోవా ఆజ్ఞాపించిన కార్యము ఇదే అనెను. 6 అప్పుడు మోషే
అహరోనును అతని కుమారులను దగ్గరకు తీసికొనివచ్చి నీళ్లతో వారికి స్నానము చేయించెను. 7 తరువాత అతడు అతనికి చొక్కాయిని
తొడిగి అతనికి దట్టీని కట్టి నిలువుటంగీని, ఏఫోదును వేసి ఏఫోదు యొక్క విచిత్రమైన నడికట్టును అతనికి కట్టి దాని వలన అతనికి
ఏఫోదును బిగించి, అతనికి పతకము వేసి 8 ఆ పతకములో ఊరీము తుమ్మీమను వాటిని ఉంచి 9 అతని తలమీద పాగాను పెట్టి,
ఆ పాగా మీదను అతని నొసట పరిశుద్ధకిరీటముగా బంగారు రేకును కట్టెను. ఇట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను. 10 మరియు

మోషే అభిషేక తైలమును తీసికొని మందిరమును దానిలోనున్న సమస్తమును అభిషేకించి వాటిని ప్రతిష్ఠించవలెను. 11 అతడు దానిలో కొంచెము ఏడుమారులు బలిపీఠము మీద ప్రోక్షించి, బలిపీఠమును దాని ఉపకరణములన్నిటిని గంగాళమును దాని పీటను ప్రతిష్ఠించుటకై వాటిని అభిషేకించెను. 12 మరియు అతడు అభిషేకతతైలములో కొంచెము అహరోను తలమీద పోసి అతని ప్రతిష్టించుటకై అతనిని అభిషేకించెను. 13 అప్పుడతడు అహరోను కుమారులను దగ్గరకు తీసికొనివచ్చి వారికి చొక్కాయిలను తొడిగి వారికి దట్టీలను కట్టివారికి కుళ్లాయిలను పెట్టెను. ఇట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను.

**Leviticus 8 :*The consecration of Aaron and his sons.*** 8:1 And the LORD spake unto Moses, saying, 8:2 Take Aaron and his sons with him, and the garments, and the anointing oil, and a bullock for the sin offering, and two rams, and a basket of unleavened bread; 8:3 And gather thou all the congregation together unto the door of the tabernacle of the congregation. 8:4 And Moses did as the LORD commanded him; and the assembly was gathered together unto the door of the tabernacle of the congregation. 8:5 And Moses said unto the congregation, This *is* the thing which the LORD commanded to be done. 8:6 And Moses brought Aaron and his sons, and washed them with water. 8:7 And he put upon him the coat, and girded him with the girdle, and clothed him with the robe, and put the ephod upon him, and he girded him with the curious girdle of the ephod, and bound *it* unto him therewith. 8:8 And he put the breastplate upon him: also he put in the breastplate the Urim and the Thummim. 8:9 And he put the mitre upon his head; also upon the mitre, *even* upon his forefront, did he put the golden plate, the holy crown; as the LORD commanded Moses. 8:10 And Moses took the anointing oil, and anointed the tabernacle and all that *was* therein, and sanctified them. 8:11 And he sprinkled thereof upon the altar seven times, and anointed the altar and all his vessels, both the laver and his foot, to sanctify them. 8:12 And he poured of the anointing oil upon Aaron’s head, and anointed him, to sanctify him. 8:13 And Moses brought Aaron’s sons, and put coats upon them, and girded them with girdles, and put bonnets upon them; as the LORD commanded Moses.

## వారర్పించిన పాప పరిహారార్థబలి

14 అప్పుడతడు పాప పరిహారార్థబలిగా ఒక కోడెను తీసికొని వచ్చెను. అహరోనును అతని కుమారులును పాప పరిహారార్థబలి రూపమైన ఆ కోడె తలమీద తమ చేతులుంచిరి. 15 దాని వధించిన తరువాత మోషే దాని రక్తమును తీసి బలిపీఠపు కొమ్ములచుట్టు వ్రేలితో దాని చమిరి బలిపీఠము విషయమై పాపపరిహారము చేసి దాని నిమిత్తము ప్రాయశ్చితము చేయుటకై బలిపీఠము అడుగున రక్తమును పోసి దాని ప్రతిష్టించెను. 16 మోషే ఆంత్రముల మీది క్రొవ్వంతటిని కాలేజము మీది వపను రెండు మూత్రగ్రంథులను వాటి క్రొవ్వును తీసి బలిపీఠముమీది దహించెను. 17 మరియు యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు ఆ కోడెను దాని చర్మమును దాని మాంసమును దాని పేడను పాళెమునకు అవతల అగ్నిచేత కాల్చివేసెను. 18 తరువాత అతడు దహనబలిగా ఒక పొట్టేలును తీసికొని వచ్చెను. అహరోను అతని కుమారులును ఆ పొట్టేలు తలమీద తమ చేతులుంచిరి. 19 అప్పుడు మోషే దానిని వధించి బలపీఠము చట్టు దాని రక్తమును ప్రోక్షించెను. 20 అతడు ఆ పొట్టేలు యొక్క అవయవములను విడతీసి దాని తలను అవయవములను క్రొవ్వును దహించెను. 21 అతడు దాని ఆంత్రములను కాళ్లను నీళ్లతో కడిగి, ఆ పొట్టేలంతయు బలిపీఠము మీద దహించెను. యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు అది యింపైన సువాసనగల దహనబలి ఆయెను. అది యెహోవాకు హోమము. 22 అతడు రెండవ పొట్టేలును, అనగా ఈ ప్రతిష్ఠితమైన పొట్టేలును తీసికొనిరాగా అహరోనును అతని కుమారులును ఆ పొట్టేలు తలమీద తమ చేతులుంచిరి. 23 మోషే దానిని వధించి దాని రక్తములో కొంచెము తీసి, అహరోను కుడిచెవి కొనమీదను అతని కుడిచేతి బొటనవ్రేలిమీదను అతని కుడికాలి బొట్టనవ్రేలి కొనమీదను దాని చమిరెను. 24 మోషే అహరోను కుమారులను దగ్గరకు తీసికొనివచ్చి, వారి కుడిచెవుల కొనల మీదను వారి కుడిచేతుల బొట్టనవ్రేలిమీదను వారి కుడికాళ్ల బొట్టనవ్రేలిమీదను ఆ రక్తములో కొంచెము చమిరెను. మరియు మోషే బలిపీఠము చుట్టు దాని రక్తమును ప్రోక్షించెను. 25 తరువాత అతడు దాని క్రొవ్వును క్రొవ్విన తోకను ఆంత్రముమీది క్రొవ్వంతటిని కాలేజము మీది వపను రెండు మూత్రగ్రంథులను వాటి క్రొవ్వును కుడి జబ్బను తీసి 26 యెహోవా సన్నిధిని గంపెడు పులియని భక్ష్యములలో నుండి పులియని యొక పిండివంటను నూనెగలదై పొడిచిన యొక భక్ష్యమును ఒక పలచని అప్పడమును తీసి, ఆ క్రొవ్వు మీదను ఆ కుడి జబ్బమీదను వాటిని ఉంచి 27 అహరోను చేతులమీదను అతని కుమారుల చేతులమీదను వాటన్నిటిని ఉంచి, అల్లాడింపబడు అర్పణముగా యెహోవా సన్నిధిని వాటిని అల్లాడించెను. 28 అప్పుడు మోషే వారి చేతులమిదనుండి వాటిని తీసి బలిపీఠముమీద నున్న దహనబలి ద్రవ్యముమీద వాటిని దహించెను. అవి యింపైన సువాసనగల ప్రతిష్ఠార్పణలు. అది యెహోవాకు హోమము. 29 మరియు మోషే దాని బోరను తీసి అల్లాడింపబడు అర్పణముగా యెహోవా సన్నిధిని దానిని అల్లాడించెను. ప్రతిష్ఠార్పణ రూపమైన పొట్టేలులో అది మోషే వంతు. అట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను. 30 మరియు మోషే అభిషేక తైలములో కొంతయు బలిపీఠముమీది రక్తములో కొంతయు తీసి, అహరోను మీదను అతని కుమారుల వస్త్రములమీదను దానిని ప్రోక్షించి, అహరోను అతని వస్త్రములను అతని కుమారులను అతని కుమారుల వస్త్రములను ప్రతిష్ఠించెను. 31అప్పుడు మోషే అహరోనుతోను అతని కుమారులతోను ఇట్లనెను – ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్ద ఆ మాంసమును వండి, అహరోనును అతని కుమారులును తినవలెనని నేను

ఆజ్ఞాపించినట్లు అక్కడనే దానిని, ప్రతిష్ఠితద్రవ్యములుగల గంపలోని భక్ష్యములను తినవలెను 32 ఆ మాంసములోను భక్ష్యములోను మిగిలినది అగ్నిచేత కాల్చివేయవలెను. 33 మీ ప్రతిష్ఠ దినములు తీరు వరకు ఏడు దినములు ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారము నొద్దనుండి బయలు వెళ్లకూడదు; ఏడు దినములు మోషే మీ విషయములో ఆ ప్రతిష్ఠను చేయుచుండును. 34 మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకై అతడు నేడు చేసినట్లు చేయవలెనని యెహోవా ఆజ్ఞాపించెను. 35 మీరు చావకుండునట్లు మీరు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారము నొద్ద ఏడు దినములవరకు రేయింబగళ్లుండి, యెహోవా విధించిన విధిని ఆచరింపవలెను; నాకు అట్టి ఆజ్ఞ కలిగెను. 36 యెహోవా మోషే ద్వారా ఆజ్ఞాపించినవన్ని అహరోనును అతని కుమారులును చేసిరి..

***The offerings of consecration.*** 8:14 And he brought the bullock for the sin offering: and Aaron and his sons laid their hands upon the head of the bullock for the sin offering. 8:15 And he slew *it;* and Moses took the blood, and put *it* upon the horns of the altar round about with his finger, and purified the altar, and poured the blood at the bottom of the altar, and sanctified it, to make reconciliation upon it. 8:16 And he took all the fat that *was* upon the inwards, and caul *above* the liver, and the two kidneys, and their fat, and Moses burned *it* upon the altar. 8:17 But the bullock, and his hide, his flesh, and his dung, he burnt with fire without the camp; as the LORD commanded Moses. 8:18 And he brought the ram for the burnt offering: and Aaron and his sons laid their hands upon the head of the ram. 8:19 And he killed *it;* and Moses sprinkled the blood upon the altar round about. 8:20 And he cut the ram into pieces; and Moses burnt the head, and the pieces, and the fat. 8:21 And he washed the inwards and the legs in water; and Moses burnt the whole ram upon the altar: it *was* a burnt sacrifice for a sweet savour, *and* an offering made by fire unto the LORD; as the LORD commanded Moses. 8:22 And he brought the other ram, the ram of consecration: and Aaron and his sons laid their hands upon the head of the ram. 8:23 And he slew *it;* and Moses took of the blood of it, and put *it* upon the tip of Aaron's right ear, and upon the thumb of his right hand, and upon the great toe of his right foot. 8:24 And he brought Aaron's sons, and Moses put of the blood upon the tip of their right ear, and upon the thumbs of their right hands, and upon the great toes of their right feet: and Moses sprinkled the blood upon the altar round about. 8:25 And he took the fat, and the rump, and all the fat that *was* upon the inwards, and the caul *above* the liver, and the two kidneys, and their fat, and the right shoulder: 8:26 And out of the basket of unleavened bread, that *was* before the LORD, he took one unleavened cake, and a cake of oiled bread, and one wafer, and put *them* on the fat, and upon the right shoulder: 8:27 And he put all upon Aaron's hands, and upon his sons' hands, and waved them *for* a wave offering before the LORD. 8:28 And Moses took them from off their hands, and burnt *them* on the altar upon the burnt offering: they *were* consecrations for a sweet savour: it *is* an offering made by fire unto the LORD. 8:29 And Moses took the breast, and waved it *for* a wave offering before the LORD: *for* of the ram of consecration it was Moses' part; as the LORD commanded Moses. 8:30 And Moses took of the anointing oil, and of the blood which *was* upon the altar, and sprinkled *it* upon Aaron, *and* upon his garments, and upon his sons, and upon his sons' garments with him; and sanctified Aaron, *and* his garments, and his sons, and his sons' garments with him. 8:31 And Moses said unto Aaron and to his sons, Boil the flesh at the door of the tabernacle of the congregation: and there eat it with the bread that *is* in the basket of consecrations, as I commanded, saying, Aaron and his sons shall eat it. 8:32 And that which remaineth of the flesh and of the bread shall ye burn with fire. 8:33 And ye shall not go out of the door of the tabernacle of the congregation *in* seven days, until the days of your consecration be at an end: for seven days shall he consecrate you. 8:34 As he hath done this day, *so* the LORD hath commanded to do, to make an atonement for you. 8:35 Therefore shall ye abide *at* the door of the tabernacle of the congregation day and night seven days, and keep the charge of the LORD, that ye die not: for so I am commanded. 8:36 So Aaron and his sons did all things which the LORD commanded by the hand of Moses.

# లేవీయ కాండము 9వ అధ్యాయము

## ముందుగా అహరోను అర్పణ

1 ఎనిమిదవదినమున మోషే అహరోనును అతని కుమారులను ఇశ్రాయేలీయుల పెద్దలను పిలిపించి 2 అహరోనుతో ఇట్లనెను – నీవు పాపపరిహార్థాబలిగా నిర్దోషమైన యొక కోడెదూడను, దహనబలిగా నిర్దోషమైన యొక పొట్టేలును యెహోవా సన్నిధికి తీసికొని రమ్ము. 3 మరియు నీవు ఇశ్రాయేలీయులతో – మీరు యెహోవా సన్నిధిని బలినర్పించునట్లు పాపపరిహారార్ధబలిగా నిర్దోషమైన మేక పిల్లను, దహనబలిగా నిర్దోషమైన యేడాది దూడను గొఱ్ఱెపిల్లను 4 సమాధానబలిగా కోడెను పొట్టేలును నూనె కలిపిన నైవేద్యమును తీసికొని రండి; నేడు యెహోవా మీకు కనబడును అని చెప్పుము. 5 మోషే ఆజ్ఞాపించినవాటిని వారు ప్రత్యక్షపు గుడారము నెదుటికి తీసికొని వచ్చిరి. సమాజమంతయు దగ్గరకు వచ్చి యెహోవా సన్నిధిని నిలువగా6 మోషే – మీరు చేయవలెనని యెహోవా ఆజ్ఞాపించి నది ఇదే; అట్లు చేయుడి.అప్పుడు యెహోవా మహిమ మీకు కనబడుననెను. 7మరియు మోషే అహరోనుతో ఇట్లనెను– నీవు బలిపీఠము నొద్దకు వెళ్లి పాపపరిహారార్థబలిని దహనబలిని అర్పించి నీ నిమిత్తమును ప్రజలనిమిత్తమును ప్రాయశ్చిత్తముచేసి ప్రజల కొరకుఅర్పణము చేసి, యెహోవా ఆజ్ఞాపించినట్లు వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుము. 8 కాబట్టి అహరోను బలిపీఠము దగ్గరకు వెళ్లి తనకొరకు పాపపరిహారార్ధ బలిగా ఒక దూడను వధించెను. 9 అహరోను కుమారులు దాని రక్తమును అతని యొద్దకు తేగా అతడు ఆ రక్తములో తన వ్రేలు ముంచి బలిపీఠపు కొమ్ములమీద దాని చమిరి బలిపీఠము అడుగున ఆ రక్తమును పోసెను. 10 దాని క్రొవ్వును మూత్ర గ్రంథులను కాలేజము మీది వపను బలిపీఠము మీద దహించెను. అట్లు యెహోవా మోషేకు ఆజ్ఞాపించెను. 11 దాని మాంసమును

చర్మమును పాళెము వెలుపల అగ్నితో కాల్చివేసెను. 12 అప్పుడతడు దహనబలి పశువును వధించెను. అహరోను కుమారులు అతనికి
దాని రక్తము నప్పగింపగా అతడు బలిపీఠము చుట్టు దానిని ప్రోక్షించెను. 13 మరియు వారు దహన బలిపశువు యొక్క తలను
అవయవములను అతనికి అప్పగింపగా అతడు బలి పీఠము మీద దహించెను. 14అతడు దాని ఆంత్రములను కాళ్లను కడిగి బలిపీఠము
మీదనున్న దహనబలి ద్రవ్యముపైని దహించెను. 15 అతడు ప్రజల అర్పణమును తీసికొనివచ్చి ప్రజలు అర్పించు పాపపరిహారార్థ
బలియగు మేకను తీసికొని వధించి మొదటిదానివలె దీనిని పాప పరిహారార్థబలిగా అర్పించెను. 16 అప్పుడతడు దహనబలి పశువును
తీసికొని విధి చొప్పున దాని నర్పించెను. 17 అప్పుడతడు నైవేద్యమును తెచ్చి దానిలోనుండి చేరెడు తీసి ప్రాతఃకాలమందు చేసిన దహన
బలిగాక బలిపీఠముమీద తీసినిదానిని దహించెను. 18 మరియు మోషే ప్రజలు అర్పించు సమాధానబలిరూపమైన కోడెదూడను
పొట్టేలును వధించెను. అహరోను కుమారులు దానిని కుమారులు దానిని రక్తమును అతనికి అప్పగింపగా అతడు బలిపీఠము చుట్టు
దానిని ప్రోక్షించెను. 19 మరియు వారు ఆ దూడ క్రొవ్వును మేక క్రొవ్వును క్రొవ్విన తోకను ఆంత్రములను కప్పు క్రొవ్వును మూత్ర
గ్రంథులను కాలేజము మీది వపను అప్పగించిరి. 20 బోరలమీద క్రొవ్వును ఉంచిరి. అతడు బలిపీఠము మీద ఆ క్రొవ్వును
దహించెను. 21 బోరలను కుడిజబ్బను యెహోవా సన్నిధిలో అల్లాడించు అర్పణముగా అహరోను అల్లాడించెను అట్లు యెహోవా మోషేకు
ఆజ్ఞాపించెను.

**Leviticus 9 :*The first offerings of Aaron for himself and the people.*** 9:1 And it came to pass on the
eighth day, *that* Moses called Aaron and his sons, and the elders of Israel; 9:2 And he said unto Aaron, Take thee a young calf for
a sin offering, and a ram for a burnt offering, without blemish, and offer *them* before the LORD. 9:3 And unto the children of
Israel thou shalt speak, saying, Take ye a kid of the goats for a sin offering; and a calf and a lamb, *both* of the first year, without
blemish, for a burnt offering; 9:4 Also a bullock and a ram for peace offerings, to sacrifice before the LORD; and a meat offering
mingled with oil: for to day the LORD will appear unto you. 9:5 And they brought *that* which Moses commanded before the
tabernacle of the congregation: and all the congregation drew near and stood before the LORD. 9:6 And Moses said, This *is* the
thing which the LORD commanded that ye should do: and the glory of the LORD shall appear unto you. 9:7 And Moses said
unto Aaron, Go unto the altar, and offer thy sin offering, and thy burnt offering, and make an atonement for thyself, and for the
people: and offer the offering of the people, and make an atonement for them; as the LORD commanded. 9:8 Aaron therefore
went unto the altar, and slew the calf of the sin offering, which *was* for himself. 9:9 And the sons of Aaron brought the blood
unto him: and he dipped his finger in the blood, and put *it* upon the horns of the altar, and poured out the blood at the bottom of
the altar: 9:10 But the fat, and the kidneys, and the caul above the liver of the sin offering, he burnt upon the altar; as the LORD
commanded Moses. 9:11 And the flesh and the hide he burnt with fire without the camp. 9:12 And he slew the burnt offering;
and Aaron's sons presented unto him the blood, which he sprinkled round about upon the altar. 9:13 And they presented the burnt
offering unto him, with the pieces thereof, and the head: and he burnt *them* upon the altar. 9:14 And he did wash the inwards and
the legs, and burnt *them* upon the burnt offering on the altar. 9:15 And he brought the people's offering, and took the goat, which
*was* the sin offering for the people, and slew it, and offered it for sin, as the first. 9:16 And he brought the burnt offering, and
offered it according to the manner. 9:17 And he brought the meat offering, and took an handful thereof, and burnt *it* upon the
altar, beside the burnt sacrifice of the morning. 9:18 He slew also the bullock and the ram *for* a sacrifice of peace offerings, which
*was* for the people: and Aaron's sons presented unto him the blood, which he sprinkled upon the altar round about, 9:19 And the
fat of the bullock and of the ram, the rump, and that which covereth *the inwards,* and the kidneys, and the caul *above* the liver:
9:20 And they put the fat upon the breasts, and he burnt the fat upon the altar: 9:21 And the breasts and the right shoulder Aaron
waved *for* a wave offering before the LORD; as Moses commanded.

## యెహోవా సన్నిధినుండి అగ్ని

22 అప్పుడు అహరోను పాపపరిహారార్థబలిని దహనబలిని సమాధానబలిని అర్పించి, ప్రజలవైపునకు తన చేతులెత్తి వారిని
దీవించిన తరువాత దిగివచ్చెను. 23 మోషే అహరోనులు ప్రత్యక్షపు గుడారములోనికి గుడారములోనికి పోయి వెలుపలికి వచ్చి ప్రజలను
దీవింపగా యెహోవా మహిమ ప్రజలకందరికి కనబడెను. 24 యెహోవా సన్నిధినుండి అగ్ని బయలువెళ్లి బలిపీఠము మీదనున్న
దహనబలి ద్రవ్యమును క్రొవ్వును కాల్చివేసెను; ప్రజలందరు దానిని చూచి ఉత్సాహధ్వని చేసి సాగిలపడిరి.

***Moses and Aaron bless the people, Fire cometh upon the altar from the Lord.*** 9:22 And Aaron lifted up his
hand toward the people, and blessed them, and came down from offering of the sin offering, and the burnt offering, and peace
offerings. 9:23 And Moses and Aaron went into the tabernacle of the congregation, and came out, and blessed the people: and the
glory of the LORD appeared unto all the people. 9:24 And there came a fire out from before the LORD, and consumed upon the
altar the burnt offering and the fat: *which* when all the people saw, they shouted, and fell on their faces.

# లేవీయ కాండము 10వ అధ్యాయము

## నాదాబు అబీహుల మృతి – అహరోనును అతని కుమారులును శోకింపకూడదు

1 అహరోను కుమారులైన నాదాబు అబీహులు తమ తమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచి వాటి మీద ధూపద్రవ్యము
వేసి, యెహోవా తమ కాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తేగా 2 యెహోవా సన్నిధి నుండి అగ్ని బయలుదేరి వారిని
కాల్చివేసెను; వారు యెహోవా సన్నిధిని మృతినొందిరి. 3 అప్పుడు మోషే అహరోనుతో ఇట్లనెను – ఇది యెహోవా చెప్పినమాట –
నా యొద్దనుండు వారియందు నేను నన్ను పరిశుద్ధపరచుకొందును; ప్రజలందరియెదుట నన్ను మహిమపరచు కొందును. అహరోను
మౌనముగా నుండగా 4 మోషే అహరోను పినతండ్రియైన ఉజ్జీయేలు కుమారులైన మీషాయేలును ఎల్సాఫానును పిలిపించి – మీరు
సమీపించి పరిశుద్ధస్థలము నెదుటనుండి పాళెము వెలుపలికి మీ సహోదరుల శవములను మోసికొని పోవుడని వారితో చెప్పెను.
5 మోషే చెప్పినట్లు వారు సమీపించి చొక్కాయిలను తీయకయే పాళెము వెలుపలికి వారిని మోసికొని పోయిరి. 6 అప్పుడు మోషే
అహరోనును అతని కుమారులైన ఎలియా జరు ఈతామారును వారితో – మీరు చావకుండునట్లును యెహోవా ఈ సర్వసమాజము
మీద ఆగ్రహపడకుండునట్లును, మీరు తల విరియబోసికొనకూడదు; బట్టలను చింపుకొనకూడదు కాని,యెహోవా వారిని కాల్చినందుకు
మీ సహోదరులైన ఇశ్రాయేలీయుల యింటివారందరు ఏడవవచ్చును. 7 యెహోవా అభిషేక తైలము మీ మీద నున్నది గనుక మీరు
చావకుండునట్లు మీరు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారములోనుండి బయలువెళ్లకూడదనెను. వారు మోషే చెప్పిన మాట చొప్పున
చేసిరి. 8 మరియు యెహోవా అహరోనుతో ఇట్లనెను – మీరు ప్రత్యక్షపు గుడారములోనికి వచ్చునప్పుడు 9 మీరు చావకుండునట్లు
నీవును నీ కుమారులును ద్రాక్షారసమునేగాని మద్యమునేగాని త్రాగకూడదు. 10 మీరు ప్రతిష్ఠింపబడిన దానినుండి లౌకికమైనదానిని,
అపవిత్రమైనదానినుండి పవిత్రమైనదానిని వేరుచేయుటకును, 11 యెహోవా మోషే చేత ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించిన సమస్త
విధులను మీరు వారికి బోధించుటకును ఇది మీ తరతరములకు నిత్యమైన కట్టడ.

**Leviticus 10 :** ***The sin and death of Nadab and Abihu. - Aaron and his sons forbidden***
***to mourn for Nadab and Abihu.*** 10:1 And Nadab and Abihu, the sons of Aaron, took either of them his censer, and
put fire therein, and put incense thereon, and offered strange fire before the LORD, which he commanded them not. 10:2 And
there went out fire from the LORD, and devoured them, and they died before the LORD. 10:3 Then Moses said unto Aaron, This
*is it* that the LORD spake, saying, I will be sanctified in them that come nigh me, and before all the people I will be glorified.
And Aaron held his peace. 10:4 And Moses called Mishael and Elzaphan, the sons of Uzziel the uncle of Aaron, and said unto
them, Come near, carry your brethren from before the sanctuary out of the camp. 10:5 So they went near, and carried them in
their coats out of the camp; as Moses had said. 10:6 And Moses said unto Aaron, and unto Eleazar and unto Ithamar, his sons,
Uncover not your heads, neither rend your clothes; lest ye die, and lest wrath come upon all the people: but let your brethren, the
whole house of Israel, bewail the burning which the LORD hath kindled. 10:7 And ye shall not go out from the door of the
tabernacle of the congregation, lest ye die: for the anointing oil of the LORD *is* upon you. And they did according to the word of
Moses. . 10:8 And the LORD spake unto Aaron, saying, 10:9 Do not drink wine nor strong drink, thou, nor thy sons with thee,
when ye go into the tabernacle of the congregation, lest ye die: *it shall be* a statute for ever throughout your generations: 10:10
And that ye may put difference between holy and unholy, and between unclean and clean; 10:11 And that ye may teach the
children of Israel all the statutes which the LORD hath spoken unto them by the hand of Moses.

## మిగిలిన నైవేద్యము అతిపరిశుద్ధము

12 అప్పుడు మోషే అహరోనుతోను మిగిలిన అతని కుమారులైన ఎలియాజరు ఈతామారులతోను ఇట్లనెను – మీరు
యెహోవా హోమద్రవ్యములలో మిగిలిన నైవేద్యమును తీసికొని అది పొంగకుండ బలిపీఠము దగ్గర తినుడి; అది అతిపరిశుద్ధము.
యెహోవా హోమద్రవ్యములో నుండి అది నీకును నీ కుమారులకును నియమింపబడినవంతు. 13 కావున మీరు పరిశుద్ధ స్థలములో
దానిని తినవలెను; నేను అట్టి ఆజ్ఞను పొందితిని. 14 మరియు అల్లాడించు బోరను ప్రతిష్ఠితమైన జబ్బను మీరు, అనగా నీవును నీతో
పాటు నీ కుమారులును నీ కుమార్తెలును పవిత్రస్థలములో తినవలెను. ఏలయనగా అవి ఇశ్రాయేలీయులు అర్పించు సమాధానబలులలో
నుండి నీకును నీ కుమారులకును నియమింపబడిన వంతులు. 15 హోమద్రవ్యరూపమైన క్రొవ్వును గాక యెహోవా సన్నిధిని అల్లాడింప
బడిన దానిగా దానిని అల్లాడించునట్లు ప్రతిష్ఠితమైన జబ్బను అల్లాడించుబోరను తీసికొని రావలెను. నిత్యమైన కట్టడ చొప్పున అవి
నీకును నీ కుమారులకును చెందును. అట్లు యెహోవా ఆజ్ఞాపించెను. 16 అప్పుడు మోషే పాపపరిహారార్థబలియగు మేకను కనుగొన
వలెనని జాగ్రత్తగా వెదకినప్పుడు అది కాలిపోయియుండెను. అతడు అహరోను కుమారులలో మిగిలిన ఎలియాజరు ఈతామారను వారి
మీద ఆగ్రహపడి 17 – మీరు పరిశుద్ధస్థలములో ఆ పాపపరిహారార్థ బలిపశువును ఏల తినలేదు? అది అతిపరిశుద్ధము గదా.
సమాజము యొక్క దోషశిక్షను భరించి యెహోవా సన్నిధిని వారి నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకై ఆయన దానిని మీకిచ్చెను గదా.
18 ఇదిగో దాని రక్తమును పరిశుద్ధస్థలము లోనికి తేవలెను గదా. నేను ఆజ్ఞాపించినట్లు నిశ్చయముగా పరిశుద్ధస్థలములో దానిని
తినవలెనని చెప్పెను. 19 అందకు అహరోను మోషేతో – ఇదిగో నేడు పాపపరిహారార్థబలిపశువును దహనబలిద్రవ్యమును యెహోవా
సన్నిధికివారుతేగా ఇట్టి ఆపదలు నాకు సంభవించెను. నేను పాపపరిహారార్థమైన బలిద్రవ్యమును నేడు తినిన యెడల అది యెహోవా

దృష్టికి మంచిదగునా అనెను. 20మోషే ఆమాట విని ఒప్పుకొనెను.

***Of eating the holy things.*** 10:12 And Moses spake unto Aaron, and unto Eleazar and unto Ithamar, his sons that were left, Take the meat offering that remaineth of the offerings of the LORD made by fire, and eat it without leaven beside the altar: for it *is* most holy: 10:13 And ye shall eat it in the holy place, because it *is* thy due, and thy sons' due, of the sacrifices of the LORD made by fire: for so I am commanded. 10:14 And the wave breast and heave shoulder shall ye eat in a clean place; thou, and thy sons, and thy daughters with thee: for *they be* thy due, and thy sons' due, *which* are given out of the sacrifices of peace offerings of the children of Israel. 10:15 The heave shoulder and the wave breast shall they bring with the offerings made by fire of the fat, to wave *it for* a wave offering before the LORD; and it shall be thine, and thy sons' with thee, by a statute for ever; as the LORD hath commanded. 10:16 And Moses diligently sought the goat of the sin offering, and, behold, it was burnt: and he was angry with Eleazar and Ithamar, the sons of Aaron *which were* left *alive,* saying, 10:17 Wherefore have ye not eaten the sin offering in the holy place, seeing it *is* most holy, and *God* hath given it you to bear the iniquity of the congregation, to make atonement for them before the LORD? 10:18 Behold, the blood of it was not brought in within the holy *place:* ye should indeed have eaten it in the holy *place,* as I commanded. 10:19 And Aaron said unto Moses, Behold, this day have they offered their sin offering and their burnt offering before the LORD; and such things have befallen me: and *if* I had eaten the sin offering to day, should it have been accepted in the sight of the LORD? 10:20 And when Moses heard *that,* he was content.

# లేవీయ కాండము 11వ అధ్యాయము

## జంతువులలో తినదగినవి తినకూడనివి

1 మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను 2 – మీరు ఇశ్రాయేలీయులతో ఇట్లనుడి – భూమి మీద
నున్న జీవులన్నిటిలోను మీరు ఈ జీవులను మాత్రము తినవచ్చును; 3 జంతువులలో ఏది డెక్కలు గలదై నెమరువేయునో దాని తిన
వచ్చును గాని 4 నెమరువేయునో దాని తినవచ్చును గాని నెమరువేయు వాటిలోను రెండు డెక్కలుగల వాటిలోను వీటిని తినకూడదు,
ఒంటె నెమరువేయును గాని దానికి రెండు డెక్కలు లేవు గనక అది మీకు అపవిత్రము. 5 పొట్టి కుందేలు నెమరువేయును గాని దానికి
రెండు డెక్కలు లేవు గనుక అది మీకు అపవిత్రము. 6 కుందేలు నెమరు వేయునుగాని దానికి రెండు డెక్కలు లేవు. గనుక అది మీకు
అపవిత్రము. 7 పంది విడిగానుండు రెండు డెక్కలు గలదిగాని అది నెమరువేయదు గనుక అది మీకు అపవిత్రము. 8 వాటి
మాంసమును మీరు తినకూడదు; వాటి కళేబరములను ముట్టకూడదు; అవి మీకు అపవిత్రములు. 9 జలచరములన్నిటిలో వీటిని తిన
వచ్చును; సముద్రములో నేమి, నదులలో నేమి, యే నీళ్లలోనేమి, వేటికి రెక్కలు పొలుసును ఉండునో వాటిని తినవచ్చును. 10 సముద్ర
ములలోనేమి, నదులలోనేమి, సమస్త జలచరములలోను సమస్త జలజంతువులలోను వేటికి రెక్కలు పొలుసులు ఉండవో అవన్నియు
మీకు హేయములు; 11 అవి మీకు హేయములుగానే ఉండవలెను. వాటి మాంసమును తినకూడదు, వాటి కళేబరములను హేయము
లుగా ఎంచుకొనవలెను. 12 నీళ్లలో దేనికి రెక్కలు పొలుసులు ఉండవో అది మీకు హేయము.13 పక్షులలో వీటిని హేయములుగా
ఎంచుకొనవలెను. వీటిని తినవద్దు ఇవి హేయములు; పక్షిరాజు, పెద్ద బోరువ, 14 క్రౌంచపక్షి, గద్ద, తెల్లగద్ద, ప్రతివిధమైన గ్రద్ద,
15 ప్రతివిధమైన కాకి, నిప్పుకోడి, కపిరిగాడు, 16 కోకిల, ప్రతివిధమైన డేగ, 17 పైగిడికంటె, చెరువుకాకి, గుడ్లగూబ, హంస,
గూడబాతు, నల్లబోరువ, 18 సంకుబుడి కొంగ, ప్రతివిధమైన కొంగ, 19 కుకుడుగువ్వ, గబ్బిలము. 20 రెక్కలు కలిగి నాలుగుకాళ్లతో
చరించు చరములన్నియు మీకు హేయములు. 21 అయితే నాలుగుకాళ్లతో చరించుచు నేల గంతులు వేయుటకు కాళ్లమీద తొడలు
గలపురుగులన్ని తినవచ్చును. 22 నేత మిడతగాని చిన్న మిడతగాని ఆకుమిడతగాని మిడతలలో ప్రతివిధమైనది తినవచ్చును.
23 నాలుగు కాళ్లుగల పురుగులన్నియు మీకు హేయములు. 24 వాటివలన మీరు అపవిత్రులగుదురు వాటి కళేబరములను ముట్టిన
ప్రతివాడు సాయంకాలము వరకు అపవిత్రుడగును. 25 వాటి కళేబరములలో కొంచెమైనను మోసిన ప్రతివాడు తన బట్టలు ఉదుకొని
సాయంకాలము వరకు అపవిత్రుడగును. 26 రెండు డెక్కలు గల జంతువులన్నిటిలో విడిగా చీలిన డెక్కలు లేకయు, నెమరువేయకయు
నుండునవి మీకు అపవిత్రములు, వాటి కళేబరములను ముట్టిన ప్రతివాడు అపవిత్రుడగును. 27 నాలుగు కాళ్లతో నడుచు సమస్త జీవ
రాసులలో ఏవి అరకాలితో నడుచునో అవన్నియు అపవిత్రములు; వాటి కళేబరములను ముట్టిన ప్రతివాడు సాయంకాలము వరకు
అపవిత్రుడగును; 28 వాటి కళేబరమును మోసిన ప్రతివాడు తన బట్టలు ఉదుకుకొని సాయంకాలమువరకు అపవిత్రుడగును; అవి మీ
కు అపవిత్రమైనవి. 29 నేలమీద ప్రాకు జీవరాశులలో మీకు అపవిత్రమైనవి ఏవేవనగా, చిన్నముంగిస, చిన్నపందికొక్కు, ప్రతివిధమైన
బల్లి,30 ఊసరవెల్లి, నేలమొసలి, తొండ, సరటము, అడవి యెలుక. 31 ప్రాకువాటిలో ఇవి మీకు అపవిత్రములు; ఇవి చచ్చిన
తరువాత వీటిని ముట్టిన ప్రతివాడు సాయంకాలమువరకు అపవిత్రుడగును. 32 వాటిలో చచ్చిన దాని కళేబరము దేనిమీద పడునో
అవి అపవిత్రమగును. అది చెక్కపాత్రయేగాని బట్టయేగాని చర్మమేగాని సంచియేగాని పనిచేయు ఉపకరణము ఏదియుగాని అయిన
యెడల దానిని నీళ్లలో వేయవలెను. అది సాయంకాలము వరకు అపవిత్రమైయుండును; తరువాత అది పవిత్రమగును. 33 వీటిలో

ఏదైనను మంటిపాత్రలో పడిన యెడల దానిలోనిదంతయు అపవిత్రమగును; మీరు దానిని పగులగొట్టవలెను. 34 తినదగిన ఆహార
మంతటిలో దేనిమీద ఆ నీళ్లు పడునో అవి అపవిత్రమగును. అట్టి పాత్రలో త్రాగిన యే పానీయము అపవిత్రము. 35 వాటి కళేబరము
లలో కొంచెము దేనిమీద పడునో అది అపవిత్రమగును. అది పొయ్యియైనను కుంపటియైనను దానిని పగులగొట్టవలెను. అవి అపవిత్ర
ములు, అవి మీకు అపవిత్రములుగా ఉండవలెను. 36 అయితే విస్తారమైన నీళ్లుగల ఊటలోగాని గుంటలోగాని కళేబరము పడినను
ఆ నీళ్లు అపవిత్రములు కావుగాని కళేబరమునకు తగిలినది అపవిత్రమగును. 37 వాటి కళేబరములలో కొంచెము విత్తు కట్టు విత్తనముల
మీద పడినను అవి అపవిత్రములు కావు గాని 38 ఆ విత్తనముల మీద నీళ్లు పోసిన తరువాత కళేబరములో కొంచెము వాటిమీద
పడినయెడల అవి మీకు అపవిత్రములగును. 39 మీరు తినదగిన జంతువులలో ఏదైనను చచ్చిన యెడల దాని కళేబరమును ముట్టు
వాడు సాయంకాలము వరకు అపవిత్రుడగును. 40 దాని కళేబరములో ఏదైనను తినువాడు తన బట్టలు ఉదుకుకొని సాయంకాలము
వరకు అపవిత్రుడగును. దాని కళేబరమును మోయువాడు తన బట్టలు ఉదుకుకొని సాయంకాలము వరకు అపవిత్రుడగును. 41 నేల
మీద ప్రాకు జీవరాసులన్నియు హేయములు, వాటిని తినకూడదు. 42 నేలమీద ప్రాకు జీవరాసులన్నిటిలో చరించుదానినైనను చాలా
కాళ్లుగల దానినైనను మీరు తినకూడదు; అవి హేయములు. 43 ప్రాకు జీవరాసులలో దేనినైనను తిని మిమ్మును మీరు హేయపరచు
కొనకూడదు; వాటివలన అపవిత్రత కలుగుజేసికొనకూడదు. 44 నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధడను గనుక మీరు
పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను. నేలమీద ప్రాకు జీవ
రాసులలో దేనివలనను మిమ్మును మీరు అపవిత్ర పరచుకొనకూడదు. 45 నేను మీకు దేవుడనైయుండుటకు ఐగుప్తుదేశములో నుండి
మిమ్ము రప్పించిన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరును పరిశుద్ధులు కావలెను. 46 అపవిత్రమైనదానికి పవిత్రమైన దానికిని
తినదగిన జంతువులకును తినదగని జంతువులకును భేదము చేయునట్లు 47 జంతువులను గూర్చియు, పక్షులనుగూర్చియు, జలచర
ములైన సమస్తజీవులనుగూర్చియు, నేలమీద ప్రాకు సమస్తజీవులనుగూర్చియు చేసిన విధి యిదే అని చెప్పుమనెను.

**Leviticus 11:*What animals were clean and unclean***11:1 And the LORD spake unto Moses and to Aaron,
saying unto them, 11:2 Speak unto the children of Israel, saying, These *are* the beasts which ye shall eat among all the beasts that
*are* on the earth. 11:3 Whatsoever parteth the hoof, and is clovenfooted, *and* cheweth the cud, among the beasts, that shall ye eat.
11:4 Nevertheless these shall ye not eat of them that chew the cud, or of them that divide the hoof: *as* the camel, because he
cheweth the cud, but divideth not the hoof; he is unclean unto you. 11:5 And the coney, because he cheweth the cud, but divideth
not the hoof; he *is* unclean unto you. 11:6 And the hare, because he cheweth the cud, but divideth not the hoof; he *is* unclean unto
you. 11:7 And the swine, though he divide the hoof, and be clovenfooted, yet he cheweth not the cud; he *is* unclean to you. 11:8
Of their flesh shall ye not eat, and their carcase shall ye not touch; they *are* unclean to you. 11:9 These shall ye eat of all that *are*
in the waters: whatsoever hath fins and scales in the waters, in the seas, and in the rivers, them shall ye eat. 11:10 And all that
have not fins and scales in the seas, and in the rivers, of all that move in the waters, and of any living thing which *is* in the waters,
they *shall be* an abomination unto you: 11:11 They shall be even an abomination unto you; ye shall not eat of their flesh, but ye
shall have their carcases in abomination. 11:12 Whatsoever hath no fins nor scales in the waters, that *shall be* an abomination
unto you. 11:13 And these *are they which ye* shall have in abomination among the fowls; they shall not be eaten, they *are* an
abomination: the eagle, and the ossifrage, and the ospray, 11:14 And the vulture, and the kite after his kind; 11:15 Every raven
after his kind; 11:16 And the owl, and the night hawk, and the cuckow, and the hawk after his kind, 11:17 And the little owl, and
the cormorant, and the great owl, 11:18 And the swan, and the pelican, and the gier eagle, 11:19 And the stork, the heron after her
kind, and the lapwing, and the bat. 11:20 All fowls that creep, going upon *all* four, *shall be* an abomination unto you. 11:21 Yet
these may ye eat of every flying creeping thing that goeth upon *all* four, which have legs above their feet, to leap withal upon the
earth; 11:22 *Even* these of them ye may eat; the locust after his kind, and the bald locust after his kind, and the beetle after his
kind, and the grasshopper after his kind. 11:23 But all *other* flying creeping things, which have four feet, *shall be* an abomination
unto you. 11:24 And for these ye shall be unclean: whosoever toucheth the carcase of them shall be unclean until the even. 11:25
And whosoever beareth *ought* of the carcase of them shall wash his clothes, and be unclean until the even. 11:26 *The carcases* of
every beast which divideth the hoof, and *is* not clovenfooted, nor cheweth the cud, *are* unclean unto you: every one that toucheth
them shall be unclean. 11:27 And whatsoever goeth upon his paws, among all manner of beasts that go on *all* four, those *are*
unclean unto you: whoso toucheth their carcase shall be unclean until the even. 11:28 And he that beareth the carcase of them
shall wash his clothes, and be unclean until the even: they *are* unclean unto you. 11:29 These also *shall be* unclean unto you
among the creeping things that creep upon the earth; the weasel, and the mouse, and the tortoise after his kind, 11:30 And the
ferret, and the chameleon, and the lizard, and the snail, and the mole. 11:31 These *are* unclean to you among all that creep:
whosoever doth touch them, when they be dead, shall be unclean until the even. 11:32 And upon whatsoever *any* of them, when
they are dead, doth fall, it shall be unclean; whether *it be* any vessel of wood, or raiment, or skin, or sack, whatsoever vessel *it be,*
wherein *any* work is done, it must be put into water, and it shall be unclean until the even; so it shall be cleansed. 11:33 And
every earthen vessel, whereinto *any* of them falleth, whatsoever is in it shall be unclean; and ye shall break it. 11:34 Of all meat
which may be eaten, *that* on which *such* water cometh shall be unclean: and all drink that may be drunk in every *such* vessel shall
be unclean. 11:35 And every *thing* whereupon *any part* of their carcase falleth shall be unclean; *whether it be* oven, or ranges for
pots, they shall be broken down: *for* they *are* unclean, and shall be unclean unto you. 11:36 Nevertheless a fountain or pit,
*wherein there is* plenty of water, shall be clean: but that which toucheth their carcase shall be unclean. 11:37 And if *any part* of

their carcase fall upon any sowing seed which is to be sown, it *shall be* clean. 11:38 But if *any* water be put upon the seed, and
*any part* of their carcase fall thereon, it *shall be* unclean unto you. 11:39 And if any beast, of which ye may eat, die; he that
toucheth the carcase thereof shall be unclean until the even. 11:40 And he that eateth of the carcase of it shall wash his clothes,
and be unclean until the even: he also that beareth the carcase of it shall wash his clothes, and be unclean until the even. 11:41
And every creeping thing that creepeth upon the earth *shall be* an abomination; it shall not be eaten. 11:42 Whatsoever goeth
upon the belly, and whatsoever goeth upon *all* four, or whatsoever hath more feet among all creeping things that creep upon the
earth, them ye shall not eat; for they *are* an abomination. 11:43 Ye shall not make yourselves abominable with any creeping thing
that creepeth, neither shall ye make yourselves unclean with them, that ye should be defiled thereby. 11:44 For I *am* the LORD
your God: ye shall therefore sanctify yourselves, and ye shall be holy; for I *am* holy: neither shall ye defile yourselves with any
manner of creeping thing that creepeth upon the earth. 11:45 For I *am* the LORD that bringeth you up out of the land of Egypt, to
be your God: ye shall therefore be holy, for I *am* holy. 11:46 This *is* the law of the beasts, and of the fowl, and of every living
creature that moveth in the waters, and of every creature that creepeth upon the earth: 11:47 To make a difference between the
unclean and the clean, and between the beast that may be eaten and the beast that may not be eaten.

# లేవీయ కాండము 12వ అధ్యాయము

## స్త్రీ గర్భవతియై పిల్లను కనిన తరువాత శుద్ధి దినములు

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – ఒక స్త్రీ గర్భవతియై మగపిల్లను
కనినయెడల ఆమె యేడు దినములు పురిటాలై యుండవలెను. ఆమె తాను ముట్టుదై కడగానుండు దినముల లెక్కనుబట్టి పురిటాలై
యుండవలెను. 3 ఎనిమిదవ దినమున బిడ్డకు సున్నతి చేయింపవలెను. 4 ఆమె తన రక్తశుద్ధి కొరకు ముప్పది మూడు దినములుండి
తన రక్తశుద్ధి దినములు సంపూర్ణమగువరకు ఆమె పరిశుద్ధమైన దేనినైనను ముట్టకూడదు, పరిశుద్ధ స్థలములో ప్రవేశింపకూడదు.
5 ఆమె ఆడుపిల్లను కనిన యెడల ఆమె తాను కడగా ఉండునప్పటివలె రెండు వారములు పురిటాలై ఉండవలెను. ఆమె తన రక్తశుద్ధి
కొరకు ఆరువదియారు దినములు కడగా ఉండవలెను. 6 కుమారునికొరకేగాని కుమార్తెకొరకేగాని ఆమె శుద్ధి దినములు సంపూర్తియైన
తరువాత ఆమె దహనబలిగా ఒక యేడాది గొఱ్ఱెపిల్లను, పాపపరిహారార్తబలిగా ఒక పావురపు పిల్లనైనను తెల్లగువ్వనైనను ప్రత్యక్షపు
గుడారము యొక్క ద్వారమునకు యాజకుని యొద్దకు తీసికొని రావలెను. 7 అతడు యెహోవా సన్నిధిని దానినర్పించి ఆమె నిమిత్తము
ప్రాయశ్చితము చేయగా ఆమె రక్తస్రావ విషయమై ఆమె పవిత్రపరచబడును. ఇది మగపిల్లనుగాని ఆడు పిల్లనుగాని కనిన స్త్రీనిగూర్చిన
విధి. 8 ఆమె గొఱ్ఱెపిల్లను తేజాలని యెడల ఆమె రెండు తెల్ల గువ్వలనైనను రెండు పావురపు పిల్లలనైనను దహనబలిగా ఒకదానిని,
పాప పరిహారార్థబలిగా ఒకదానిని తీసికొని రావలెను. యాజకుడు ఆమె నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా ఆమెకు పవిత్రత కలుగును.

**Leviticus 12 :*Ceremonial purification***12:1 And the LORD spake unto Moses, saying, 12:2 Speak unto the
children of Israel, saying, If a woman have conceived seed, and born a man child: then she shall be unclean seven days;
according to the days of the separation for her infirmity shall she be unclean. 12:3 And in the eighth day the flesh of his foreskin
shall be circumcised. 12:4 And she shall then continue in the blood of her purifying three and thirty days; she shall touch no
hallowed thing, nor come into the sanctuary, until the days of her purifying be fulfilled. 12:5 But if she bear a maid child, then
she shall be unclean two weeks, as in her separation: and she shall continue in the blood of her purifying threescore and six days.
12:6 And when the days of her purifying are fulfilled, for a son, or for a daughter, she shall bring a lamb of the first year for a
burnt offering, and a young pigeon, or a turtledove, for a sin offering, unto the door of the tabernacle of the congregation, unto
the priest: 12:7 Who shall offer it before the LORD, and make an atonement for her; and she shall be cleansed from the issue of
her blood. This *is* the law for her that hath born a male or a female. 12:8 And if she be not able to bring a lamb, then she shall
bring two turtles, or two young pigeons; the one for the burnt offering, and the other for a sin offering: and the priest shall make
an atonement for her, and she shall be clean.

# లేవీయ కాండము 13వ అధ్యాయము

## దేహచర్మమందు కుష్ఠుపొడ

1 మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను. 2 ఒకని దేహచర్మమందు వాపుగాని పక్కుగాని నిగనిగలాడు
మచ్చగానియుండి వాని దేహచర్మమందు కుష్ఠుపొడవంటిది కనబడినయెడల యాజకుడైన అహరోనునొద్దకైనను యాజకులైన అతని
కుమారులలో ఒకని యొద్దకైనను వాని తీసికొని రావలెను. 3 ఆ యాజకుడు వాని దేహచర్మమందున్న ఆ పొడను చూడగా ఆ పొడ
యందలి వెంట్రుకలు తెల్లబారిన యెడలను, ఆ పొడ అతని దేహచర్మముకంటె పల్లముగా కనబడినయెడల అది కుష్ఠుపొడ. యాజకుడు
వానిచూచి అపవిత్రుడని నిర్ణయింపవలెను. 4 నిగనిగలాడు మచ్చ చర్మములకంటె పల్లముకాక వాని దేహచర్మమందు తెల్లగా కనబడిన
యెడలను, దాని వెంట్రుకలు తెల్లబారకున్న యెడల ఆ యాజకుడు ఏడు దినములు ఆ పొడగలవానిని కడగా నుంచవలెను. 5 ఏడవ

నాడు యాజకుడు వానిని చూడవలెను. ఆ పొడ చర్మమందు వ్యాపింపక అట్లే ఉండిన యెడల యాజకుడు మరి ఏడు దినములు వాని కడగా నుంచవలెను. 6 ఏడవ నాడు యాజకుడు రెండవసారి వాని చూడవలెను. అప్పుడు ఆ పొడ చర్మమందు వ్యాపింపక అదే తీరున ఉండిన యెడల యాజకుడు వానిని పవిత్రుడని నిర్ణయింపవలెను; అది పక్కే; వాడు తన బట్టలు ఉదుకుకొని పవిత్రుడగును. 7 అయితే వాడు తన శుద్ధివిషయము యాజకునికి కనబడిన తరువాత ఆ పక్కు చర్మమందు విస్తారముగా వ్యాపించిన యెడల వాడు రెండవసారి యాజకునికి కనబడవలెను. 8 అప్పుడు ఆ పక్కు చర్మమందు వ్యాపించిన యెడల యాజకుడు వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను. 9 కుష్ఠుపొడ యొకనికి కలిగినయెడల యాజకుని యొద్దకు వానిని తీసికొని రావలెను. 10 యాజకుడు వాని చూడగా తెల్లని వాపు చర్మమందు కనబడిన యెడలను, అది వెండ్రుకలను తెల్లబారిన యెడలను, వాపులో పచ్చిమాంసము కనబడినయెడలను, 11 అది వాని దేహచర్మమందు పాతదైన కుష్ఠముగనుక యాజకుడు వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను, వానిని కడగా ఉంచకూడదు; వాడు అపవిత్రుడు. 12 కుష్ఠము చర్మమందు విస్తారముగా పుట్టినప్పుడు యాజకుడు చూచినంతవరకు ఆ పొడగలవాని తల మొదలుకొని పాదము వరకు కుష్ఠము వాని చర్మమంతయు వ్యాపించి యుండిన యెడల 13 యాజకుడు వానిని చూడవలెను; ఆ కుష్ఠము వాని దేహమంతటను వ్యాపించిన యెడల ఆ పొడగలవాడు పవిత్రుడని నిర్ణయింపవలెను. వాని ఒళ్లంతయు తెల్లబారెను; వాడు పవిత్రుడు14. అయితే వాని యొంట పచ్చిమాంసము కనబడు దినమున వాడు అపవిత్రుడు 15 యాజకుడు ఆ పచ్చిమాంసమును చూచి వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను. ఆ పచ్చిమాంసము అపవిత్రమే; అది కుష్ఠము. 16 అయితే ఆ పచ్చిమాంసము ఆరి తెల్లబారిన యెడలవాడు యాజకుని యొద్దకు రావలెను; 17 యాజకుడు వాని చూడగా ఆ పొడ తెల్లబారినయెడల యాజకుడు ఆ పొడ పవిత్రమని నిర్ణయింపవలెను; వాడు పవిత్రుడు.

**Leviticus 13**: ***Directions to the priest to judge concerning leprosy.*** 13:1 And the LORD spake unto Moses and Aaron, saying, 13:2 When a man shall have in the skin of his flesh a rising, a scab, or a bright spot, and it be in the skin of his flesh *like* the plague of leprosy; then he shall be brought unto Aaron the priest, or unto one of his sons the priests: 13:3 And the priest shall look on the plague in the skin of the flesh: and *when* the hair in the plague is turned white, and the plague in sight *be* deeper than the skin of his flesh, it *is* a plague of leprosy: and the priest shall look on him, and pronounce him unclean. 13:4 If the bright spot *be* white in the skin of his flesh, and in sight *be* not deeper than the skin, and the hair thereof be not turned white; then the priest shall shut up *him that hath* the plague seven days: 13:5 And the priest shall look on him the seventh day: and, behold, *if* the plague in his sight be at a stay, *and* the plague spread not in the skin; then the priest shall shut him up seven days more: 13:6 And the priest shall look on him again the seventh day: and, behold, *if* the plague *be* somewhat dark, *and* the plague spread not in the skin, the priest shall pronounce him clean: it *is but* a scab: and he shall wash his clothes, and be clean. 13:7 But if the scab spread much abroad in the skin, after that he hath been seen of the priest for his cleansing, he shall be seen of the priest again: 13:8 And *if* the priest see that, behold, the scab spreadeth in the skin, then the priest shall pronounce him unclean: it *is* a leprosy. 13:9 When the plague of leprosy is in a man, then he shall be brought unto the priest; 13:10 And the priest shall see *him:* and, behold, *if* the rising *be* white in the skin, and it have turned the hair white, and *there be* quick raw flesh in the rising; 13:11 It *is* an old leprosy in the skin of his flesh, and the priest shall pronounce him unclean, and shall not shut him up: for he *is* unclean. 13:12 And if a leprosy break out abroad in the skin, and the leprosy cover all the skin of *him that hath* the plague from his head even to his foot, wheresoever the priest looketh; 13:13 Then the priest shall consider: and, behold, *if* the leprosy have covered all his flesh, he shall pronounce *him* clean *that hath* the plague: it is all turned white: he *is* clean. 13:14 But when raw flesh appeareth in him, he shall be unclean. 13:15 And the priest shall see the raw flesh, and pronounce him to be unclean: *for* the raw flesh *is* unclean: it *is* a leprosy. 13:16 Or if the raw flesh turn again, and be changed unto white, he shall come unto the priest; 13:17 And the priest shall see him: and, behold, *if* the plague be turned into white; then the priest shall pronounce *him* clean *that hath* the plague: he *is* clean.

## అది కుష్ఠము అని యాజకుడు నిర్ణయింపవలెను

18 ఒకని దేహచర్మమందు పుండు పుట్టి మానిన తరువాత ఆ పుండుండినచోటను 19 తెల్లని వాపైనను తెలుపుతో కూడిన యెరుపు రంగుగల పొడగాని నిగనిలాడు తెల్లని పొడగాని పుట్టిన యెడల, యాజకునికి దాని కనుపరచవలెను. 20 యాజకుడు దాని చూచినప్పుడు అతని చూపునకు అది చర్మముకంటె పల్లముగా కనబడిన యెడలను, దాని వెండ్రుకలు తెల్లబారి యుండినయెడలను, యాజకుడు వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను; అది ఆ పుంటివలన పుట్టిన కుష్ఠ పొడ. 21 యాజకుడు దాని చూచినప్పుడు దానిలో తెల్లని వెండ్రుకలు లేకపోయిన యెడలను, అది చర్మము కంటె పల్లముకాక కొంచెము నయముగా కనబడినయెడలను, యాజకుడు ఏడు దినములు వానిని ప్రత్యేకముగా ఉంచవలెను. 22 అది చర్మమందు విస్తారముగా వ్యాపించిన యెడల యాజకుడు వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను; అది కుష్ఠ పొడ. 23 నిగనిగలాడు పొడ వ్యాపింపక అట్లే ఉండిన యెడల అది దద్దురు; యాజకుడు వాడు పవిత్రుడని నిర్ణయింపవలెను. 24 దద్దురు కలిగిన దేహచర్మమందు ఆ వాత యెఱ్ఱగానేగాని తెల్లగానేగాని నిగనిగలాడు తెల్లని మచ్చగానేగాని

యుండినయెడల యాజకుడు దాని చూడవలెను. 25 నిగనిగలాడు ఆ మచ్చలోని వెండ్రుకలు తెల్లబారినయెడలను, అది చర్మముకంటె
పల్లముగా కనబడిన యెడలను, అది ఆ వాతవలన పుట్టిన కుష్ఠుపొడ; యాజకుడు వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను; అది కుష్ఠము.
26 యాజకుడు దాని చూచునప్పుడు అది నిగనిగలాడు మచ్చలో తెల్లని వెండ్రుకలు లేకయేగానిచర్మముకంటె పల్లముగా నుండకయేగాని
కొంత నయముగా కనబడినయెడల, యాజకుడు ఏడు దినములు వానిని కడగా ఉంచవలెను. 27 ఏడవనాడు యాజకుడు వాని చూచి
నప్పుడు అది చర్మమందు విస్తారముగా వ్యాపించినయెడల వాడు అపవిత్రుడని నిర్ణయింపవలెను. అది కుష్ఠమే. 28 అయితే నిగనిగలాడు
మచ్చ చర్మమందు వ్యాపింపక ఆ చోటనేయుండి కొంచెమునయముగా కనబడిన యెడల అది వాతపు వాపే;వాడు పవిత్రుడనియాజకుడు
నిర్ణయింపవలెను; అది వాతపు మంటయే. 29 పురుషునికైనను స్త్రీకైనను తలయందేమి గడ్డకందేమి పొడ పుట్టిన యెడల, యాజకుడు
ఆ పొడను చూడగా 30 అది చర్మము కంటె పల్లముగాను సన్నమైన పసుపుపచ్చ వెండ్రుకలు కలదిగాను కనబడిన యెడల, వాడు
అపవిత్రుడని యాజకుడు నిర్ణయింపవలెను; అది బొబ్బ, తలమీద నేమి గడ్డముమీదనేమి పుట్టిన కుష్ఠము. 31 యాజకుడు ఆ
బొబ్బయిన పొడను చూచినప్పుడు అది చర్మముకంటె పల్లముకాని యెడలను, దానిలో నల్లవెండ్రుకలు లేనియెడలను, యాజకుడు ఆ
బొబ్బయిన పొడగలవానిని ఏడు దినములు ప్రత్యేకముగా ఉంచవలెను. 32 ఏడవనాడు యాజకుడు ఆ పొడను చూడవలెను. ఆ
బొబ్బ వ్యాపింపక యుండిన యెడలను, దానిలో పసుపు పచ్చ వెండ్రుకలు లేనియెడలను, చర్మముకంటె పల్లముకాని యెడలను,
33 వాడు క్షౌరము చేసికొనవలెను గాని ఆ బొబ్బ క్షౌరము చేయకూడదు. యాజకుడు బొబ్బగల వానిని మరి యేడు దినములు ప్రత్యేక
ముగా ఉంచవలెను. 34 ఏడవనాడు యాజకుడు ఆ బొబ్బను చూడగా అది చర్మమందు బొబ్బ వ్యాపింపక చర్మము కంటె పల్లముకాక
యుండినయెడల, యాజకుడు వాడు పవిత్రుడని నిర్ణయింపవలెను. వాడు తన బట్టలు ఉదుకుకొని పవిత్రుడగును. 35 వాడు పవిత్రుడని
నిర్ణయించిన తరువాత బొబ్బ విస్తారముగా వ్యాపించిన యెడల 36 యాజకుడు వాని చూడవలెను. అప్పుడు ఆమాద వ్యాపించియుండిన
యెడల యాజకుడు పసుపుపచ్చ వెండ్రుకలను వెదకనక్కరలలేదు; వాడు అపవిత్రుడు .37 అయితే నిలిచిన ఆ మాదలో నల్లవెండ్రుకలు
పుట్టిన యెడల ఆ మాద బాగుపడెను; వాడు పవిత్రుడు; యాజకుడు వాడు పవిత్రుడని నిర్ణయింపవలెను. 38 మరియు పురుషుని దేహ
చర్మమందేమి స్త్రీ దేహపు చర్మమందేమి నిగనిగలాడు మచ్చలు, అనగా నిగనిగలాడు తెల్లని మచ్చలు పుట్టిన యెడల 39 యాజకుడు
వానిని చూడవలెను; వారి దేహచర్మమందు నిగనిగలాడు మచ్చలు వాడియుండిన యెడల అది చర్మమందు పుట్టినయొక పొక్కు; వాడు
పవిత్రుడు. 40 తలవెండ్రుకల రాలినవాడు బట్ట తలవాడు; అయినను వాడు పవిత్రుడు. 41 ముఖమువైపున తలవెండ్రుకలు రాలినవాడు
బట్ట నొసటివాడు; వాడు పవిత్రుడు. 42 అయినను బట్ట తలయందేగాని బట్ట నొసటియందేగాని యెఱ్ఱగానుండు తెల్లని పొడ పుట్టిన
యెడల, అది వాని బట్టతలయందైనను బట నొసటియందైనను పుట్టిన కుష్ఠము 43 యాజకుడు వానిని చూడవలెను. కుష్ఠము దేహచర్మ
మందు కనబడునట్లు ఆ పొడ వాపు చూపునకు వాని బట్ట తలయందైనను వాని బట్ట నొసటియందైనను ఎఱ్ఱగా నుండు తెల్లని పొడయైన
యెడల44 వాడు కుష్ఠరోగి, వాడు అపవిత్రుడు; యాజకుడు వాడు బొత్తిగా అపవిత్రుడని నిర్ణయింపవలెను; వాని కుష్ఠము వాని తలలో
నున్నది. 45 ఆ పొడగల కుష్ఠరోగి వస్త్రములను చింపివేయవలెను; వాడు తల విరియబోసికొనవలెను; వాడు తన పై పెదవిని కప్పుకొని
– అపవిత్రుడను అపవిత్రుడను అని బిగ్గరగా పలుకవలెను. 46 ఆ పొడ వానికి కలిగిన దినములన్నియు వాడు అపవిత్రుడై యుండును;
వాడు అపవిత్రుడు గనుక ప్రత్యేకముగానే నివసింపవలెను; వాని నివాసము పాళెమునకు వెలుపల ఉండవలెను.

***Further directions.*** 13:18 The flesh also, in which, *even* in the skin thereof, was a boil, and is healed, 13:19 And in the place of the boil there be a white rising, or a bright spot, white, and somewhat reddish, and it be shewed to the priest; 13:20 And if, when the priest seeth it, behold, it *be* in sight lower than the skin, and the hair thereof be turned white; the priest shall pronounce him unclean: it *is* a plague of leprosy broken out of the boil. 13:21 But if the priest look on it, and, behold, *there be* no white hairs therein, and *if* it *be* not lower than the skin, but *be* somewhat dark; then the priest shall shut him up seven days: 13:22 And if it spread much abroad in the skin, then the priest shall pronounce him unclean: it *is* a plague. 13:23 But if the bright spot stay in his place, *and* spread not, it *is* a burning boil; and the priest shall pronounce him clean. 13:24 Or if there be *any* flesh, in the skin whereof *there is* a hot burning, and the quick *flesh* that burneth have a white bright spot, somewhat reddish, or white; 13:25 Then the priest shall look upon it: and, behold, *if* the hair in the bright spot be turned white, and it *be in* sight deeper than the skin; it *is* a leprosy broken out of the burning: wherefore the priest shall pronounce him unclean: it *is* the plague of leprosy. 13:26 But if the priest look on it, and, behold, *there be* no white hair in the bright spot, and it *be* no lower than the *other* skin, but *be* somewhat dark; then the priest shall shut him up seven days: 13:27 And the priest shall look upon him the seventh day: *and* if it be spread much abroad in the skin, then the priest shall pronounce him unclean: it *is* the plague of leprosy. 13:28 And if the bright spot stay in his place, *and* spread not in the skin, but it *be* somewhat dark; it *is* a rising of the burning, and the priest shall pronounce him clean: for it *is* an inflammation of the burning. 13:29 If a man or woman have a plague upon the head or the beard; 13:30 Then the priest shall see the plague: and, behold, if it *be* in sight deeper than the skin; *and there be* in it a yellow thin hair; then the priest shall pronounce him unclean: it *is* a dry scall, *even* a leprosy upon the head or beard. 13:31 And if the priest look on the plague of the scall, and, behold, it *be* not in sight deeper than the skin, and *that there is* no black hair in it; then the priest shall shut up *him that hath* the plague of the scall seven days: 13:32 And in the seventh day the priest shall look on the plague: and, behold, *if* the scall spread not, and there be in it no yellow hair, and the scall *be* not in sight deeper than the skin;

13:33 He shall be shaven, but the scall shall he not shave; and the priest shall shut up *him that hath* the scall seven days more:
13:34 And in the seventh day the priest shall look on the scall: and, behold, *if* the scall be not spread in the skin, nor *be* in sight
deeper than the skin; then the priest shall pronounce him clean: and he shall wash his clothes, and be clean. 13:35 But if the scall
spread much in the skin after his cleansing; 13:36 Then the priest shall look on him: and, behold, if the scall be spread in the skin,
the priest shall not seek for yellow hair; he *is* unclean. 13:37 But if the scall be in his sight at a stay, and *that* there is black hair
grown up therein; the scall is healed, he *is* clean: and the priest shall pronounce him clean. 13:38 If a man also or a woman have
in the skin of their flesh bright spots, *even* white bright spots; 13:39 Then the priest shall look: and, behold, *if* the bright spots in
the skin of their flesh *be* darkish white; it *is* a freckled spot *that* groweth in the skin; he *is* clean. 13:40 And the man whose hair is
fallen off his head, he *is* bald; *yet is* he clean. 13:41 And he that hath his hair fallen off from the part of his head toward his face,
he *is* forehead bald: *yet is* he clean. 13:42 And if there be in the bald head, or bald forehead, a white reddish sore; it *is* a leprosy
sprung up in his bald head, or his bald forehead. 13:43 Then the priest shall look upon it: and, behold, *if* the rising of the sore *be*
white reddish in his bald head, or in his bald forehead, as the leprosy appeareth in the skin of the flesh; 13:44 He is a leprous
man, he *is* unclean: the priest shall pronounce him utterly unclean; his plague *is* in his head. 13:45 And the leper in whom the
plague *is,* his clothes shall be rent, and his head bare, and he shall put a covering upon his upper lip, and shall cry, Unclean,
unclean. 13:46 All the days wherein the plague *shall be* in him he shall be defiled; he *is* unclean: he shall dwell alone; without the
camp *shall* his habitation *be.*

## కుష్ఠుపొడ వస్త్రమందు కనబడునప్పుడు

47 మరియు కుష్ఠుపొడ వస్త్రమందు కనబడునప్పుడు అది గొఱ్ఱెవెండ్రుకల బట్టయందేమి నారబట్టయందేమి 48 నారతోనే
గాని వెండ్రుకలతోనేగాని నేసిన పడుగునందేమి పేకయందేమి తోలునందేమి తోలుతో చేయబడు ఏయొక వస్తువునందేమి పుట్టి
49 ఆ పొడ ఆ బట్టయందేమి ఆ తోలునందేమి ఆ పేకయందేమి తోలుతో చేయబడిన వస్తువునందేమి పచ్చదాళుగానేగాని యెఱదాళు
గానేగాని కనబడినయెడల, అది కుష్ఠుపొడ; యాజకునికి దాని కనుపరచవలెను. 50యాజకుడు ఆ పొడను చూచి పొడగల వాటిని ఏడు
దినములు ప్రత్యేకముగా ఉంచవలెను. 51 ఏడవనాడు అతడు ఆ పొడను చూడవలెను. అప్పుడు ఆ వస్త్రమందు, అనగా పడుగునందే
గాని పేకయందేగాని తోలునందేగాని తోలుతో చేసిన వస్తువునందేగాని ఆ పొడ వ్యాపించిన యెడల ఆ కొరుకుడు కుష్ఠము; అది అపవి
త్రము. 52 కావున అతడు ఆ పొడ దేనిలో ఉన్నదో ఆ వస్త్రమును నారతో నేమి వెండ్రుకలతోనేమి చేసిన పడుగును పేకను తోలుతోచేసిన
ప్రతి వస్తువును అగ్నితో కాల్చివేయవలెను; అది కొరుకుడు కుష్ఠము; అగ్నితో దాని కాల్చివేయవలెను. 53 అయితే యాజకుడు చూచి
నప్పుడు ఆ పొడ ఆ వస్త్రమందు, అనగా పడుగునందేమి పేకయందేమి తోలుతో చేసిన మరిదేనియందేమి వ్యాపింపకపోయినయెడల
54 యాజకుడు ఆ పొడగలదానిని ఉందుకనాజ్ఞాపించి మరి ఏడు దినములు దానిని విడిగా ఉంచవలెను. 55 ఆ పొడగలదానిని ఉదికిన
తరువాత యాజకుడు దానిని చూడవలెను ఆ పొడ మారకపోయినను వ్యాపింపకపోయినను అది అపవిత్రము. అగ్నితో దానిని కాల్చి
వేయవలెను. అదిలోవైపుగాని పైవైపునగాని పుట్టినను కొరుకుడు కుష్ఠముగా ఉండును. 56 యాజకుడు దానిని చూచినప్పుడు వస్త్రము
ఉదికిన తరువాత ఆ పొడ వాడియుండిన యెడల, అది ఆ వస్త్రములో ఉండినను తోలులో ఉండినను పడుగులో ఉండినను పేకలో
ఉండినను యాజకుడు వాటిని చింపివేయవలెను. 57 అటు తరువాత అది ఆ వస్త్రమందేగాని పడుగునందేగాని పేకయందేగాని
తోలుతో చేసిన దేనియందేగాని కనబడినయెడల అది కొరుకుడు కుష్ఠము. ఆ పొడ దేనిలో నున్నదో దానిని అగ్నితో కాల్చివేయవలెను.
58 ఏ వస్త్రమునేగాని పడుగునేగాని పేకనేగాని తోలుతో చేసిన దేనినేగాని ఉదికొనినతరువాత ఆ పొడ వదిలిన యెడల, రెండవమారు
దానిని ఉదుకవలెను; అప్పుడు అది పవిత్రమగును. 59 బొచ్చు బట్టయందేగాని నారబట్టయందేగాని పడుగునందేగాని పేకయందేగాని
తోలు వస్తువులయందేగాని యుండు కుష్ఠ పొడను గూర్చి అది పవిత్రమని అపవిత్రమని నీవు నిర్ణయింపవలసిన విధి యిదే.

***The leprosy in garments.*** 13:47 The garment also that the plague of leprosy is in, *whether it be* a woollen garment, or a
linen garment; 13:48 Whether *it be* in the warp, or woof; of linen, or of woollen; whether in a skin, or in any thing made of skin;
13:49 And if the plague be greenish or reddish in the garment, or in the skin, either in the warp, or in the woof, or in any thing of
skin; it *is* a plague of leprosy, and shall be shewed unto the priest: 13:50 And the priest shall look upon the plague, and shut up *it
that hath* the plague seven days: 13:51 And he shall look on the plague on the seventh day: if the plague be spread in the garment,
either in the warp, or in the woof, or in a skin, *or* in any work that is made of skin; the plague *is* a fretting leprosy; it *is* unclean.
13:52 He shall therefore burn that garment, whether warp or woof, in woollen or in linen, or any thing of skin, wherein the plague
is: for it *is* a fretting leprosy; it shall be burnt in the fire. 13:53 And if the priest shall look, and, behold, the plague be not spread
in the garment, either in the warp, or in the woof, or in any thing of skin; 13:54 Then the priest shall command that they wash *the
thing* wherein the plague *is,* and he shall shut it up seven days more: 13:55 And the priest shall look on the plague, after that it is
washed: and, behold, *if* the plague have not changed his colour, and the plague be not spread; it *is* unclean; thou shalt burn it in
the fire; it *is* fret inward, *whether* it *be* bare within or without. 13:56 And if the priest look, and, behold, the plague *be* somewhat
dark after the washing of it; then he shall rend it out of the garment, or out of the skin, or out of the warp, or out of the woof:
13:57 And if it appear still in the garment, either in the warp, or in the woof, or in any thing of skin; it *is* a spreading *plague:* thou
shalt burn that wherein the plague *is* with fire. 13:58 And the garment, either warp, or woof, or whatsoever thing of skin *it be,*
which thou shalt wash, if the plague be departed from them, then it shall be washed the second time, and shall be clean. 13:59

This *is* the law of the plague of leprosy in a garment of woollen or linen, either in the warp, or woof, or any thing of skins, to pronounce it clean, or to pronounce it unclean.

# లేవీయ కాండము 14వ అధ్యాయము

## కుష్ఠమును గూర్చిన విధి

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 కుష్ఠరోగి పవిత్రుడని నిర్ణయించిన దినమున వానిగూర్చిన విధి యేదనగా, యాజకుని యొద్దకు వానిని తీసికొని రావలెను. 3 యాజకుడు పాళెము వెలుపలికి పోవలెను. యాజకుడు వానిని చూచినప్పుడు కుష్ఠ పొడ బాగుపడి కుష్ఠరోగిని విడిచిన యెడల 4 యాజకుడు పవిత్రత పొందగోరువాని కొరకు సజీవమైన రెండు పవిత్ర పక్షులను దేవ దారు కఱ్ఱను రక్తవర్ణముగల నూలును హిస్సోపును తెమ్మని ఆజ్ఞాపింపవలెను. 5 అప్పుడు యాజకుడు పారు నీటిపైని మంటిపాత్రలో ఆ పక్షులలో ఒకదానిని చంపనాజ్ఞాపించి 6 సజీవమైన పక్షిని ఆ దేవదారు కఱ్ఱను రక్తవర్ణముగల నూలును హిస్సోపును తీసికొని పారు నీటిపైని చంపిన పక్షిరక్తములో వాటని సజీవమైన పక్షిని ముంచి 7 కుష్ఠ విషయములో పవిత్రత పొందగోరు వాని మీద ఏడుమారులు ప్రోక్షించి వాడు పవిత్రుడని నిర్ణయించి సజీవమైన పక్షి ఎగిరిపోవునట్లు దానిని వదిలివేయవలెను. 8 అప్పుడు పవిత్రత పొందగోరువాడు తన బట్టలు ఉదుకుకొని తన రోమమంతటిని క్షౌరము చేసికొని నీళ్లతో స్నానముచేసి పవిత్రుడగును. తరువాతవాడు పాళెములోనికి వచ్చి తన గుడారము వెలుపల ఏడు దినములు నివసింపవలెను. 9ఏడవనాడు తన రోమమంతటిని తన తలను తన గడ్డమును తన కనుబొమ లను క్షౌరము చేసికొనవలెను. తన రోమమంతటిని క్షౌరము చేసికొని బట్టలు ఉదుకుకొని యొడలు నీళ్లతో కడుగుకొని పవిత్రుడగును.

**Leviticus 14:** ***Of declaring the leper to be clean.*** 14:1 And the LORD spake unto Moses, saying, 14:2 This shall be the law of the leper in the day of his cleansing: He shall be brought unto the priest: 14:3 And the priest shall go forth out of the camp; and the priest shall look, and, behold, *if* the plague of leprosy be healed in the leper; 14:4 Then shall the priest command to take for him that is to be cleansed two birds alive *and* clean, and cedar wood, and scarlet, and hyssop: 14:5 And the priest shall command that one of the birds be killed in an earthen vessel over running water: 14:6 As for the living bird, he shall take it, and the cedar wood, and the scarlet, and the hyssop, and shall dip them and the living bird in the blood of the bird *that was* killed over the running water: 14:7 And he shall sprinkle upon him that is to be cleansed from the leprosy seven times, and shall pronounce him clean, and shall let the living bird loose into the open field. 14:8 And he that is to be cleansed shall wash his clothes, and shave off all his hair, and wash himself in water, that he may be clean: and after that he shall come into the camp, and shall tarry abroad out of his tent seven days. 14:9 But it shall be on the seventh day, that he shall shave all his hair off his head and his beard and his eyebrows, even all his hair he shall shave off: and he shall wash his clothes, also he shall wash his flesh in water, and he shall be clean.

## పవిత్రత పొందగోరువాని అపరాధ పరిహారార్థబలి

10 ఎనిమిదవ నాడు వాడు నిర్దోషమైన రెండు మగ గొఱ్ఱెపిల్లలను నిర్దోషమైన యేడాది ఆడు గొఱ్ఱెపిల్లను నైవేద్యమునకై నూనె కలిసిన మూడు పదియవ వంతుల గోధుమపిండిని ఒక అర్ధసేరు నూనెను తీసికొని రావలెను. 11 పవిత్ర పరచు యాజకుడు పవిత్రత పొందగోరు మనుష్యుని వాటితో ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమున యెహోవా సన్నిధికి తీసికొని రావలెను. 12అప్పుడు యాజకుడు ఒక మగగొఱ్ఱెపిల్లను అర్ధసేరు నూనెను తీసికొని అపరాధ పరిహారార్థబలిగా వాటిని దగ్గరకు తెచ్చి అల్లాడింపవలెను. 13అతడుపాపపరి హారార్థబలి పశువును దహన బలిపశువును వధించు పరిశుద్ధస్థలములో ఆ గొఱ్ఱెపిల్లను వధింపవలెను. పాప పరిహారార్థమైనదానివలె అపరాధపరిహారార్థమైనదియు యాజకుని దగును; అది అతి పరిశుద్ధము. 14అప్పుడు యాజకుడు అపరాధపరిహారార్థమైనదాని రక్తములో కొంచెము తీసి పవిత్రత పొందగోరువాని కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి బొటన వ్రేలిమీదను, దానిని చమరవలెను. 15 మరియు యాజకుడు అర్ధసేరు నూనెలో కొంచెము తీసి తన యెడమ అరచేతిలో పోసికొనవలెను. 16 అప్పుడు యాజకుడు తన యెడమ అరచేతిలో నున్న నూనెలో తన కుడిచేతి వ్రేలు ముంచి యెహోవా సన్నిధిని ఏడుమారులు తన వ్రేలితో ఆ నూనెలో కొంచెము ప్రోక్షింపవలెను. 17 యాజకుడు తన అరచేతిలోనున్న కొదువనూనెలో కొంచెము తీసికొని పవిత్రత పొందగోరు వాని కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి బొటనవ్రేలిమీదను ఉన్న అపరాధపరిహారార్థ బలిపశువు యొక్క రక్తము మీద చమరవలెను. 18 అప్పుడు యాజకుడు తన అరచేతిలోనున్న కొదువ నూనెను పవిత్రత పొందగోరువాని తల మీద చమరవలెను. అట్లు యాజకుడు యెహోవా సన్నిధి వాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను. 19 అప్పుడు యాజకుడు పాప పరిహారార్థబలి అర్పించి అపవిత్రత పోగొట్టుకొని పవిత్రత పొందగోరువాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేసిన తరువాత వాడు దహనబలి పశువును వధింపవలెను. 20 యాజకుడు దహనబలి ద్రవ్యమును నైవేద్యమును బలిపీఠముమీద అర్పింపవలెను. అట్లు యాజకుడు

వాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయగా వాడు పవిత్రుడగును. 21 వాడు బీదవాడై పైచెప్పినదంతయు తేజాలని యెడల తన నిమిత్తము
ప్రాయశ్చిత్తము కలుగుటకై వాడు అల్లాడించుటకు అపరాధ పరిహారార్థబలిగా ఒక గొఱ్ఱెపిల్లను నైవేద్యముగా తూములో పదియవవంతు
నూనెతో కలిసిన గోధుమపిండిని ఒక అర్ధసేరు నూనెను 22 వారికి దొరకగల రెండు తెల్లగువ్వలనేగాని రెండు పావురపు పిల్లలనేగాని,
అనగా పాపపరిహారార్థబలిగా ఒకదానిని దహనబలిగా ఒక దానిని తీసికొని రావలెను. 23 వాడు పవిత్రత పొంది ఎనిమిదవనాడు
యెహోవా సన్నిధికి ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునకు యాజకుని యొద్దకు వాటిని తీసికొనిరావలెను. 24 యాజకుడు అపరాధ
పరిహారార్థబలియగు గొఱ్ఱెపిల్లను అర్ధసేరు నూనెను తీసికొని అల్లాడించు అర్పణముగా యెహోవా సన్నిధిని వాటిని అల్లాడింపవలెను.
25 అప్పుడతడు అపరాధపరిహారార్థబలియగు గొఱ్ఱెపిల్లను వధింపవలెను. యాజకుడు ఆ అపరాధ పరిహారార్థబలిపశువు యొక్క రక్త
ములో కొంచెము తీసికొని, పవిత్రత పొందగోరువాని కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి బొటన
వ్రేలిమీదను దానిని చమరవలెను. 26 మరియు యాజకుడు ఆ నూనెలో కొంచెము తన యెడమ అరచేతిలో పోసికొని 27 తన యెడమ
చేతిలో నున్న ఆ నూనెలో కొంచెము తన కుడివ్రేలితో యెహోవా సన్నిధిని ఏడుమారులు ప్రోక్షింపవలెను. 28 మరియు యాజకుడు తన
అరచేతిలోనున్న నూనెలో కొంచెము పవిత్రత పొందగోరువాని కుడిచెవి కొనమీదను, వాని కుడిచేతి బొటనవ్రేలిమీదను, వాని కుడికాలి
బొటనవ్రేలిమీదను ఆ అపరాధ పరిహారార్థ బలిపశువుయొక్క రక్తమున్నచోటను వేయవలెను. 29 యాజకుని అరచేతిలో నున్న కొదువ
నూనెను అతడు పవిత్రత పొందగోరువానికి యెహోవా సన్నిధిని ప్రాయశ్చిత్తము కలుగజేయుటకు వాని తలమీద పోయవలెను.
30 అప్పుడు వానికి దొరకగల ఆ తెల్లగువ్వలలోనేగాని పావురపు పిల్లలోనేగాని ఒకదాని నర్పింపవలెను. 31 తన నైవేద్యముగాక వాటిలో
తనకు దొరకగల పాపపరిహారార్థబలిగా ఒకదానిని దహనబలిగా ఒకదానిని అర్పింపవలెను. అట్లు యాజకుడు పవిత్రత పొందగోరువాని
నిమిత్తము యెహోవా సన్నిధిని ప్రాయశ్చిత్తము చేయవలెను. 32 కుష్ఠ పొడ కలిగినవాడు పవిత్రత పొందతగినవాటిని సంపాదింపలేని
యెడల వాని విషయమైన విధి యిదే. 33 మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను 34– నేను స్వాస్థ్యముగా
మీకిచ్చుచున్న దేశమునకు మీరు వచ్చిన తరువాత, మీ స్వాస్థ్యమైన దేశములోని యే యింటనైనను నేను కుష్ఠపొడ కలుగుజేసిన
యెడల 35 ఆ యింటి యజమానుడు యాజకుని యొద్దకు వచ్చి – నా యింటిలో కుష్ఠుపొడవంటిది నాకు కనబడెనని అతనికి తెలియ
చెప్పవలెను. 36 అప్పుడు ఆ యింటనున్నది యావత్తును అపవిత్రము కాకుండునట్లు, యాజకుడు ఆ కుష్ఠుపొడను చూచుటకు రాక
మునుపు అతడు ఆ యిల్లు వట్టిదిగా చేయనాజ్ఞాపింపవలెను. ఆ తరువాత యాజకుడు ఆ యిల్లు చూచుటకై లోపలికి వెళ్లవలెను.
37 అతడు పొడచూచినప్పుడు ఆ పొడ యింటి గోడలయందు పచ్చదాళుగానైనను ఎఱ్ఱదాళుగానైనను ఉండు పల్లపు చారలు గలదై
గోడకంటె పల్లముగా ఉండిన యెడల 38 యాజకుడు ఆ యింటనుండి యింటివాకిటికి బయలువెళ్లి ఆ యిల్లు ఏడు దినములు మూసి
యుంచవలెను. 39 ఏడవనాడు యాజకుడు తిరిగి వచ్చి దానిని చూడవలెను. అప్పుడు ఆ పొడ యింటి గోడలయందు వ్యాపించినదైన
యెడల 40 యాజకుని సెలవు చొప్పున ఆ పొడగల రాళ్లను ఊడదీసి ఊరివెలుపలనున్న అపవిత్రస్థలమున పారవేయవలెను.
41 అప్పుడతడు ఆ యింటిలోపలను చుట్టు గోడలను గీయింపవలెను. వారు గీసిన పెల్లలను ఊరివెలుపలనున్న అపవిత్ర స్థలమున
పారబోసి 42 వేరురాళ్లను తీసికొని ఆ రాళ్లకు ప్రతిగా చేర్చవలెను.అతడు వేరు అడుసును తెప్పించి ఆ యింటిగోడకు పూయింపవలెను.
43 అతడు ఆ రాళ్లను ఊడదీయించి యిల్లు గీయించి దానికి అడుసును పూయించిన తరువాత ఆ పొడ తిరిగి ఆ యింట బయలుపడిన
యెడల 44 యాజకుడు వచ్చి దాని చూడవలెను.అప్పుడు ఆ పొడ ఆ యింట వ్యాపించిన యెడల అది ఆయింటిలో కొరుకుడు కుష్ఠము;
అది అపవిత్రము. 45 కాబట్టి అతడు ఆ యింటిని దాని రాళ్లను కఱ్ఱలను సున్నమంతటిని పడగొట్టించి ఊరి వెలుపలనున్న అపవిత్ర
స్థలమునకు వాటిని మోయించి పారబోయింపవలెను. 46 మరియు ఆ యిల్లు పాడువిడిచిన దినములన్నియు దానిలో ప్రవేశించువాడు
సాయంకాలమువరకు అపవిత్రుడగును. 47 ఆ యింట పండుకొనువాడు తన బట్టలు ఉదుకుకొనవలెను. ఆ యింట భోజనము చేయు
వాడు తన బట్టలు ఉదుకుకొనవలెను.48 యాజకుడు వచ్చి లోపల ప్రవేశించి చూచునప్పుడు ఆ యింటికి అడుసు వేసిన తరువాత ఆ
పొడ యింటిలో వ్యాపింపక పోయిన యెడల, పొడ బాగుపడెను గనుక ఆ యిల్లు పవిత్రమని యాజకుడు నిర్ణయింపవలెను. 49 ఆ
యింటి కొరకు పాపపరిహారార్థబలి అర్పించుటకు అతడు రెండు పక్షులను దేవదారు కఱ్ఱను రక్తవర్ణపు నూలును హిస్సోపును తీసికొని
50 పారు నీటిపైన మంటిపాత్రలో ఆ పక్షులలో ఒకదానిని వధించి 51 ఆ దేవదారు కఱ్ఱను హిస్సోపును రక్తవర్ణపు నూలును సజీవమైన
పక్షిని తీసికొని వధింపబడిన పక్షి రక్తములోను పారు నీటిలో వాటని ముంచి ఆ యింటిమీద ఏడు మారులు ప్రోక్షింపవలెను. 52 అట్లు
ఆ పక్షి రక్తముతోను ఆ పారు నీటితోను సజీవమైన పక్షితోను దేవదారు కఱ్ఱతోను హిస్సోపుతోను రక్తవర్ణపు నూలుతోను ఆ యింటి
విషయములో పాపపరిహారార్థబలి అర్పింపవలెను. 53 అప్పుడు సజీవమైన పక్షిని ఊరివెలుపల నెగర విడువవలెను. అట్లు అతడు ఆ
యింటికి ప్రాయశ్చిత్తము చేయగా అది పవిత్రమగును. 54 ప్రతివిధమైన కుష్ఠపొడను గూర్చియు, బొబ్బను గూర్చియు55 వస్త్ర కుష్ఠమును
గూర్చియు, వస్త్రమునకైననుఇంటికైనను కలుగు కుష్ఠమును గూర్చియు,56 వాపును గూర్చియు, పక్కునుగూర్చియు, నిగనిగలాడు మచ్చను
గూర్చియు, 57 ఒకడు ఎప్పుడు అపవిత్రుడగునో, యెప్పుడు పవిత్రుడగునో తెలియజేయుటకు ఇది కుష్ఠమును గూర్చిన విధి.

***The sacrifices to be offered by him.*** 14:10 And on the eighth day he shall take two he lambs without blemish, and one ewe lamb of the first year without blemish, and three tenth deals of fine flour *for* a meat offering, mingled with oil, and one log of oil. 14:11 And the priest that maketh *him* clean shall present the man that is to be made clean, and those things, before the LORD, *at* the door of the tabernacle of the congregation: 14:12 And the priest shall take one he lamb, and offer him for a trespass offering, and the log of oil, and wave them *for* a wave offering before the LORD: 14:13 And he shall slay the lamb in the place where he shall kill the sin offering and the burnt offering, in the holy place: for as the sin offering *is* the priest's, *so is* the trespass offering: it *is* most holy: 14:14 And the priest shall take *some* of the blood of the trespass offering, and the priest shall put *it* upon the tip of the right ear of him that is to be cleansed, and upon the thumb of his right hand, and upon the great toe of his right foot: 14:15 And the priest shall take *some* of the log of oil, and pour *it* into the palm of his own left hand: 14:16 And the priest shall dip his right finger in the oil that *is* in his left hand, and shall sprinkle of the oil with his finger seven times before the LORD: 14:17 And of the rest of the oil that *is* in his hand shall the priest put upon the tip of the right ear of him that is to be cleansed, and upon the thumb of his right hand, and upon the great toe of his right foot, upon the blood of the trespass offering: 14:18 And the remnant of the oil that *is* in the priest's hand he shall pour upon the head of him that is to be cleansed: and the priest shall make an atonement for him before the LORD. 14:19 And the priest shall offer the sin offering, and make an atonement for him that is to be cleansed from his uncleanness; and afterward he shall kill the burnt offering: 14:20 And the priest shall offer the burnt offering and the meat offering upon the altar: and the priest shall make an atonement for him, and he shall be clean. 14:21 And if he *be* poor, and cannot get so much; then he shall take one lamb *for* a trespass offering to be waved, to make an atonement for him, and one tenth deal of fine flour mingled with oil for a meat offering, and a log of oil; 14:22 And two turtledoves, or two young pigeons, such as he is able to get; and the one shall be a sin offering, and the other a burnt offering. 14:23 And he shall bring them on the eighth day for his cleansing unto the priest, unto the door of the tabernacle of the congregation, before the LORD. 14:24 And the priest shall take the lamb of the trespass offering, and the log of oil, and the priest shall wave them *for* a wave offering before the LORD: 14:25 And he shall kill the lamb of the trespass offering, and the priest shall take *some* of the blood of the trespass offering, and put *it* upon the tip of the right ear of him that is to be cleansed, and upon the thumb of his right hand, and upon the great toe of his right foot: 14:26 And the priest shall pour of the oil into the palm of his own left hand: 14:27 And the priest shall sprinkle with his right finger *some* of the oil that *is* in his left hand seven times before the LORD: 14:28 And the priest shall put of the oil that *is* in his hand upon the tip of the right ear of him that is to be cleansed, and upon the thumb of his right hand, and upon the great toe of his right foot, upon the place of the blood of the trespass offering: 14:29 And the rest of the oil that *is* in the priest's hand he shall put upon the head of him that is to be cleansed, to make an atonement for him before the LORD. 14:30 And he shall offer the one of the turtledoves, or of the young pigeons, such as he can get; 14:31 *Even* such as he is able to get, the one *for* a sin offering, and the other *for* a burnt offering, with the meat offering: and the priest shall make an atonement for him that is to be cleansed before the LORD. 14:32 This *is* the law *of him* in whom *is* the plague of leprosy, whose hand is not able to get *that which pertaineth* to his cleansing. 14:33 And the LORD spake unto Moses and unto Aaron, saying, 14:34 When ye be come into the land of Canaan, which I give to you for a possession, and I put the plague of leprosy in a house of the land of your possession; 14:35 And he that owneth the house shall come and tell the priest, saying, It seemeth to me *there is* as it were a plague in the house: 14:36 Then the priest shall command that they empty the house, before the priest go *into it* to see the plague, that all that *is* in the house be not made unclean: and afterward the priest shall go in to see the house: 14:37 And he shall look on the plague, and, behold, *if* the plague *be* in the walls of the house with hollow strakes, greenish or reddish, which in sight *are* lower than the wall; 14:38 Then the priest shall go out of the house to the door of the house, and shut up the house seven days: 14:39 And the priest shall come again the seventh day, and shall look: and, behold, *if* the plague be spread in the walls of the house; 14:40 Then the priest shall command that they take away the stones in which the plague *is,* and they shall cast them into an unclean place without the city: 14:41 And he shall cause the house to be scraped within round about, and they shall pour out the dust that they scrape off without the city into an unclean place: 14:42 And they shall take other stones, and put *them* in the place of those stones; and he shall take other morter, and shall plaister the house. 14:43 And if the plague come again, and break out in the house, after that he hath taken away the stones, and after he hath scraped the house, and after it is plaistered; 14:44 Then the priest shall come and look, and, behold, *if* the plague be spread in the house, it *is* a fretting leprosy in the house: it is unclean. 14:45 And he shall break down the house, the stones of it, and the timber thereof, and all the morter of the house; and he shall carry *them* forth out of the city into an unclean place. 14:46 Moreover he that goeth into the house all the while that it is shut up shall be unclean until the even. 14:47 And he that lieth in the house shall wash his clothes; and he that eateth in the house shall wash his clothes. 14:48 And if the priest shall come in, and look *upon it,* and, behold, the plague hath not spread in the house, after the house was plaistered: then the priest shall pronounce the house clean, because the plague is healed. 14:49 And he shall take to cleanse the house two birds, and cedar wood, and scarlet, and hyssop: 14:50 And he shall kill the one of the birds in an earthen vessel over running water: 14:51 And he shall take the cedar wood, and the hyssop, and the scarlet, and the living bird, and dip them in the blood of the slain bird, and in the running water, and sprinkle the house seven times: 14:52 And he shall cleanse the house with the blood of the bird, and with the running water, and with the living bird, and with the cedar wood, and with the hyssop, and with the scarlet: 14:53 But he shall let go the living bird out of the city into the open fields, and make an atonement for the house: and it shall be clean. 14:54 This *is* the law for all manner of plague of leprosy, and scall, 14:55 And for the leprosy of a garment, and of a house, 14:56 And for a rising, and for a scab, and for a bright spot: 14:57 To teach when *it is* unclean, and when *it is* clean: this *is* the law of leprosy.

# లేవీయ కాండము 15వ అధ్యాయము

## స్రావముగల స్త్రీ పురుషులనుగూర్చి విధింపబడినది

1 మరియు యెహోవా మోషే అహరోనులకు ఈలాగు సెలవిచ్చెను 2 – మీరు ఇశ్రాయేలీయులతో ఇట్లనుడి – ఒకని
దేహమందు స్రావమున్న యెడల ఆ స్రావము వలన వాడు అపవిత్రుడగును. 3 వాని స్రావము కారినను కారకపోయినను ఆ దేహస్థితిని
బట్టివాడు అపవిత్రుడగును. ఆ స్రావముగలవాడు పండుకొను ప్రతి పరుపు అపవిత్రము; 4 వాడు కూర్చుండు ప్రతి వస్తువు అపవిత్రము.
5 వాని పరుపును ముట్టువాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలమువరకు అపవిత్రుడై యుండును. 6. అట్టి
వాడు దేనిమీద కూర్చుండునో దాని మీద కూర్చుండు వాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలము వరకు
అపవిత్రుడై యుండును. 7 స్రావముగలవాని దేహమును ముట్టువాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలము
వరకు అపవిత్రుడై యుండును. 8 స్రావముగల వాడు పవిత్రుని మీద ఉమ్మివేసిన యెడల వాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నాన
ముచేసి సాయంకాలము వరకు అపవిత్రుడై యుండును. 9 స్రావముగలవాడు కూర్చుండు ప్రతి పల్లము అపవిత్రము. 10 వాని క్రింద
పడిన యే వస్తువునైనను ముట్టు ప్రతివాడు సాయంకాలము వరకు అపవిత్రుడై యుండును. వాటిని మోయువాడు తన బట్టలు ఉదుకు
కొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలము వరకు అపవిత్రుడై యుండును. 11 స్రావముగలవాడు నీళ్లతో చేతులు కడుగుకొనకయే
ఎవని ముట్టునో వాడు తన బట్టలు ఉదుకుకొని స్నానముచేసి సాయంకాలము వరకు అపవిత్రుడై యుండును. 12 స్రావము గలవాడు
ముట్టుకొనిన మంటిపాత్రను పగులగొట్టవలెను, ప్రతి చెక్క పాత్రను నీళ్లతో కడుగవలెను. 13 స్రావముగలవాడు తన స్రావమునుండి
పవిత్రత పొందునప్పుడు, తన పవిత్రత విషయమై యేడు దినములు లెక్కించుకొని తన బట్టలు ఉదుకుకొని పారు నీటితో ఒడలును
కడుగుకొని పవిత్రుడగును. 14 ఎనిమిదవనాడు రెండు తెల్లగువ్వలనైనను రెండు పావురపు పిల్లలనైనను తీసికొని ప్రత్యక్షపు గుడారము
యొక్క ద్వారము నొద్దకు వచ్చి యెహోవా సన్నిధిని వాటిని యాజకుని కప్పగింపవలెను. 15 యాజకుడు వాటిలో ఒకదానిని పాప
పరిహారార్థబలిగాను ఒకదానిని దహనబలిగాను అర్పింపవలెను. అట్లు యాజకుడు వాని స్రావము విషయములో యెహోవా సన్నిధిని
వాని నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను. 16 ఒకనికి వీర్యస్ఖలనమైన యెడలవాడు సర్వాంగస్నానము చేసికొని సాయంకాలమువరకు
అపవిత్రుడై యుండును. 17 ఏ బట్టమీదను ఏ తోలుమీదను వీర్యస్ఖలనమగునో ఆ బట్టయు 18 వీర్యస్ఖలనమగునట్లు స్త్రీ పురుషులు
శయనించిన యెడల వారిద్దరు నీళ్లతో స్నానము చేసి సాయంకాలము వరకు అపవిత్రులై యుందురు. 19 స్త్రీ దేహమందుండు స్రావము
రక్తస్రావమైన యెడల ఆమె యేడు దినములు కడగా ఉండవలెను. ఆమెను ముట్టు వారందరు సాయంకాలము వరకు అపవిత్రులగుదురు.
20 ఆమె కడగా ఉన్నప్పుడు ఆమె దేనిమీద పండుకొనునో అది అపవిత్రమగును; ఆమె దేనిమీద కూర్చుండునో అది అపవిత్రమగును.
21 ఆమె పడకను ముట్టు ప్రతివాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలము వరకు అపవిత్రుడై యుండును.
22 ఆమె దేనిమీద కూర్చుండునో దాని ముట్టు ప్రతివాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలము వరకు అపవి
త్రుడైయుండను. 23 అది ఆమె పరుపుమీదనైనను ఆమె కూర్చుండిన దానిమీదనైనను ఉండిన యెడల దానిని ముట్టువాడు సాయంకా
లమువరకు అపవిత్రుడై యుండును. 24ఒకడు ఆమెతోశయనించుచుండగా ఆమె రజస్సు వానికి తగిలిన యెడల, వాడు ఏడు దినములు
అపవిత్రుడగును; వాడు పండుకొను ప్రతి మంచము అపవిత్రము. 25 ఒక స్త్రీ కడగా ఉండుకాలమునకు ముందుగా ఆమె రక్తస్రావము
ఇంక అనేకదినములు స్రవించినను ఆమెకడగానుండు కాలమైన తరువాత స్రవించినను, ఆమె అపవిత్రత ఆమె కడగానుండు దినముల
లోవలెనే ఆ స్రావదినములన్నియు ఉండును, ఆమె అపవిత్రురాలు. 26 ఆమె స్రావదినములన్నియు ఆమె పండుకొను ప్రతి మంచము
ఆమె కడగానున్నప్పటి మంచమువలె ఉండవలెను. ఆమె దేనిమీద కూర్చుండునో అది ఆమె కడగా ఉన్నప్పటి అపవిత్రతవలె అపవిత్ర
మగును. 27 వాటిని ముట్టు ప్రతివాడు అపవిత్రుడు. వాడు తన బట్టలు ఉదుకుకొని నీళ్లతో స్నానముచేసి సాయంకాలము వరకు అపవి
త్రుడై యుండును. 28 ఆమె ఆ స్రావము కుదిరి పవిత్రురాలైన యెడల ఆమె ఏడు దినములు లెక్కించుకొని అవి తీరిన తరువాత
పవిత్రురాలగును. 29 ఎనిమిదవనాడుఆమె రెండు తెల్లగువ్వలనైనను రెండు పావురపు పిల్లలనైను ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వార
మునకు యాజకునియొద్దకు తేవలెను. 30 యాజకుడు ఒకదానిని పాపపరిహారార్థబలిగాను ఒకదానిని దహనబలిగాను అర్పింపవలెను.
అట్లు యాజకుడు ఆమె స్రావవిషయమై యెహోవా సన్నిధిని ఆమె నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయవలెను. 31 ఇశ్రాయేలీయులు తమ
మధ్యనుండు నా నివాస స్థలమును అపవిత్రపరచునప్పుడు వారు తమ అపవిత్రత వలన చావకుండునట్లు వారికి అపవిత్రత కలుగ
కుండ మీరు వారిని కాపాడవలెను. 32 స్రావముగలవాని గూర్చియు, వీర్యస్ఖలనమువలని అపవిత్రత గలవానిగూర్చియు, కడగానున్న
బలహీనురాలిని గూర్చియు, స్రావముగల స్త్రీ పురుషులనుగూర్చియు అపవిత్రురాలతో శయనించువానిగూర్చియు విధింపబడినది ఇదే.

**Leviticus 15** : ***Laws concerning ceremonial uncleanness*** 15:1 And the LORD spake unto Moses and to Aaron, saying, 15:2 Speak unto the children of Israel, and say unto them, When any man hath a running issue out of his flesh, *because of* his issue he *is* unclean. 15:3 And this shall be his uncleanness in his issue: whether his flesh run with his issue, or his flesh be stopped from his issue, it *is* his uncleanness. 15:4 Every bed, whereon he lieth that hath the issue, is unclean: and every thing, whereon he sitteth, shall be unclean. 15:5 And whosoever toucheth his bed shall wash his clothes, and bathe *himself* in water, and be unclean until the even. 15:6 And he that sitteth on *any* thing whereon he sat that hath the issue shall wash his clothes, and bathe *himself* in water, and be unclean until the even. 15:7 And he that toucheth the flesh of him that hath the issue shall wash his clothes, and bathe *himself* in water, and be unclean until the even. 15:8 And if he that hath the issue spit upon him that is clean; then he shall wash his clothes, and bathe *himself* in water, and be unclean until the even. 15:9 And what saddle soever he rideth upon that hath the issue shall be unclean. 15:10 And whosoever toucheth any thing that was under him shall be unclean until the even: and he that beareth *any of* those things shall wash his clothes, and bathe *himself* in water, and be unclean until the even. 15:11 And whomsoever he toucheth that hath the issue, and hath not rinsed his hands in water, he shall wash his clothes, and bathe *himself* in water, and be unclean until the even. 15:12 And the vessel of earth, that he toucheth which hath the issue, shall be broken: and every vessel of wood shall be rinsed in water. 15:13 And when he that hath an issue is cleansed of his issue; then he shall number to himself seven days for his cleansing, and wash his clothes, and bathe his flesh in running water, and shall be clean. 15:14 And on the eighth day he shall take to him two turtledoves, or two young pigeons, and come before the LORD unto the door of the tabernacle of the congregation, and give them unto the priest: 15:15 And the priest shall offer them, the one *for* a sin offering, and the other *for* a burnt offering; and the priest shall make an atonement for him before the LORD for his issue. 15:16 And if any man's seed of copulation go out from him, then he shall wash all his flesh in water, and be unclean until the even. 15:17 And every garment, and every skin, whereon is the seed of copulation, shall be washed with water, and be unclean until the even. 15:18 The woman also with whom man shall lie *with* seed of copulation, they shall *both* bathe *themselves* in water, and be unclean until the even. 15:19 And if a woman have an issue, *and* her issue in her flesh be blood, she shall be put apart seven days: and whosoever toucheth her shall be unclean until the even. 15:20 And every thing that she lieth upon in her separation shall be unclean: every thing also that she sitteth upon shall be unclean. 15:21 And whosoever toucheth her bed shall wash his clothes, and bathe *himself* in water, and be unclean until the even. 15:22 And whosoever toucheth any thing that she sat upon shall wash his clothes, and bathe *himself* in water, and be unclean until the even. 15:23 And if it *be* on *her* bed, or on any thing whereon she sitteth, when he toucheth it, he shall be unclean until the even. 15:24 And if any man lie with her at all, and her flowers be upon him, he shall be unclean seven days; and all the bed whereon he lieth *shall be* unclean. 15:25 And if a woman have an issue of her blood many days out of the time of her separation, or if it run beyond the time of her separation; all the days of the issue of her uncleanness shall be as the days of her separation: she shall be unclean. 15:26 Every bed whereon she lieth all the days of her issue shall be unto her as the bed of her separation: and whatsoever she sitteth upon shall be unclean, as the uncleanness of her separation. 15:27 And whosoever toucheth those things shall be unclean, and shall wash his clothes, and bathe *himself* in water, and be unclean until the even. 15:28 But if she be cleansed of her issue, then she shall number to herself seven days, and after that she shall be clean. 15:29 And on the eighth day she shall take unto her two turtles, or two young pigeons, and bring them unto the priest, to the door of the tabernacle of the congregation. 15:30 And the priest shall offer the one *for* a sin offering, and the other *for* a burnt offering; and the priest shall make an atonement for her before the LORD for the issue of her uncleanness. 15:31 Thus shall ye separate the children of Israel from their uncleanness; that they die not in their uncleanness, when they defile my tabernacle that *is* among them. 15:32 This *is* the law of him that hath an issue, and *of him* whose seed goeth from him, and is defiled therewith; 15:33 And of her that is sick of her flowers, and of him that hath an issue, of the man, and of the woman, and of him that lieth with her that is unclean.

# లేవీయ కాండము 16వ అధ్యాయము

## పరిశుద్ధస్థలములో ప్రాయశ్చిత్తము

1 అహరోను ఇద్దరు కుమారులు యెహోవా సన్నిధికి సమీపించి చనిపోయిన తరువాత యెహోవా మోషేతో మాటలాడి ఇట్లనెను 2 – నేను కరుణాపీఠముమీద మేఘములో కనబడుదును గనుక నీ సహోదరుడైన అహరోను చావకయుండునట్లు అతడు మందసము మీది కరుణాపీఠము ఎదుటనున్న అడ్డతెరలోపలికి ఎల్లప్పుడును రాకూడదని అతనితో చెప్పుము. 3 అతడు పాపపరిహారార్థబలిగా ఒక కోడె దూడను దహనబలిగా ఒక పొట్టేలును తీసికొని, వీటితో పరిశుద్ధస్థలములోనికి రావలెను. 4 అతడు ప్రతిష్ఠితమైన చొక్కాయి తొడుగుకొని, సన్ననార దట్టికట్టుకొని సన్ననార పాగా పెట్టుకొనవలెను. అవి ప్రతిష్ఠవస్త్రములు గనుక అతడు నీళ్లతో దేహము కడుగుకొని వాటిని వేసికొనవలెను. 5 మరియు అతడు ఇశ్రాయేలీయులు సమాజము నొద్దనుండి పాపపరిహారార్థబలిగా రెండు మేకపిల్లలను దహనబలిగా ఒక పొట్టేలును తీసికొనిరావలెను. 6 అహరోను తన కొరకు పాపపరిహారార్థబలిగా ఒక కోడెను అర్పించి తన నిమిత్తమును తన యింటివారి నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేసి 7 ఆ రెండు మేక పిల్లలను తీసికొని వచ్చి, ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారము నొద్ద యెహోవా సన్నిధిని వాటిని ఉంచవలెను. 8 అప్పుడు అహరోను యెహోవా పేరట ఒక చీటిని, విడిచిపెట్టే మేక పేరట ఒక చీటిని ఆ రెండు మేకల మీద రెండు చీట్లను వేయవలెను. 9 ఏ మేక మీద యెహోవా పేరట చీటిపడునో, ఆ మేకను అహరోను తీసికొనివచ్చి పాపపరి

హోరార్థబలిగా అర్పింపవలెను. 10 ఏ మేకమీద విడిచిపెట్టుట అనే చీటి పడునో దానివలన ప్రాయశ్చిత్తము కలుగునట్లు, దానిని అరణ్య
ములో విడిచిపెట్టుటకై యెహోవా సన్నిధిని దానిని ప్రాణముతోనే ఉంచవలెను. 11 అప్పుడు అహరోను పాపపరిహోరార్థబలియగు ఆ
కోడెను తీసికొని వచ్చి తన నిమిత్తమును తన యింటివారి నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేసికొనవలెను. తరువాత అతడు తన కొరకు
తానర్పించు పాప పరిహోరార్థబలియగు కోడెను వధించి 12 యెహోవా సన్నిధినున్న ధూపపీఠము మీదనుండి ధూపార్తెడు నిప్పులను,
తన పిడికెళ్లతో పరిమళధూపచూర్ణమును తీసికొని అడ్డతెర లోపలికి వాటిని తెచ్చి తాను చావకుండునట్లు 13 ఆ ధూపము మేఘమువలె
శాసనములమీదనున్న కరుణాపీఠమును కమ్ముటకు, యెహోవా సన్నిధిని ఆ అగ్నిమీద ఆ ధూపద్రవ్యమునువేయవలెను. 14 అప్పుడతడు
ఆ కోడెరక్తములో కొంచెము తీసికొని తూర్పుప్రక్కను కరుణాపీఠముమీద తన వ్రేలితో ప్రోక్షించి, కరుణాపీఠము ఎదుట తన వ్రేలితో
ఆ రక్తములో కొంచెము ఏడుమారులు ప్రోక్షింపవలెను.

**Leviticus 16:** ***The great day of atonement.*** 16:1 And the LORD spake unto Moses after the death of the two
sons of Aaron, when they offered before the LORD, and died; 16:2 And the LORD said unto Moses, Speak unto Aaron thy
brother, that he come not at all times into the holy *place* within the vail before the mercy seat, which *is* upon the ark; that he die
not: for I will appear in the cloud upon the mercy seat. 16:3 Thus shall Aaron come into the holy *place:* with a young bullock for
a sin offering, and a ram for a burnt offering. 16:4 He shall put on the holy linen coat, and he shall have the linen breeches upon
his flesh, and shall be girded with a linen girdle, and with the linen mitre shall he be attired: these *are* holy garments; therefore
shall he wash his flesh in water, and *so* put them on. 16:5 And he shall take of the congregation of the children of Israel two kids
of the goats for a sin offering, and one ram for a burnt offering. 16:6 And Aaron shall offer his bullock of the sin offering, which
*is* for himself, and make an atonement for himself, and for his house. 16:7 And he shall take the two goats, and present them
before the LORD *at* the door of the tabernacle of the congregation. 16:8 And Aaron shall cast lots upon the two goats; one lot for
the LORD, and the other lot for the scapegoat. 16:9 And Aaron shall bring the goat upon which the LORD'S lot fell, and offer
him *for* a sin offering. 16:10 But the goat, on which the lot fell to be the scapegoat, shall be presented alive before the LORD, to
make an atonement with him, *and* to let him go for a scapegoat into the wilderness. 16:11 And Aaron shall bring the bullock of
the sin offering, which *is* for himself, and shall make an atonement for himself, and for his house, and shall kill the bullock of the
sin offering which *is* for himself: 16:12 And he shall take a censer full of burning coals of fire from off the altar before the
LORD, and his hands full of sweet incense beaten small, and bring *it* within the vail: 16:13 And he shall put the incense upon the
fire before the LORD, that the cloud of the incense may cover the mercy seat that *is* upon the testimony, that he die not: 16:14
And he shall take of the blood of the bullock, and sprinkle *it* with his finger upon the mercy seat eastward; and before the mercy
seat shall he sprinkle of the blood with his finger seven times.

## కరుణా పీఠముమీద కరుణాపీఠము ఎదుట

15 అప్పుడతడు ప్రజలనర్పించు పాపపరిహోరార్థబలియగు మేకను వధించి అడ్డతెరలోపలికి దాని రక్తము తెచ్చి ఆ కోడెరక్తముతో
చేసినట్లు దీని రక్తముతోనుచేసి, కరుణా పీఠముమీదను కరుణాపీఠము ఎదుటను దాని ప్రోక్షింపవలెను16 అట్లు అతడు ఇశ్రాయేలీయుల
సమస్త పాపములను బట్టియు, అనగా వాని అపవిత్రతనుబట్టియు, వారి అతిక్రమములనుబట్టియు పరిశుద్ధస్థలమునకు ప్రాయశ్చిత్తము
చేయవలెను. ప్రత్యక్షపు గుడారము వారిమధ్య ఉండుట వలన వారి అపవిత్రతను బట్టి అది అపవిత్ర మగుచుండును. గనుక అతడు
దానికి ప్రాయశ్చిత్తము చేయవలెను. 17 పరిశుద్ధస్థలములో ప్రాయశ్చిత్తము చేయుటకు అతడు లోపలికి పోవునప్పుడు అతడు తన
నిమిత్తము తన యింటివారి నిమిత్తమును ఇశ్రాయేలీయుల సమస్త సమాజము నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేసి బయటికి వచ్చువరకు
ఏ మనుష్యుడును ప్రత్యక్షపు గుడారములో ఉండరాదు. 18 మరియు అతడు యెహోవా సన్నిధినున్న బలిపీఠము నొద్దకు పోయి దానికి
ప్రాయశ్చిత్తము చేయవలెను. అతడు ఆ కోడె రక్తములో కొంచెమును ఆ మేకరక్తములో కొంచెమును తీసికొని బలిపీఠపు కొమ్ములమీద
చమిరి 19 యేడుమారులు తన వ్రేలితో ఆ రక్తములో కొంచెము దానిమీద ప్రోక్షించి దాని పవిత్రపరచి ఇశ్రాయేలీయుల అపవిత్రతను
పోగొట్టి దానిని పరిశుద్ధపరపవలెను. 20 అతడు పరిశుద్ధస్థలమునకును ప్రత్యక్షపు గుడారమునకును బలిపీఠమునకును ప్రాయశ్చిత్తము
చేసి చాలించిన తరువాత ఆ సజీవమైన మేకను దగ్గరకు తీసికొని రావలెను. 21 అప్పుడు అహరోను సజీవమైన ఆ మేక తలమీద తన
రెండు చేతులు ఉంచి, ఇశ్రాయేలీయుల పాపములన్నియు, అనగా వారి దోషములన్నియు వారి అతిక్రమములన్నియు దానిమీద ఒప్పు
కొని, ఆ మేకతలమీద వాటిని మోపి, తగిన మనుష్యునిచేత అరణ్యములోనికి దాని పంపవలెను. 22 ఆ మేక వారి దోషములన్నిటిని
ఎడారి దేశమునకు భరించి పోవును. అతడు అరణ్యములో ఆ మేకను విడిచిపెట్టవలెను. 23 అప్పుడు అహరోను ప్రత్యక్షపు గుడారము
లోనికి వచ్చి, తాను పరిశుద్ధస్థలములోనికి వెళ్లినప్పుడు తాను వేసికొనిన నారబట్టలను తీసి అక్కడ వాటిని ఉంచి 24 పరిశుద్ధస్థలములో
దేహమును నీళ్లతో కడుగుకొని బట్టలు తిరిగి ధరించుకొని బయటికి వచ్చి తనకొరకు దహనబలిని ప్రజలకొరకు దహనబలిని అర్పించి,
తన నిమిత్తమును ప్రజల నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేయవలెను 25 పాప పరిహోరార్థబలి పశువు యొక్క క్రొవ్వును బలిపీఠముమీద

దహింపవలెను.  26 విడిచిపెట్టే మేకను వదలినవాడు తన  బట్టలు ఉదుకుకొని నీళ్లతో దేహము కడుగుకొని తరువాత పాళెములోనికి
రావలెను. 27 పరిశుద్ధస్థలములో ప్రాయశ్చిత్తము చేయుటకు వేటి రక్తము దాని లోపలికి తేబడెనో పాపపరిహార్థబలియగు ఆ కోడెను ఆ
మేకను ఒకడు పాళెము వెలుపలికి తీసికొని పోవలెను. వాటి చర్మములను వాటి మాంసమునువాటి మలమునుఅగ్నితో కాల్చివేయవలెను.
28 వాటిని కాల్చివేసినవాడు తన బట్టలు ఉదుకు కొని  నీళ్లతో దేహము కడుగుకొని తరువాత పాళెములోనికి రావలెను. 29 ఇది మీకు
నిత్యమైన కట్టడ. స్వదేశులుగాని మీమధ్యనుండు పరదేశులుగాని మీరందరు ఏడవనెల పదియవనాడుఏ పనియైనను చేయక మిమ్మును
మీరు దుఃఖపరచు కొనవలెను. 30 ఏలయనగా మీరు యెహోవా సన్నిధిని మీ సమస్త పాపములనుండి  పవిత్రులగునట్లు ఆ దినమున
మిమ్ము పవిత్రపరచునట్లు మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము  చేయబడెను. 31 అది మీకు మహావిశ్రాంతి దినము. మిమ్మును మీరు దుఃఖ
పరచుకొనవలెను; ఇది నిత్యమైన కట్టడ.   32 ఎవరు తన తండ్రికి మారుగా  యాజకుడగుటకై అభిషేకము పొంది తన్ను ప్రతిష్ఠించు
కొనునో ఆ యాజకుడు ప్రాయశ్చిత్తము చేసికొని నారవస్త్రములైన ప్రతిష్ఠిత వస్త్రములను ధరించుకొనవలెను.  33 మరియు అతడు అతి
పరిశుద్ధముగానున్న మందిరమునకును ప్రత్యక్షపు  గుడారమునకును బలిపీఠమునకును ప్రాయశ్చిత్తము చేయవలెను. మరియు అతడు
యాజకుల నిమిత్తమును సమాజము నిమిత్తమును ప్రాయశ్చిత్తము చేయవలెను. 34 సంవత్సరమునకు ఒకసారి ఇశ్రాయేలీయుల సమస్త
పాపములనుబట్టి వారినిమిత్తము ప్రాయశ్చిత్తముచేయుటకు ఇదిమీకునిత్యమైన కట్టడ.యెహోవా మోషేకుఆజ్ఞాపించినట్లు అతడు చేసెను

***The sacrifices on it, The scape-goat.*** 16:15 Then shall he kill the goat of the sin offering, that *is* for the people, and
bring his blood within the vail, and do with that blood as he did with the blood of the bullock, and sprinkle it upon the mercy seat,
and before the mercy seat: 16:16 And he shall make an atonement for the holy *place,* because of the uncleanness of the children
of Israel, and because of their transgressions in all their sins: and so shall he do for the tabernacle of the congregation, that
remaineth among them in the midst of their uncleanness. 16:17 And there shall be no man in the tabernacle of the congregation
when he goeth in to make an atonement in the holy *place,* until he come out, and have made an atonement for himself, and for his
household, and for all the congregation of Israel. 16:18 And he shall go out unto the altar that *is* before the LORD, and make an
atonement for it; and shall take of the blood of the bullock, and of the blood of the goat, and put *it* upon the horns of the altar
round about. 16:19 And he shall sprinkle of the blood upon it with his finger seven times, and cleanse it, and hallow it from the
uncleanness of the children of Israel. 16:20 And when he hath made an end of reconciling the holy *place,* and the tabernacle of
the congregation, and the altar, he shall bring the live goat: 16:21 And Aaron shall lay both his hands upon the head of the live
goat, and confess over him all the iniquities of the children of Israel, and all their transgressions in all their sins, putting them
upon the head of the goat, and shall send *him* away by the hand of a fit man into the wilderness: 16:22 And the goat shall bear
upon him all their iniquities unto a land not inhabited: and he shall let go the goat in the wilderness. 16:23 And Aaron shall come
into the tabernacle of the congregation, and shall put off the linen garments, which he put on when he went into the holy *place,*
and shall leave them there: 16:24 And he shall wash his flesh with water in the holy place, and put on his garments, and come
forth, and offer his burnt offering, and the burnt offering of the people, and make an atonement for himself, and for the people.
16:25 And the fat of the sin offering shall he burn upon the altar. 16:26 And he that let go the goat for the scapegoat shall wash
his clothes, and bathe his flesh in water, and afterward come into the camp. 16:27 And the bullock *for* the sin offering, and the
goat *for* the sin offering, whose blood was brought in to make atonement in the holy *place,* shall *one* carry forth without the
camp; and they shall burn in the fire their skins, and their flesh, and their dung. 16:28 And he that burneth them shall wash his
clothes, and bathe his flesh in water, and afterward he shall come into the camp. 16:29 And *this* shall be a statute for ever unto
you: *that* in the seventh month, on the tenth *day* of the month, ye shall afflict your souls, and do no work at all, *whether it be* one
of your own country, or a stranger that sojourneth among you: 16:30 For on that day shall *the priest* make an atonement for you,
to cleanse you, *that* ye may be clean from all your sins before the LORD. 16:31 It *shall be* a sabbath of rest unto you, and ye shall
afflict your souls, by a statute for ever. 16:32 And the priest, whom he shall anoint, and whom he shall consecrate to minister in
the priest’s office in his father’s stead, shall make the atonement, and shall put on the linen clothes, *even* the holy garments: 16:33
And he shall make an atonement for the holy sanctuary, and he shall make an atonement for the tabernacle of the congregation,
and for the altar, and he shall make an atonement for the priests, and for all the people of the congregation. 16:34 And this shall
be an everlasting statute unto you, to make an atonement for the children of Israel for all their sins once a year. And he did as the
LORD commanded Moses.

# లేవీయ కాండము 17వ అధ్యాయము

## దేహరక్తమును తినకూడదు

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. 2 – నీవు అహరోనుతోను అతని కుమారులతోను ఇశ్రాయేలీయు
లందరితోను ఈలాగు చెప్పుము –   ఇది  యెహోవా ఆజ్ఞాపించిన మాట3 ఇశ్రాయేలీయుల కుటుంబములో యెహోవా మందిరము
ఎదుట యెహోవాకు అర్పణము  అర్పించుటకు పూనుకొనువాడు అది ఎద్దేగాని గొఱ్ఱెయేగాని మేకయేగాని ప్రత్యక్షపు గుడారముయొక్క
ద్వారమునొద్దకు దానిని ముందు తేక   4 పాళెములో వధించినను పాళెమునకు వెలుపల వధించినను, ఆ మనుష్యుడు తన ప్రజలలో

నుండి కొట్టివేయబడును; వాడు రక్తమును ఒలికించినవాడు; 5 ఇశ్రాయేలీయులు బయట వధించుచున్న బలిపశువులను ఇక బయట వధింపక యెహోవా పేరట యాజకుని యొద్దకు ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునకే తీసికొని వచ్చి సమాధానబలిగా అర్పించునట్లు ఆ మనుష్యుడు జనులలోనుండి కొట్టివేయబడవలెను. 6 యెహోవాకు ఇంపైన సువాసనగలుగునట్లు యాజకుడు ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్దనున్న యెహోవా బలిపీఠముమీద వాటి రక్తమును ప్రోక్షించి వాటి క్రొవ్వును దహింపవలెను. 7వారు వ్యభిచారులై అనుసరించుచు వచ్చిన దయ్యములపేరిట వధించినట్లు ఇకమీదట తమబలిపశువులను వధింపరాదు. ఇది వారితరతరతరములకు వారికి నిత్యమైన కట్టడ. 8 మరియు నీవు వారితో ఇట్లనుము – ఇశ్రాయేలీయుల కుటుంబములలోగాని మీలో నివసించు పరదేశులలోగాని 9 ఒకడు దహనబలినైనను వేరొక యే బలినైనను యెహోవాకు అర్పింప నుద్దేశమగలవాడై ప్రత్యక్షపు గుడారము యొక్క ద్వారమునొద్దకు తీసికొని రానియెడల ఆ మనుష్యుడు జనులలోనుండి కొట్టివేయబడును. 10 మరియు ఇశ్రాయేలీయుల కుటుంబములోనేమి, మీలో నివసించు పరదేశులలోనేమి, ఒకడు దేని రక్తమును తినినను రక్తము తినువానికి నేను విముఖుడనై జనులలోనుండి వాని కొట్టి వేయుదును. 11 రక్తము దేహమునకు ప్రాణము. మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయునట్లు బలిపీఠముమీద పోయుటకై దానిని మీ కిచ్చితిని. రక్తము దానిలోనున్న ప్రాణమునుబట్టి ప్రాయశ్చిత్తము చేయును. 12 కాబట్టి మీలో ఎవడును రక్తము తినకూడదనియు, మీలో నివసించు ఏ పరదేశియు రక్తము తినకూడదనియు నేను ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించితిని. 13 మరియు ఇశ్రాయేలీయులలోనేగాని మీలో నివసించు పరదేశులలోనేగాని ఒకడు తినదగిన మృగమునైనను పక్షినైనను వేటాడి పట్టినయెడల వాడు దాని రక్తమును ఒలికించి మంటితో కప్పవలెను; ఏలయనగా అది సమస్త దేహములకు ప్రాణాధారము; 14 దాని రక్తము దాని ప్రాణమున కాధారము. కాబట్టి మీరు ఏ దేహరక్తమును తినకూడదు. వాటి రక్తము సర్వదేహములకు ప్రాణాధారము; దానిని తిను ప్రతివాడు మరణశిక్ష నొందునని నేను ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించితిని. 15 మరియు కళేబరమునైనను చీల్చబడిన దానినైనను తిను ప్రతివాడు దేశమందు పుట్టినవాడేమి పరదేశియేమి వాడు తన బట్టలను ఉదుకుకొని నీళ్లతో దేహమును కడుగుకొని సాయంకాలమువరకు అపవిత్రుడగును. తరువాత పవిత్రుడగును. 16 అయితే వాడు వాటిని ఉదుకుకొనకయు తన దేహమును కడుగుకొనకయు ఉండినయెడల వాడు తన దోష శిక్షను భరించును.

**Leviticus 17:** ***All sacrifices to be offered at the tabernacle.*** 17:1 And the LORD spake unto Moses, saying, 17:2 Speak unto Aaron, and unto his sons, and unto all the children of Israel, and say unto them; This *is* the thing which the LORD hath commanded, saying, 17:3 What man soever *there be* of the house of Israel, that killeth an ox, or lamb, or goat, in the camp, or that killeth *it* out of the camp, 17:4 And bringeth it not unto the door of the tabernacle of the congregation, to offer an offering unto the LORD before the tabernacle of the LORD; blood shall be imputed unto that man; he hath shed blood; and that man shall be cut off from among his people: 17:5 To the end that the children of Israel may bring their sacrifices, which they offer in the open field, even that they may bring them unto the LORD, unto the door of the tabernacle of the congregation, unto the priest, and offer them *for* peace offerings unto the LORD. 17:6 And the priest shall sprinkle the blood upon the altar of the LORD *at* the door of the tabernacle of the congregation, and burn the fat for a sweet savour unto the LORD. 17:7 And they shall no more offer their sacrifices unto devils, after whom they have gone a whoring. This shall be a statute for ever unto them throughout their generations. 17:8 And thou shalt say unto them, Whatsoever man *there be* of the house of Israel, or of the strangers which sojourn among you, that offereth a burnt offering of sacrifice, 17:9 And bringeth it not unto the door of the tabernacle of the congregation, to offer it unto the LORD; even that man shall be cut off from among his people. 17:10 And whatsoever man *there be* of the house of Israel, or of the strangers that sojourn among you, that eateth any manner of blood; I will even set my face against that soul that eateth blood, and will cut him off from among his people. 17:11 For the life of the flesh *is* in the blood: and I have given it to you upon the altar to make an atonement for your souls: for it *is* the blood *that* maketh an atonement for the soul. 17:12 Therefore I said unto the children of Israel, No soul of you shall eat blood, neither shall any stranger that sojourneth among you eat blood. 17:13 And whatsoever man *there be* of the children of Israel, or of the strangers that sojourn among you, which hunteth and catcheth any beast or fowl that may be eaten; he shall even pour out the blood thereof, and cover it with dust. 17:14 For *it is* the life of all flesh; the blood of it *is* for the life thereof: therefore I said unto the children of Israel, Ye shall eat the blood of no manner of flesh: for the life of all flesh *is* the blood thereof: whosoever eateth it shall be cut off. 17:15 And every soul that eateth that which died *of itself,* or that which was torn *with beasts, whether it be* one of your own country, or a stranger, he shall both wash his clothes, and bathe *himself* in water, and be unclean until the even: then shall he be clean. 17:16 But if he wash *them* not, nor bathe his flesh; then he shall bear his iniquity.

# లేవీయ కాండము 18వ అధ్యాయము

## దుష్కామప్రవర్తన

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 – నేను మీ దేవుడనైన యెహోవానని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పుము. 3 మీరు నివసించిన ఐగుప్తు దేశాచారములచొప్పున మీరు చేయకూడదు; నేను మిమ్మును రప్పించుచున్న కనాను దేశాచారముల చొప్పున మీరు చేయకూడదు; వారి కట్టడలనుబట్టి నడవకూడదు. 4 మీరు నా విధులను గైకొనవలెను; నా కట్టడలను

బట్టి నడుచుకొనుటకు వాటిని ఆచరింపవలెను; మీ దేవుడనగు నేను యెహోవాను. 5 మీరు నా కట్టడలను నా విధులను ఆచరింప
వలెను. వాటిని గైకొనువాడు వాటివలన బ్రదుకును; నేను యెహోవాను. 6 మీలో ఎవరును తమ రక్తసంబంధుల మానాచ్ఛాదనమును
తీయుటకు వారిని సమీపింపకూడదు; నేను యెహోవాను. 7 నీ తండ్రికి మానాచ్ఛాదానముగా నున్న నీ తల్లి మానాచ్ఛాదనమును తీయ
కూడదు; ఆమె నీ తల్లి; ఆమె మానాచ్ఛాదనమును తీయకూడదు. 8 నీ తండ్రి భార్య మానాచ్ఛానమును తీయకూడదు; అది నీ తండ్రిదే.
9 నీ సహోదరి మానాచ్ఛాదానమును, అనగా ఇంటిలో పుట్టినదేమి వెలుపట పుట్టినదేమి నీ తండ్రి కుమార్తెయొక్కయైనను నీ తల్లి
కుమార్తె యొక్కయైనను మానాచ్ఛాదనమును తీయకూడదు. 10 నీ కుమారుని కుమార్తె మానాచ్ఛాదనమునైనను కుమార్తె కుమార్తె
మానాచ్ఛాదనమునైనను తీయకూడదు; అది నీది. 11 నీ తండ్రి వలన పుట్టిన నీ తండ్రి భార్య కుమార్తె నీ సహోదరి; ఆమె మానాచ్ఛాద
నమును తీయకూడదు. 12 నీ తండ్రి సహోదరి మానాచ్ఛాదనమును తీయకూడదు; ఆమె నీ తండ్రి రక్తసంబంధి. 13 నీ తల్లి సహోదరి
మానాచ్ఛాదనమును తీయకూడదు; ఆమె నీ తల్లి రక్తసంబంధి. 14 నీ తండ్రి సహోదరుని మానాచ్ఛాదనమును తీయకూడదు, అనగా
అతని భార్యను సమీపింపకూడదు; ఆమె నీ పినతల్లి. 15 నీ కోడలి మానాచ్ఛాదనమును తీయకూడదు; ఆమె నీ కుమారుని భార్య,
ఆమె మానాచ్ఛాదనమును తీయకూడదు. 16 నీ సహోదరుని భార్య మానాచ్ఛాదనమును తీయకూడదు; అది నీ సహోదరుని మానము.
17 ఒక స్త్రీ మానాచ్ఛాదనమును ఆమె కుమార్తె మానాచ్ఛాదనమును తీయకూడదు; ఆమె కుమారుని కుమార్తె మానాచ్ఛాదనమునైనను
తీయుటకు వారిని చేర్చుకొనకూడదు; వారు ఆమె రక్తసంబంధులు; అది దుష్కామప్రవర్తన. 18 నీ భార్య బ్రదికియుండగా ఆమెను
పీడించుటకు ఆమె సహోదరి మానాచ్ఛాదనమును తీయుటకు ఈమెను ఆమెతో పెండ్లిచేసి కొనకూడదు. 19 అపవిత్రతవలన స్త్రీ కడగా
ఉండునప్పుడు ఆమె మానాచ్ఛాదనమును తీయుటకు ఆమెను సమీపింపకూడదు. 20 నీ పొరుగువాని భార్యయందు నీ వీర్యస్ఖలనము
చేసి ఆమె వలన అపవిత్రత కలుగజేసికొనకూడదు. 21 నీవు ఏ మాత్రమును నీ సంతానమును మోలెకు నిమిత్తము అగ్నిగుండమును
దాటనీయకూడదు; నీ దేవుని నామమును అపవిత్ర పరచకూడదు, నేను యెహోవాను. 23 స్త్రీ శయనమువలె పురుషశయనము కూడదు;
అది హేయము. 23 ఏ జంతువునందును నీ స్ఖలనముచేసి దాని వలన అపవిత్రత కలుగజేసికొనకూడదు. జంతువు స్త్రీని పొందునట్లు
ఆమె దాని యెదుట నిలువరాదు, అది విపరీతము. 24 వీటిలో దేనివలనను అపవిత్రత కలుగజేసికొనకూడదు. నేను మీ యెదుటనుండి
వెళ్లగొట్టుచున్న జనములు వాటన్నిటివలన అపవిత్రులైరి. 25 ఆ దేశము అపవిత్రత కలది గనుక నేను దానిమీద దాని దోషశిక్షను మోపు
చున్నాను. ఆ దేశమందు కాపురమున్న వారిని వెళ్లగ్రక్కివేయుచున్నది. 26 కాబట్టి ఆ దేశము మీకంటె ముందుగానున్న ప్రజలను
వెళ్లగ్రక్కివేసిన ప్రకారము 27 మీ అపవిత్రతను బట్టి మిమ్మును వెళ్లగ్రక్కివేయకుండునట్లు మీరు, 28 అనగా స్వదేశియేగాని మీలో
నివసించు పరదేశియేగాని యీ హేయక్రియలన్నిటిలో దేనిని చేయక, యీ నా కట్టడలను నా విధులను ఆచరింపవలెను. 29 ఎవరు
అట్టి హేయక్రియలను దేన్నినైనను చేయుదురో వారు ప్రజలలో నుండి కొట్టివేయబడుదురు. 30 కాబట్టి మీకంటే ముందుగా నున్నవారు
అనుసరించిన ఆ హేయమైన ఆచారములలో దేనినైనను అనుసరించుట వలన అపవిత్రత కలుగజేసి కొనకుండునట్లు నేను మీకు
విధించిన విధి ననుసరించి నడుచుకొన వలెను. నేను మీ దేవుడైన యెహోవాను.

**Leviticus 18 :*****Unlawful marriages and fleshly lusts*** 18:1 And the LORD spake unto Moses, saying, 18:2
Speak unto the children of Israel, and say unto them, I am the LORD your God. 18:3 After the doings of the land of Egypt,
wherein ye dwelt, shall ye not do: and after the doings of the land of Canaan, whither I bring you, shall ye not do: neither shall ye
walk in their ordinances. 18:4 Ye shall do my judgments, and keep mine ordinances, to walk therein: I *am* the LORD your God.
18:5 Ye shall therefore keep my statutes, and my judgments: which if a man do, he shall live in them: I *am* the LORD. 18:6 None
of you shall approach to any that is near of kin to him, to uncover *their* nakedness: I *am* the LORD. 18:7 The nakedness of thy
father, or the nakedness of thy mother, shalt thou not uncover: she is thy mother; thou shalt not uncover her nakedness. 18:8 The
nakedness of thy father's wife shalt thou not uncover: it is thy father's nakedness. 18:9 The nakedness of thy sister, the daughter
of thy father, or daughter of thy mother, *whether she be* born at home, or born abroad, *even* their nakedness thou shalt not
uncover. 18:10 The nakedness of thy son's daughter, or of thy daughter's daughter, *even* their nakedness thou shalt not uncover:
for theirs *is* thine own nakedness. 18:11 The nakedness of thy father's wife's daughter, begotten of thy father, she *is* thy sister,
thou shalt not uncover her nakedness. 18:12 Thou shalt not uncover the nakedness of thy father's sister: she *is* thy father's near
kinswoman. 18:13 Thou shalt not uncover the nakedness of thy mother's sister: for she *is* thy mother's near kinswoman. 18:14
Thou shalt not uncover the nakedness of thy father's brother, thou shalt not approach to his wife: she *is* thine aunt. 18:15 Thou
shalt not uncover the nakedness of thy daughter in law: she *is* thy son's wife; thou shalt not uncover her nakedness. 18:16 Thou
shalt not uncover the nakedness of thy brother's wife: it *is* thy brother's nakedness. 18:17 Thou shalt not uncover the nakedness
of a woman and her daughter, neither shalt thou take her son's daughter, or her daughter's daughter, to uncover her nakedness;
*for* they *are* her near kinswomen: it *is* wickedness. 18:18 Neither shalt thou take a wife to her sister, to vex *her,* to uncover her
nakedness, beside the other in her life *time.* 18:19 Also thou shalt not approach unto a woman to uncover her nakedness, as long
as she is put apart for her uncleanness. 18:20 Moreover thou shalt not lie carnally with thy neighbour's wife, to defile thyself with
her. 18:21 And thou shalt not let any of thy seed pass through *the fire* to Molech, neither shalt thou profane the name of thy God:
I *am* the LORD. 18:22 Thou shalt not lie with mankind, as with womankind: it *is* abomination. 18:23 Neither shalt thou lie with
any beast to defile thyself therewith: neither shall any woman stand before a beast to lie down thereto: it *is* confusion. 18:24

Defile not ye yourselves in any of these things: for in all these the nations are defiled which I cast out before you: 18:25 And the land is defiled: therefore I do visit the iniquity thereof upon it, and the land itself vomiteth out her inhabitants. 18:26 Ye shall therefore keep my statutes and my judgments, and shall not commit *any* of these abominations; *neither* any of your own nation, nor any stranger that sojourneth among you: 18:27 (For all these abominations have the men of the land done, which *were* before you, and the land is defiled;) 18:28 That the land spue not you out also, when ye defile it, as it spued out the nations that *were* before you. 18:29 For whosoever shall commit any of these abominations, even the souls that commit *them* shall be cut off from among their people. 18:30 Therefore shall ye keep mine ordinance, that *ye* commit not *any one* of these abominable customs, which were committed before you, and that ye defile not yourselves therein: I *am* the LORD your God.

# లేవీయ కాండము 19వ అధ్యాయము

## వివిధ రకములైన నిబంధనలు

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – ఇశ్రాయేలీయుల సర్వసమాజముతో ఇట్లు చెప్పుము. 2 మీరు
పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను. 3 మీలో ప్రతివాడును తన తల్లికి తన
తండ్రికి భయపడవలెను. నేను నియమించిన విశ్రాంతిదినములను ఆచరింపవలెను; నేను మీ దేవుడనైన యెహోవాను. 4 మీరు వ్యర్థ
మైన దేవతలతట్టు తిరుగకూడదు. మీరు పోతవిగ్రహములను చేసికొనకూడదు. నేను మీదేవుడనైన యెహోవాను. 5 మీరు యెహోవాకు
సమాధానబలి అర్పించునప్పుడు అది అంగీకరింపబడునట్లుగా అర్పింపవలెను. 6 మీరు బలినర్పించునాడైనను మరునాడైనను దాని
తినవలెను. మూడవ నాటివరకు మిగిలియున్న దానిని అగ్నితో కాల్చివేయవలెను. 7 మూడవనాడు దానిలో కొంచెమైనను తినిన యెడల
అది హేయమగును; అది అంగీకరింపబడదు. 8 దానిని తినువాడు తన దోషశిక్షను భరించును. వాడు యెహోవాకు పరిశుద్ధమైన
దానిని అపవిత్రపరచెను. వాడు ప్రజలలోనుండి కొట్టి వేయబడును. మీరు మీ భూమి పంటను కోయునప్పుడు నీ పొలము యొక్క
ఓరలను పూర్తిగా కోయకూడదు; నీ కోతలో పరిగెను ఏరుకొన కూడదు; నీ ఫలవృక్షముల తోట పరిగెనుకూర్చుకొనకూడదు; 10 నీ ఫల
వృక్షముల తోటలో రాలిన పండ్లను ఏరుకొనకూడదు, బీదలకును పరదేశులకును వాటిని విడిచిపెట్టవలెను; 11 నేను మీ దేవుడనైన
యెహోవాను మీరు దొంగిలింపకూడదు, బొంకకూడదు, ఒకనితో ఒకడు అబద్ధమాడకూడదు; 12 నా నామమును బట్టి అబద్ధ
ప్రమాణము చేయకూడదు; నీ దేవుని నామమును అపవిత్రపరచకూడదు; నేను యెహోవాను. 13 నీ పొరుగువాని హింసింప కూడదు,
వాని దోచుకొనకూడదు, కూలివాని కూలి మరునాటి వరకు నీయొద్ద ఉంచుకొనకూడదు; 14 చెవిటివాని తిట్టకూడదు, గ్రుడ్డివాని
యెదుట అడ్డము వేయకూడదు; నీ దేవునికి భయపడవలెను, నేను యెహోవాను. 15 అన్యాయపు తీర్పు తీర్చకూడదు, బీదవాడని పక్ష
పాతము చేయకూడదు, గొప్పవాడని అభిమానము చూపకూడదు; న్యాయమునుబట్టి నీ పొరుగువానికి తీర్పు తీర్చవలెను. 6 నీప్రజలలో
కొండెములాడుచు ఇంటింటికి తిరుగకూడదు,నీ సహోదరునికి ప్రాణహాని చేయ చూడకూడదు,నేను యెహోవాను. 17 నీ హృదయములో
నీ సహోదరుని మీద పగపట్టకూడదు, నీ పొరుగువాని పాపము నీ మీదికి రాకుండునట్లు నీవు తప్పక వానిని గద్దింపవలెను. 18 కీడుకు
ప్రతికీడు చేయకూడదు, నీ ప్రజలమీద కోపముంచుకొనక నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను, నేను యెహోవాను. 19 మీరు
నా కట్టడలను ఆచరింపవలెను; నీ జంతువులను ఇతర జాతిజంతువులను కలియనీయకూడదు; నీ పొలములో వేరు వేరు జాతుల
విత్తనములు చల్లకూడదు; బొచ్చును నారయు కలిసినబట్ట వేసికొనకూడదు. 20 ఒకనికి ప్రధానము చేయబడిన దాసి, వెలయిచ్చి
విమోచింప బడకుండగానేమి ఊరక విడిపింపబడకుండగానేమి ఒకడు దానితో శయనించి వీర్యస్ఖలనము చేసిన యెడల వారిని శిక్షింప
వలెను. అది విడిపింపబడలేదు గనుక వారికి మరణశిక్ష విధింపకూడదు. 21 అతడు అపరాధ పరిహారార్థబలిని, అనగా అపరాధ
పరిహారార్థబలియగు పొట్టేలును ప్రత్యక్షపు గుడారముయొక్క ద్వారమునకు యెహోవా సన్నిధికి తీసికొనిరావలెను. 22 అప్పుడు
యాజకుడు అతడు చేసిన పాపమును బట్టి పాపపరిహారార్థబలియగు పొట్టేలువలన యెహోవా సన్నిధిని అతని నిమిత్తము ప్రాయశ్చిత్తము
చేయవలెను. దీనివలన అతడు చేసిన పాపము విషయమై అతనికి క్షమాపణ కలుగును. 23 మీరు ఆ దేశమునకు వచ్చి ఆహారమునకై
నానావిధములైన చెట్లను నాటినప్పుడు వాటి పండ్లను అపవిత్రముగా ఎంచవలెను. వాటి కాపు మీకు ఎక్కువగా ఉండునట్లు అవి
మూడు సంవత్సరములవరకు మీకు అపవిత్రముగా ఉండవలెను, వాటిని తినకూడదు. 24 నాలుగవ సంవత్సరమున వాటి ఫలము
లన్నియు యెహోవాకు ప్రతిష్ఠితమైన స్తుతియాగద్రవ్యములగును; అయిదవ సంవత్సరమున వాటి ఫలములను తినవచ్చును; 25 నేను
మీ దేవుడనైన యెహోవాను. 26 రక్తము కూడినదేదియు తినకూడదు, శకునములు చూడకూడదు, మంత్రయోగములు చేయకూడదు,
27 మీ నుదుటి వెండ్రుకలను గుండ్రముగా కత్తిరింపకూడదు, నీ గడ్డపు ప్రక్కలను గొరకకూడదు, 28 చచ్చినవారికొరకు మీ
దేహమును చీరుకొనకూడదు, పచ్చబొట్లు మీ దేహమునకు పొడుచుకొనకూడదు; నేను మీ దేవుడనైన యెహోవాను. 29 మీ దేశము
వ్యభిచరింపకయు దుష్కామ ప్రవర్తనతో నిండకయుఉండునట్లు నీ కుమార్తె వ్యభిచారిణియగుటకై ఆమెను వేశ్యగా చేయకూడదు30 నేను
నియమించిన విశ్రాంతి దినములను మీరు ఆచరింపవలెను నా పరిశుద్ధస్థలమను మన్నింపవలెను; నేను యెహోవాను. 31 కర్ణపిశాచి

గలవారి దగ్గరకు పోకూడదు, సోదెగాండ్రను వెదకి వారివలన అపవిత్రత కలుగజేసికొనకూడదు; నేను మీ దేవుడనైన యెహోవాను.
32 తల నెరసినవానియెదుట లేచి ముసలివాని ముఖమును ఘనపరచి నీ దేవునికి భయపడవలెను; నేను యెహోవాను. 33 మీ
దేశమందు పరదేశి నీ మధ్య నివసించునప్పుడు వానిని బాధింపకూడదు, 34 మీ మధ్య నివసించు పరదేశిని మీలో పుట్టినవానివలె
ఎంచవలెను, నిన్నువలె వానిని ప్రేమింపవలెను, ఐగుప్తుదేశములో మీరు పరదేశులై యుంటిరి; నేను మీ దేవుడనైన యెహోవాను.
35 తీర్పు తీర్చునప్పుడు కొలతలోగాని తూనికెలోగాని పరిమాణములో గాని మీరు అన్యాయము చేయకూడదు. 36 న్యాయమైన
త్రాసులు న్యాయమైన గుండ్లు న్యాయమైన తూము న్యాయమైనపడి మీకుండవలెను; నేను ఐగుప్తుదేశములో నుండి మిమ్మును రప్పించిన
మీ దేవుడనైన యెహోవాను. 37 కాగా మీరు నా కట్టడలన్నిటిని నా విధులన్నిటిని అనుసరించి నడుచుకొనవలెను; నేను యెహోవాను.

**Leviticus 19 :*laws*** 19:1 And the LORD spake unto Moses, saying, 19:2 Speak unto all the congregation of the children of Israel, and say unto them, Ye shall be holy: for I the LORD your God *am* holy. 19:3 Ye shall fear every man his mother, and his father, and keep my sabbaths: I *am* the LORD your God. 19:4 Turn ye not unto idols, nor make to yourselves molten gods: I *am* the LORD your God. 19:5 And if ye offer a sacrifice of peace offerings unto the LORD, ye shall offer it at your own will. 19:6 It shall be eaten the same day ye offer it, and on the morrow: and if ought remain until the third day, it shall be burnt in the fire. 19:7 And if it be eaten at all on the third day, it *is* abominable; it shall not be accepted. 19:8 Therefore *every one* that eateth it shall bear his iniquity, because he hath profaned the hallowed thing of the LORD: and that soul shall be cut off from among his people. 19:9 And when ye reap the harvest of your land, thou shalt not wholly reap the corners of thy field, neither shalt thou gather the gleanings of thy harvest. 19:10 And thou shalt not glean thy vineyard, neither shalt thou gather *every* grape of thy vineyard; thou shalt leave them for the poor and stranger: I *am* the LORD your God. 19:11 Ye shall not steal, neither deal falsely, neither lie one to another. 19:12 And ye shall not swear by my name falsely, neither shalt thou profane the name of thy God: I *am* the LORD. 19:13 Thou shalt not defraud thy neighbour, neither rob *him:* the wages of him that is hired shall not abide with thee all night until the morning. 19:14 Thou shalt not curse the deaf, nor put a stumblingblock before the blind, but shalt fear thy God: I *am* the LORD. 19:15 Ye shall do no unrighteousness in judgment: thou shalt not respect the person of the poor, nor honour the person of the mighty: *but* in righteousness shalt thou judge thy neighbour. 19:16 Thou shalt not go up and down *as* a talebearer among thy people: neither shalt thou stand against the blood of thy neighbour: I *am* the LORD. 19:17 Thou shalt not hate thy brother in thine heart: thou shalt in any wise rebuke thy neighbour, and not suffer sin upon him. 19:18 Thou shalt not avenge, nor bear any grudge against the children of thy people, but thou shalt love thy neighbour as thyself: I *am* the LORD. 19:19 Ye shall keep my statutes. Thou shalt not let thy cattle gender with a diverse kind: thou shalt not sow thy field with mingled seed: neither shall a garment mingled of linen and woollen come upon thee. 19:20 And whosoever lieth carnally with a woman, that *is* a bondmaid, betrothed to an husband, and not at all redeemed, nor freedom given her; she shall be scourged; they shall not be put to death, because she was not free. 19:21 And he shall bring his trespass offering unto the LORD, unto the door of the tabernacle of the congregation, *even* a ram for a trespass offering. 19:22 And the priest shall make an atonement for him with the ram of the trespass offering before the LORD for his sin which he hath done: and the sin which he hath done shall be forgiven him. 19:23 And when ye shall come into the land, and shall have planted all manner of trees for food, then ye shall count the fruit thereof as uncircumcised: three years shall it be as uncircumcised unto you: it shall not be eaten of. 19:24 But in the fourth year all the fruit thereof shall be holy to praise the LORD *withal.* 19:25 And in the fifth year shall ye eat of the fruit thereof, that it may yield unto you the increase thereof: I *am* the LORD your God. 19:26 Ye shall not eat *any thing* with the blood: neither shall ye use enchantment, nor observe times. 19:27 Ye shall not round the corners of your heads, neither shalt thou mar the corners of thy beard. 19:28 Ye shall not make any cuttings in your flesh for the dead, nor print any marks upon you: I *am* the LORD. 19:29 Do not prostitute thy daughter, to cause her to be a whore; lest the land fall to whoredom, and the land become full of wickedness. 19:30 Ye shall keep my sabbaths, and reverence my sanctuary: I *am* the LORD. 19:31 Regard not them that have familiar spirits, neither seek after wizards, to be defiled by them: I *am* the LORD your God. 19:32 Thou shalt rise up before the hoary head, and honour the face of the old man, and fear thy God: I *am* the LORD. 19:33 And if a stranger sojourn with thee in your land, ye shall not vex him. 19:34 *But* the stranger that dwelleth with you shall be unto you as one born among you, and thou shalt love him as thyself; for ye were strangers in the land of Egypt: I *am* the LORD your God. 19:35 Ye shall do no unrighteousness in judgment, in meteyard, in weight, or in measure. 19:36 Just balances, just weights, a just ephah, and a just hin, shall ye have: I *am* the LORD your God, which brought you out of the land of Egypt. 19:37 Therefore shall ye observe all my statutes, and all my judgments, and do them: I *am* the LORD.

# లేవీయ కాండము 20వ అధ్యాయము

## పాపానికి శిక్ష

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – 2 ఇశ్రాయేలీయులలోనేగాని ఇశ్రాయేలు
ప్రజలలో నివసించు పరదేశులలోనేగాని యొకడు ఏమాత్రమును తన సంతానమును మోలెకుకు ఇచ్చినయెడల వానికి మరణశిక్ష
విధింపవలెను మీ దేశప్రజలు రాళ్లతో వాని కొట్టవలెను. 3 ఆ మనుష్యుడు నా పరిశుద్ధస్థలమును అపవిత్రపరచి నా పరిశుద్ధ

నామమును అపవిత్రపరచుటకు తన సంతానమును మోలెకుకు ఇచ్చెను గనుక నేను వానికి విరోధినై ప్రజలలోనుండి వాని కొట్టివేతును.
4 మరియు ఆ మనుష్యుడు తన సంతానమును మోలెకుకు ఇచ్చుచుండగా మీ దేశ ప్రజలు వాని చంపక, 5 చూచి చూడనట్లు తమ
కన్నులు మూసికొనినయెడల నేను వానికిని వాని కుటుంబమునకును విరోధినై వానిని మోలెకుతో వ్యభిచరించుటకు వాని తరిమి
వ్యభిచారము చేయు వారినందరిని ప్రజలలోనుండి కొట్టివేతును. 6 మరియు కర్ణపిశాచిగలవారితోను సోదెగాండ్రతోను వ్యభిచరించుటకు
వారి తట్టు తిరుగువాడెవడో నేను వానికి విరోధినై ప్రజలలో నుండి వాని కొట్టివేతును. 7 కావున మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొని
పరిశుద్ధులై యుండుడి నేను మీ దేవుడనైన యెహోవాను. 8 మీరు నా కట్టడలను ఆచరించి వాటిని అనుసరింపవలెను, నేను మిమ్మును
పరిశుద్ధపరచు యెహోవాను. 9 ఎవడు తన తండ్రినైనను తన తల్లినైనను దూషించునో వానికి మరణశిక్ష విధింపవలెను. వాడు తన
తండ్రినో తల్లినో దూషించెను గనుక తన శిక్షకు తానే కారకుడు.

**Leviticus 20 :*Law against sacrificing children to Moloch, Of children that curse their parents.*** 20:1 And the LORD spake unto Moses, saying, 20:2 Again, thou shalt say to the children of Israel, Whosoever *he be*
of the children of Israel, or of the strangers that sojourn in Israel, that giveth *any* of his seed unto Molech; he shall surely be put to
death: the people of the land shall stone him with stones. 20:3 And I will set my face against that man, and will cut him off from
among his people; because he hath given of his seed unto Molech, to defile my sanctuary, and to profane my holy name. 20:4
And if the people of the land do any ways hide their eyes from the man, when he giveth of his seed unto Molech, and kill him
not: 20:5 Then I will set my face against that man, and against his family, and will cut him off, and all that go a whoring after
him, to commit whoredom with Molech, from among their people. 20:6 And the soul that turneth after such as have familiar
spirits, and after wizards, to go a whoring after them, I will even set my face against that soul, and will cut him off from among
his people. 20:7 Sanctify yourselves therefore, and be ye holy: for I *am* the LORD your God. 20:8 And ye shall keep my statutes,
and do them: I *am* the LORD which sanctify you. 20:9 For every one that curseth his father or his mother shall be surely put to
death: he hath cursed his father or his mother; his blood *shall be* upon him.

## వ్యభిచారానికి సంభంధించి

10 పరుని భార్యతో వ్యభిచరించినవానికి, అనగా తన పొరుగు వాని భార్యతో వ్యభిచరించినవానికిని ఆ వ్యభిచారిణికిని
మరణశిక్ష విధింపవలెను. 11 తన తండ్రి భార్యతో శయనించిన వాడు తన తండ్రి మానాచ్ఛాదనమును తీసెను వారిద్దరికిని మరణశిక్ష
విధింపవలెను. 12 వారు వారి వరసలు తప్పిరి వారి ప్రాణాపరాధము వారి మీదనుండును. 13 ఒకడు స్త్రీతో శయనించినట్టు
పురుషునితో శయనించిన యెడల వారిద్దరు హేయక్రియను చేసిరి గనుక వారికి మరణశిక్ష విధింపవలెను తమ శిక్షకు తామే కారకులు.
14 ఒకడు స్త్రీని ఆమె తల్లిని పెండ్లి చేసికొనిన యెడల అది దుష్కామ ప్రవర్తన. దుష్కామ ప్రవర్తన మీ మధ్యనుండకుండ వానిని వారిని
అగ్నితో కాల్చవలెను. 15 జంతుశయనము చేయువానికి మరణశిక్ష విధింపవలెను ఆ జంతువును చంపవలెను. 16 స్త్రీ తన్ను జంతువు
పొందునట్లు దాని సమీపించినయెడల ఆ స్త్రీకిని ఆ జంతువుకును మరణమే విధి ఆమెను దానిని చంపవలెను తమ శిక్షకు తామే
కారకులు. 17 ఒకడు తన సహోదరిని, అనగా తన తండ్రి కుమార్తెనేగాని తన తల్లి కుమార్తెనేగాని చేర్చుకొని ఆమె దిసమొలను వాడును
వాని దిసమొలను ఆమెయు చూచిన యెడల అది దురనురాగము. వారికిని తమ జనులయెదుట మరణశిక్ష విధింపవలెను. వాడు తన
సహోదరిని మానాచ్ఛాదనమును తీసెను తన దోషశిక్షను తాను భరించును. 18 కడగానున్న స్త్రీతో శయనించి ఆమె మానాచ్ఛాదనమును
తీసినవాడు ఆమె రక్తధారాచ్ఛాదనమును తీసెను ఆమె తన రక్తధారాచ్ఛాదనమును తీసివేసెను వారి ప్రజలలోనుండి వారిద్దరిని కొట్టి
వేయవలెను. 19 నీ తల్లి సహోదరి మానాచ్ఛాదనమునేగాని నీ తండ్రి సహోదరి మానాచ్ఛాదనమునేగాని తీయకూడదు తీసినవాడు తన
రక్తసంబంధియొక్క మానాచ్ఛాదనమును తీసెను వారు తమ దోషశిక్షను భరించెదరు. 20 పినతల్లితోనేగాని పెత్తల్లితోనే గాని శయనించి
నవాడు తన తల్లిదండ్రుల సహోదరుల మానాచ్ఛాదనమును తీసెను, వారు తమ పాపశిక్షను భరించెదరు సంతానహీనులై మరణ
మగుదురు. 21 ఒకడు తన సహోదరుని భార్యను చేర్చుకొనిన యెడల అది హేయము. వాడు తన సహోదరుని మానాచ్ఛాదనమును
తీసెను వారు సంతానహీనులై యుందురు. 22 కాబట్టి మీరు నివసించునట్లు నేను ఏ దేశమునకు మిమ్మును తీసికొని పోవుచున్నానో
ఆ దేశము మిమ్మును కక్కివేయకుండునట్లు మీరు నా కట్టడలన్నిటిని నా విధులన్నిటిని అనుసరించి నడుచుకొనవలెను. 23 నేను
మీ యెదుటనుండి వెళ్లగొట్టుచున్న జనముల ఆచారములను బట్టి నడచుకొనకూడదు. వారు అట్టి క్రియలన్నియు చేసిరి గనుక నేను
వారియందు అసహ్యపడితిని. 24 నేను మీతో చెప్పినమాట యిదే – మీరు వారి భూమిని స్వాస్థ్యముగా పొందుదురు అది, అనగా

పాలు తేనెలు ప్రవహించు ఆ దేశము, మీకు స్వాస్థ్యముగా ఉండునట్లు దాని మీకిచ్చెదను. జనములలో నుండి మిమ్మును వేరుపరచిన
మీ దేవుడైన యెహోవాను నేనే. 25 కావున మీరు పవిత్ర జంతువులకును అపవిత్ర జంతువులకును పవిత్ర పక్షులకును అపవిత్ర
పక్షులకును విభజన చేయవలెను. అపవిత్రమైనదని నేను మీకు వేరుచేసిన యే జంతువులవలననేగాని, యే పక్షివలననేగాని, నేలమీద
ప్రాకు దేనివలననేగాని మిమ్మును మీరు అపవిత్రపరచుకొన కూడదు. 26 మీరు నాకు పరిశుద్ధులైయుండవలెను. యెహోవా అను నేను
పరిశుద్ధుడను. మీరు నావారై యుండునట్లు అన్యజనులలో నుండి మిమ్మును వేరుపరచితిని. 27 పురుషునియందేమి స్త్రీయందేమి కర్ణ
పిశాచియైనను– సోదెయైనను ఉండినయెడలవారికి మరణశిక్ష విధింపవలెను, వారిని రాళ్లతో కొట్టవలెను. తమ శిక్షకు తామే కారకులు.

***Laws repeated, Holiness enjoined.*** 20:10 And the man that committeth adultery with *another* man's wife, *even he* that committeth adultery with his neighbour's wife, the adulterer and the adulteress shall surely be put to death. 20:11 And the man that lieth with his father's wife hath uncovered his father's nakedness: both of them shall surely be put to death; their blood *shall be* upon them. 20:12 And if a man lie with his daughter in law, both of them shall surely be put to death: they have wrought confusion; their blood *shall be* upon them. 20:13 If a man also lie with mankind, as he lieth with a woman, both of them have committed an abomination: they shall surely be put to death; their blood *shall be* upon them. 20:14 And if a man take a wife and her mother, it *is* wickedness: they shall be burnt with fire, both he and they; that there be no wickedness among you. 20:15 And if a man lie with a beast, he shall surely be put to death: and ye shall slay the beast. 20:16 And if a woman approach unto any beast, and lie down thereto, thou shalt kill the woman, and the beast: they shall surely be put to death; their blood *shall be* upon them. 20:17 And if a man shall take his sister, his father's daughter, or his mother's daughter, and see her nakedness, and she see his nakedness; it *is* a wicked thing; and they shall be cut off in the sight of their people: he hath uncovered his sister's nakedness; he shall bear his iniquity. 20:18 And if a man shall lie with a woman having her sickness, and shall uncover her nakedness; he hath discovered her fountain, and she hath uncovered the fountain of her blood: and both of them shall be cut off from among their people. 20:19 And thou shalt not uncover the nakedness of thy mother's sister, nor of thy father's sister: for he uncovereth his near kin: they shall bear their iniquity. 20:20 And if a man shall lie with his uncle's wife, he hath uncovered his uncle's nakedness: they shall bear their sin; they shall die childless. 20:21 And if a man shall take his brother's wife, it *is* an unclean thing: he hath uncovered his brother's nakedness; they shall be childless. 20:22 Ye shall therefore keep all my statutes, and all my judgments, and do them: that the land, whither I bring you to dwell therein, spue you not out. 20:23 And ye shall not walk in the manners of the nation, which I cast out before you: for they committed all these things, and therefore I abhorred them. 20:24 But I have said unto you, Ye shall inherit their land, and I will give it unto you to possess it, a land that floweth with milk and honey: I *am* the LORD your God, which have separated you from *other* people. 20:25 Ye shall therefore put difference between clean beasts and unclean, and between unclean fowls and clean: and ye shall not make your souls abominable by beast, or by fowl, or by any manner of living thing that creepeth on the ground, which I have separated from you as unclean. 20:26 And ye shall be holy unto me: for I the LORD *am* holy, and have severed you from *other* people, that ye should be mine. 20:27 A man also or woman that hath a familiar spirit, or that is a wizard, shall surely be put to death: they shall stone them with stones: their blood *shall be* upon them.

# లేవీయ కాండము 21వ అధ్యాయము

## యాజకులు దేవునికి ప్రతిష్ఠితమైనవారుగా ఉండవలెను

1 మరియు యెహోవా మోషేతో ఇట్లనెను. 2 యాజకులగు అహరోను కుమారులతో ఇట్లనుము – మీలో ఎవడును తన
ప్రజలలో శవమును ముట్టుట వలన తన్ను అపవిత్ర పరచుకొనరాదు. అయితే తనకు సమీప రక్తసంబంధులు, అనగా తన తల్లి,
తండ్రి, కుమారుడు, కుమార్తె, సహోదరుడు, 3 తనకు సమీపముగానున్న శుద్ధ సహోదరియగు అవివాహిత కన్యక, అను వీరియొక్క
శవమునుబట్టి తన్ను అపవిత్రతపరచుకొనవచ్చును. 4 అతడు తన ప్రజలలో యజమానుడు గనుక తన్ను అపవిత్ర పరచుకొని
సామాన్యునిగా చేసికొనరాదు. 5 వారు తమ తలలు బోడిచేసికొనరాదు. గడ్డపు ప్రక్కలను క్షౌరము చేసికొనరాదు, కత్తితో దేహమును
కోసికొనరాదు. 6 వారు తమ దేవునికి ప్రతిష్ఠితమైనవారుగా ఉండవలెను. కావున వారు తమ దేవుని నామమును అపవిత్రపరచరాదు.
ఏలయనగా వారు తమ దేవునికి ఆహారమును, అనగా యెహోవాకు హోమద్రవ్యములను అర్పించువారు; కావున వారు పరిశుద్ధులై
యుండవలెను. 7 వారు జార స్త్రీనే గాని భ్రష్టురాలినేగాని పెండ్లిచేసికొనకూడదు, పెనిమిటిని విడనాడిన స్త్రీని పెండ్లిచేసికొన కూడదు.
ఏలయనగా యాజకుడు తన దేవునికి ప్రతిష్ఠితుడు. 8 అతడు నీ దేవునికి ఆహారమును అర్పించువాడు గనుక నీవు అతని పరిశుద్ధపరచ
వలెను. మిమ్మును పరిశుద్ధపరచు యెహోవా అను నేను పరిశుద్ధుడను గనుక అతడు మీ దృష్టికి పరిశుద్ధుడు కావలెను. 9 మరియు
యాజకుని కుమార్తె జారత్వము వలన తన్ను అపవిత్ర పరచుకొనిన యెడల ఆమె తన తండ్రిని అపవిత్రపరచునది. అగ్నితో ఆమెను
దహింపవలెను. 10 ప్రధానయాజకుడగుటకై తన సహోదరులలో ఎవరి తలమీద అభిషేక తైలము పోయబడునో, యాజకవస్త్రములు
వేసికొనుటకు ఎవరు ప్రతిష్ఠింపబడునో అతడు తన తల కప్పును తీయరాదు; తన బట్టలను చింపుకొనరాదు; 11 అతడు శవము దగ్గరకు
పోరాదు; తన తండ్రి శవమువలనే గాని తన తల్లి శమువలననేగాని తన్ను అపవిత్ర పరచుకొనరాదు. 12 దేవుని అభిషేకతైలము అనెడు

కిరీటముగా అతని  మీద ఉండును గనుక అతడు పరిశుద్ధమందిరమును విడిచి వెళ్లరాదు; తన దేవుని పరిశుద్ధమందిరమును అపవిత్ర
పరచరాదు; నేను యెహోవాను 13  అతడు కన్యకను పెండ్లిచేసి  కొనవలెను. 14 విధవరాలినైనను విడనాడబడినదానినైనను  భ్రష్టురాలి
నైనను, అనగా జారస్త్రీనైనను అట్టివారిని  పెండ్లిచేసికొనక తన ప్రజలలోని కన్యకనే   పెండ్లిచేసికొనవలెను.  15 యెహోవా అను నేను
అతని పరిశుద్ధపరచువాడను  గనుక అతడు తన ప్రజలలో తన సంతానమును అపవిత్రపరచకూడదని వారితో చెప్పుము. 16మరియు
యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను.  – నీవు అహరోనుతో ఇట్లనుము – 17 నీ సంతతివారిలో  ఒకనికి కళంకమేదైనను కలిగిన
యెడల అతడు తన దేవునికి ఆహారము అర్పించుటకు   సమీపింపకూడదు.   18 ఏలయనగా  ఎవనియందు కళంకముండునో వాడు
గ్రుడ్డివాడేగాని కుంటివాడేగాని ముక్కిడివాడేగాని విపరీతమైన అవయవముగలవాడేగాని  19 కాలైనను చేయినైనను విరిగినవాడే   గాని
20 గూనివాడేగాని గుజ్జువాడేగాని  కంటిలో పువ్వు గలవాడేగాని గజ్జిగలవాడేగాని చిరుగుడుగలవాడేగాని వృషణములు నలిగినవాడేగాని
సమీపింపకూడదు.  21 యాజకుడైన అహరోను సంతానములో కళంకముగల యే మనుష్యుడును యెహోవాకు హోమ ద్రవ్యములను
అర్పించుటకు సమీపింపకూడదు. అతడు కళంకముగలవాడు; అట్టివాడు తన దేవునికి ఆహారము అర్పించుటకు సమీపింప కూడదు.
22 అతి  పరిశుద్ధమైనవేగాని,  పరిశుద్ధమైనవేగాని,   తన దేవునికి  అర్పింపబడు  ఏ ఆహార  వస్తువులనైనను  అతడు   తినవచ్చును.
23  మెట్టుకు అతడు కళంకము గలవాడు గనుక అడ్డ తెరయెదుటికి చేరకూడదు; బలిపీఠమును సమీపింపకూడదు;   వారిని పరిశుద్ధ
స్థలములను అపవిత్రపరచుకూడదు;   వారిని పరిశుద్ధపరచు యెహోవాను నేనే   అని వారితో చెప్పుము. అట్లు మోషే అహరోనుతోను,
అతని కుమారులతోను ఇశ్రాయేలీయులందరితోను చెప్పెను.

**Leviticus 21:** ***Laws concerning the priests*** 21:1 And the LORD said unto Moses, Speak unto the priests the sons of Aaron, and say unto them, There shall none be defiled for the dead among his people: 21:2 But for his kin, that is near unto him, *that is,* for his mother, and for his father, and for his son, and for his daughter, and for his brother, 21:3 And for his sister a virgin, that is nigh unto him, which hath had no husband; for her may he be defiled. 21:4 *But* he shall not defile himself, *being* a chief man among his people, to profane himself. 21:5 They shall not make baldness upon their head, neither shall they shave off the corner of their beard, nor make any cuttings in their flesh. 21:6 They shall be holy unto their God, and not profane the name of their God: for the offerings of the LORD made by fire, *and* the bread of their God, they do offer: therefore they shall be holy. 21:7 They shall not take a wife *that is* a whore, or profane; neither shall they take a woman put away from her husband: for he *is* holy unto his God. 21:8 Thou shalt sanctify him therefore; for he offereth the bread of thy God: he shall be holy unto thee: for I the LORD, which sanctify you, *am* holy. 21:9 And the daughter of any priest, if she profane herself by playing the whore, she profaneth her father: she shall be burnt with fire. 21:10 And *he that is* the high priest among his brethren, upon whose head the anointing oil was poured, and that is consecrated to put on the garments, shall not uncover his head, nor rend his clothes; 21:11 Neither shall he go in to any dead body, nor defile himself for his father, or for his mother; 21:12 Neither shall he go out of the sanctuary, nor profane the sanctuary of his God; for the crown of the anointing oil of his God *is* upon him: I *am* the LORD. 21:13 And he shall take a wife in her virginity. 21:14 A widow, or a divorced woman, or profane, *or* an harlot, these shall he not take: but he shall take a virgin of his own people to wife. 21:15 Neither shall he profane his seed among his people: for I the LORD do sanctify him. 21:16 And the LORD spake unto Moses, saying, 21:17 Speak unto Aaron, saying, Whosoever *he be* of thy seed in their generations that hath *any* blemish, let him not approach to offer the bread of his God. 21:18 For whatsoever man *he be* that hath a blemish, he shall not approach: a blind man, or a lame, or he that hath a flat nose, or any thing superfluous, 21:19 Or a man that is brokenfooted, or brokenhanded, 21:20 Or crookbackt, or a dwarf, or that hath a blemish in his eye, or be scurvy, or scabbed, or hath his stones broken; 21:21 No man that hath a blemish of the seed of Aaron the priest shall come nigh to offer the offerings of the LORD made by fire: he hath a blemish; he shall not come nigh to offer the bread of his God. 21:22 He shall eat the bread of his God, *both* of the most holy, and of the holy. 21:23 Only he shall not go in unto the vail, nor come nigh unto the altar, because he hath a blemish; that he profane not my sanctuaries: for I the LORD do sanctify them. 21:24 And Moses told *it* unto Aaron, and to his sons, and unto all the children of Israel.

# లేవీయ కాండము 22వ అధ్యాయము

## ప్రతిష్ఠించువాటి పవిత్రత

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను.  – 2 ఇశ్రాయేలీయులు నాకు ప్రతిష్ఠించువాటి వలన అహరోనును అతని
కుమారులును నా పరిశుద్ధనామమును అపవిత్రపరపకుండునట్లు వారు  ఆ పరిశుద్ధమైన వాటిని ప్రతిష్ఠితములుగా ఎంచవలెనని వారితో
చెప్పుము;  నేను యెహోవాను. 3 నీవు వారితో ఇట్లనుము –   మీ తరతరములకు మీ సమస్త సంతానములలో ఒకడు అపవిత్రత గల
వాడై, ఇశ్రాయేలీయులు   యెహోవాకు ప్రతిష్ఠించువాటిని  సమీపించిన యెడల అట్టివాడు నా సన్నిధిని ఉండకుండ కొట్టివేయబడును;
నేను యెహోవాను.  4 అహరోను సంతానములో ఒకనికి కుష్ఠయినను స్రావమైనను   కలిగిన యెడల అట్టివాడు పవిత్రత పొందువరకు
ప్రతిష్ఠితమైనవాటిలో దేనిని తినకూడదు. శవమువలని అపవిత్రతగల దేనినైనను ముట్టువాడును స్ఖలితవీర్యుడును,    5 అపవిత్రమైన

పురుగునేమి యేదో ఒక అపవిత్రత వలన అపవిత్రుడైన మనుష్యునినేమి ముట్టువాడును,అట్టి అపవిత్రత తగిలినవాడును సాయంకాలము వరకు అపవిత్రుడగును. 6 అతడు నీళ్లతో తన దేహమును కడుగుకొనువరకు ప్రతిష్ఠిత మైనవాటిని తినకూడదు. 7 సూర్యుడు అస్తమించి నప్పుడు అతడు పవిత్రుడగును; తరువాత అతడు ప్రతిష్ఠితమైనవాటిని తినవచ్చును,అవి వానికి ఆహారమే గదా. 8అతడు కళేబరమునైనను చీల్చబడినదానినైనను తిని దానివలన అపవిత్రపరచుకొనకూడదు; నేను యెహోవాను. 9 కాబట్టి నేను విధించిన విధిని అపవిత్రపరచి, దాని పాపభారమును మోసికొని దానివలన చావకుండునట్లు ఈ విధిని ఆచరించవలెను; నేను వారిని పరిశుద్ధపరచు యెహోవాను. 10 అన్యుడు ప్రతిష్ఠితమైనదానిని తినకూడదు, యాజకుని యింట నివసించు అన్యుడేగాని జీతగాడేగాని ప్రతిష్ఠితమైనదానిని తినకూడదు, 11 అయితే యాజకుడు క్రయధనమిచ్చి కొనినవాడును అతని యింట పుట్టినవాడును అతడు తిను ఆహారమును తినవచ్చును. 12 యాజకుని కుమార్తె అన్యునికియ్యబడిన యెడల ఆమె ప్రతిష్ఠితమైనవాటిలో ప్రతిష్ఠార్పణమును తినకూడదు. 13 యాజకుని కుమార్తె లలో విధవరాలేకాని విడనాడబడినదే కాని సంతానము లేనియెడల ఆమె తన బాల్యమందువలె తన తండ్రి యింటికి తిరిగి చేరి తన తండ్రి ఆహారమును తినవచ్చునుగాని అన్యుడెవడును దాని తినకూడదు. 14 ఒకడు పొరబాటున ప్రతిష్ఠితమైనదానిని తినిన యెడల వాడు ఆ ప్రతిష్ఠితమైనదానిలో అయిదవవంతు కలిపి దానితో యాజకునికియ్యవలెను. 15 ఇశ్రాయేలీయులు ప్రతిష్ఠితమైనవాటిని తినుట వలన అపరాధమును భరింపకుండునట్లు తాము యెహోవాకు ప్రతిష్ఠించు పరిశుద్ధద్రవ్యములను అపవిత్రపరచకూడదు. 16 నేను వాటిని పరిశుద్ధపరచు యెహోవాననని చెప్పుము.మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను

## అంగీకరింపబడని అర్పణలు

17 – నీవు అహరోనుతోను అతని కుమారులతోను ఇశ్రశాయేలీయులందరితోను ఇట్లు చెప్పుము – 18 ఇశ్రాయేలీయుల యింటివారిలోనేగాని ఇశ్రాయేలీయులలో నివసించు పరదేశులలోనేగాని యెవడు యెహోవాకు దహనబలిగా స్వేచ్ఛార్పణములనైనను మ్రొక్కుబళ్లనైనను అర్పించునో 19 వాడు అంగీకరింపబడినట్లు, గోవులలో నుండి యైనను గొఱ్ఱమేకలలో నుండియైనను దోషములేని మగదానిని అర్పింపవలెను. 20 దేనికి కళంకముండునో దానిని అర్పింపకూడదు; అది మీ పక్షముగా అంగీకరింపబడదు. 21 ఒకడు మ్రొక్కుబడిని చెల్లించుటకేగాని స్వేచ్ఛార్పణము అర్పించుటకేగాని సమాధానబలిరూపముగా గోవునైనను గొఱ్ఱనైనను మేకనైనను యెహోవాకు తెచ్చినప్పుడు అది అంగీకరింప బడునట్లు దోషము లేనిదై యుండవలెను; దానిలో కళంకమేదియు నుండకూడదు. 22 గ్రుడ్డిదేమి కుంటిదేమి కొరతగలదేమి గడ్డగలదేమి గజ్జిరోగముగలదేమి చిరుగుడుగలదేమి అట్టివాటిని యెహోవాకు అర్పింకూడదు; వాటిలో దేనిని బలిపీఠము మీద యెహోవాకు హోమము చేయకూడదు. 23 కురూపియైన కోడెనైనను గొఱ్ఱ మేకలమందలోని దాని నైనను స్వేచ్ఛార్పణముగా అర్పింవచ్చునుగాని అది మ్రొక్కుబడిగా అంగీకరింపబడదు. 24 విత్తులు నులిపిన దానినేగాని విరిగినదానినేగాని చితికిన దానినేగాని కోయబడినదానినేగాని యెహోవాకు అర్పింపకూడదు; మీ దేశములో అట్టి కార్యము చేయకూడదు; 25 పరదేశి చేతి నుండి అట్టివాటిలో దేనిని తీసికొని మీ దేవునికి ఆహారముగా అర్పింపకూడదు; అవి లోపము గలవి, వాటికి కళంకము లుండును, అవి మీ పక్షముగా అంగీకరింపబడవని చెప్పుము. 26 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను – దూడయేగాని, గొఱ్ఱపిల్ల యేగాని, మేకపిల్లయేగాని, పుట్టినప్పుడు అది యేడు దినములు దాని తల్లితో నుండవలెను. 27 ఎనిమిదవనాడు మొదలుకొని అది యెహోవాకు హోమముగా అంగీకరింపతగును. 28 అయితే అది ఆవైనను గొఱ్ఱమేకలలోనిదైనను మీరు దానిని దానిపిల్లను ఒక్కనాడే వధింపకూడదు. 29 మీరు కృతజ్ఞబలియగు పశువును వధించినప్పుడు అది మీకొరకు అంగీకరింపబడునట్లుగా దానిని అర్పింపవలెను. 30 ఆనాడే దాని తినివేయవలెను; మరునాటి వరకు దానిలో కొంచెమైనను మిగిలింపకూడదు; నేను యెహోవాను. 31 మీరు నా ఆజ్ఞల ననుసరించి వాటి ప్రకారము నడుచుకొనవలెను; నేను యెహోవాను. 32 నా పరిశుద్ధనామమును అపవిత్రపరచకూడదు, నేను ఇశ్రాయేలీయులలో నన్ను పరిశుద్ధునిగా చేసికొందును; 33 నేను మిమ్మును పరిశుద్ధపరచు యెహోవాను. నేను మీకు దేవుడనై యుండునట్లు ఐగుప్తుదేశములో నుండి మిమ్మును రప్పించిన యెహోవానని చెప్పుము.

**Leviticus 22 :*Laws concerning the priests and sacrifices.*** 22:1 And the LORD spake unto Moses, saying, 22:2 Speak unto Aaron and to his sons, that they separate themselves from the holy things of the children of Israel, and that they profane not my holy name *in those things* which they hallow unto me: I *am* the LORD. 22:3 Say unto them, Whosoever *he be* of all your seed among your generations, that goeth unto the holy things, which the children of Israel hallow unto the LORD, having his uncleanness upon him, that soul shall be cut off from my presence: I *am* the LORD. 22:4 What man soever of the seed of Aaron *is* a leper, or hath a running issue; he shall not eat of the holy things, until he be clean. And whoso toucheth any thing *that is* unclean *by* the dead, or a man whose seed goeth from him; 22:5 Or whosoever toucheth any creeping thing, whereby he may be made unclean, or a man of whom he may take uncleanness, whatsoever uncleanness he hath; 22:6 The soul which hath touched any such shall be unclean until even, and shall not eat of the holy things, unless he wash his flesh with water. 22:7 And when the sun is down, he shall be clean, and shall afterward eat of the holy things; because it *is* his food. 22:8 That which dieth of itself, or is torn *with beasts,* he shall not eat to defile himself therewith: I *am* the LORD. 22:9 They shall therefore keep mine

ordinance, lest they bear sin for it, and die therefore, if they profane it: I the LORD do sanctify them. 22:10 There shall no stranger eat *of* the holy thing: a sojourner of the priest, or an hired servant, shall not eat *of* the holy thing. 22:11 But if the priest buy *any* soul with his money, he shall eat of it, and he that is born in his house: they shall eat of his meat. 22:12 If the priest's daughter also be *married* unto a stranger, she may not eat of an offering of the holy things. 22:13 But if the priest's daughter be a widow, or divorced, and have no child, and is returned unto her father's house, as in her youth, she shall eat of her father's meat: but there shall no stranger eat thereof. 22:14 And if a man eat *of* the holy thing unwittingly, then he shall put the fifth *part* thereof unto it, and shall give *it* unto the priest with the holy thing. 22:15 And they shall not profane the holy things of the children of Israel, which they offer unto the LORD; 22:16 Or suffer them to bear the iniquity of trespass, when they eat their holy things: for I the LORD do sanctify them. 22:17 And the LORD spake unto Moses, saying, 22:18 Speak unto Aaron, and to his sons, and unto all the children of Israel, and say unto them, Whatsoever *he be* of the house of Israel, or of the strangers in Israel, that will offer his oblation for all his vows, and for all his freewill offerings, which they will offer unto the LORD for a burnt offering; 22:19 *Ye shall offer* at your own will a male without blemish, of the beeves, of the sheep, or of the goats. 22:20 *But* whatsoever hath a blemish, *that* shall ye not offer: for it shall not be acceptable for you. 22:21 And whosoever offereth a sacrifice of peace offerings unto the LORD to accomplish *his* vow, or a freewill offering in beeves or sheep, it shall be perfect to be accepted; there shall be no blemish therein. 22:22 Blind, or broken, or maimed, or having a wen, or scurvy, or scabbed, ye shall not offer these unto the LORD, nor make an offering by fire of them upon the altar unto the LORD. 22:23 Either a bullock or a lamb that hath any thing superfluous or lacking in his parts, that mayest thou offer *for* a freewill offering; but for a vow it shall not be accepted. 22:24 Ye shall not offer unto the LORD that which is bruised, or crushed, or broken, or cut; neither shall ye make *any offering thereof* in your land. 22:25 Neither from a stranger's hand shall ye offer the bread of your God of any of these; because their corruption *is* in them, *and* blemishes *be* in them: they shall not be accepted for you. 22:26 And the LORD spake unto Moses, saying, 22:27 When a bullock, or a sheep, or a goat, is brought forth, then it shall be seven days under the dam; and from the eighth day and thenceforth it shall be accepted for an offering made by fire unto the LORD. 22:28 And *whether it be* cow or ewe, ye shall not kill it and her young both in one day. 22:29 And when ye will offer a sacrifice of thanksgiving unto the LORD, offer *it* at your own will. 22:30 On the same day it shall be eaten up; ye shall leave none of it until the morrow: I *am* the LORD. 22:31 Therefore shall ye keep my commandments, and do them: I *am* the LORD. 22:32 Neither shall ye profane my holy name; but I will be hallowed among the children of Israel: I *am* the LORD which hallow you, 22:33 That brought you out of the land of Egypt, to be your God: I *am* the LORD.

# లేవీయ కాండము 23వ అధ్యాయము

## యెహోవా నియమించిన పండుగ దినములు – విశ్రాంతి దినము

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – మీరు చాటింపవలసిన
యెహోవా నియామక కాలములు ఇవే; ఈ కాలములయందు మీరు పరిశుద్ధసంఘములుగా కూడవలెను; నా నియామక కాలములు
ఇవి. 3 ఆరు దినములు పనిచేయవలెను; వారము వారము ఏడవ దినము విశ్రాంతిదినము; అది పరిశుద్ధపు సంఘపు దినము.
అందులో మీరు ఏపనియైనను చేయకూడదు. మీ సమస్త నివాసముల యందు అది యెహోవా నియమించిన విశ్రాంతి దినము.

**Leviticus 23 :** ***The feasts of the Lord, The Sabbath.*** 23:1 And the LORD spake unto Moses, saying, 23:2 Speak unto the children of Israel, and say unto them, *Concerning* the feasts of the LORD, which ye shall proclaim *to be* holy convocations, *even* these *are* my feasts. 23:3 Six days shall work be done: but the seventh day *is* the sabbath of rest, an holy convocation; ye shall do no work *therein:* it *is* the sabbath of the LORD in all your dwellings.

## యెహోవా పస్కా పండుగ, మొదటి పంట

4 ఇవి యెహోవా నియామక కాలములు, నియమించిన కాలములబట్టి మీరు చాటింపవలసిన పరిశుద్ధసంఘపు దినములు ఇవి.
5 మొదటి నెల పదునాలుగవ దినమున సాయంకాలమందు యెహోవా పస్కా పండుగ దినమున సాయంకాలమందు యెహోవా పస్కా
పండుగ జరుగును. 6 ఆ నెల పదునయిదవ దినమున యెహోవాకు పొంగని వాటినే తినవలెను. 7 మొదటి దినమున మీరు పరిశుద్ధ
సంఘముగా కూడవలెను. అందులో మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. 8 ఏడు దినములు మీరు యెహోవాకు
హోమార్పణము చేయవలెను. ఏడవ దినమున పరిశుద్ధసంఘముగా కూడవలెను. అందులో మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయ
కూడదని వారితో చెప్పుము. 9 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 10 – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – నేను
మీకిచ్చుచున్న దేశమునకు మీరు వచ్చి దాని పంటను కోయునప్పుడు మీ మొదటి పంటలో ఒక పనను యాజకుని యొద్దకు తేవలెను.
11 యెహోవా మిమ్ము నంగీకరించునట్లు అతడు యెహోవా సన్నిధిని ఆ పనను అల్లాడింపవలెను. విశ్రాంతి దినమునకు మరుదినమున
యాజకుడు దానిని అల్లాడింపవలెను. 12 మీరు ఆ పనను అర్పించుదినమున నిర్దోషమైన యేడాది పొట్టేలును యెహోవాకు దహనబలిగా
అర్పింపవలెను 13 దాని నైవేద్యము నూనెతో కలిసిన రెండు పదియవ వంతుల గోధుమపిండి. అది యెహోవాకు ఇంపైన సువాసనగల
హోమము. దాని పానార్పణము ముప్పావు ద్రాక్షారసము. 14 మీరు మీ దేవునికి అర్పణము తెచ్చువరకు ఆ దినమెల్ల మీరు రొట్టె

యేమి పేలాలేమి పచ్చని వెన్నులేమి తినకూడదు. ఇది మీ తరతరములకు మీ నివాసస్థలములన్నిటిలో నిత్యమైన కట్టడ.

***The Passover, The offering of first-fruits.*** 23:4 These *are* the feasts of the LORD, *even* holy convocations, which ye shall proclaim in their seasons. 23:5 In the fourteenth *day* of the first month at even *is* the LORD'S passover. 23:6 And on the fifteenth day of the same month *is* the feast of unleavened bread unto the LORD: seven days ye must eat unleavened bread. 23:7 In the first day ye shall have an holy convocation: ye shall do no servile work therein. 23:8 But ye shall offer an offering made by fire unto the LORD seven days: in the seventh day *is* an holy convocation: ye shall do no servile work *therein.* 23:9 And the LORD spake unto Moses, saying, 23:10 Speak unto the children of Israel, and say unto them, When ye be come into the land which I give unto you, and shall reap the harvest thereof, then ye shall bring a sheaf of the firstfruits of your harvest unto the priest: 23:11 And he shall wave the sheaf before the LORD, to be accepted for you: on the morrow after the sabbath the priest shall wave it. 23:12 And ye shall offer that day when ye wave the sheaf an he lamb without blemish of the first year for a burnt offering unto the LORD. 23:13 And the meat offering thereof *shall be* two tenth deals of fine flour mingled with oil, an offering made by fire unto the LORD *for* a sweet savour: and the drink offering thereof *shall be* of wine, the fourth *part* of an hin. 23:14 And ye shall eat neither bread, nor parched corn, nor green ears, until the selfsame day that ye have brought an offering unto your God: *it shall be* a statute for ever throughout your generations in all your dwellings.

## వారముల పండుగ

15 మీరు విశ్రాంతి దినమునకు మరునాడు మొదలుకొని, అనగా అల్లాడించు పనను మీరు తెచ్చిన దినము మొదలుకొని యేడు
వారములు లెక్కింపవలెను; లెక్కకు తక్కువ కాకుండ ఏడు వారములు ఉండవలెను. 16 ఏడవ విశ్రాంతి దినపు మరుదినమువరకు
మీరు ఏబది దినములు లెక్కించి యెహోవాకు క్రొత్తఫలముతో నైవేద్యము అర్పింపవలెను. 17 మీరు మీ నివాసములలో నుండి
తూములో రెండేసి పదియవ వంతుల పిండిగల రెండు రొట్టెలను అల్లాడించు అర్పణముగా తేవలెను. వాటిని గోధుమపిండితో చేసి
పులియబెట్టి కాల్చవలెను. అవి యెహోవాకు ప్రథమఫలముల అర్పణము. 18 మరియు మీరు ఆ రొట్టెలతో నిర్దోషమైన యేడు ఏడాది
మగగొఱ్ఱెపిల్లలను ఒక కోడెదూడను రెండు పెద్ద పొట్టేళ్లను అర్పింపవలెను. అవి వారి నైవేద్యములతోను వారి పానార్పణములతోను
దహనబలియైన యెహోవాకు ఇంపైన సువాసనగల హోమమగును. 19 అప్పుడు మీరు మేకలలో ఒక పోతును పాప పరిహారార్థబలిగా
అర్పించి రెండు ఏడాది గొఱ్ఱెపిల్లలను సమాధానబలిగా అర్పింపవలెను. 20 యాజకుడు ప్రథమఫలముల రొట్టెలతో వాటిని ఆ రెండు
పొట్టేళ్ళను యెహోవా సన్నిధిని అల్లాడింపవలెను. అవి యెహోవాకు ప్రతిష్ఠింపబడినవై యాజకునివగును. 21 ఆనాడే మీరు పరిశుద్ధ
సంఘముగా కూడవలెనని చాటింపవలెను. అందులో మీరు జీవనోపాధియైన ఏ పనియు చేయకూడదు. ఇది మీ సమస్తనివాసులలో
మీ తరతరములకు నిత్యమైన కట్టడ. 22 మీరు మీ పంటచేను కోయునప్పుడు నీ పొలము యొక్క ఓరలను పూర్తిగా కోయకూడదు,
నీ కోతలో రాలిన పరిగెను ఏరుకొనకూడదు, బీదలకును పరదేశులకును వాటిని విడిచిపెట్టవలెను; నేను మీ దేవుడనైన యెహోవాను.

***The feast of Pentecost.*** 23:15 And ye shall count unto you from the morrow after the sabbath, from the day that ye brought the sheaf of the wave offering; seven sabbaths shall be complete: 23:16 Even unto the morrow after the seventh sabbath shall ye number fifty days; and ye shall offer a new meat offering unto the LORD. 23:17 Ye shall bring out of your habitations two wave loaves of two tenth deals: they shall be of fine flour; they shall be baken with leaven; *they are* the firstfruits unto the LORD. 23:18 And ye shall offer with the bread seven lambs without blemish of the first year, and one young bullock, and two rams: they shall be *for* a burnt offering unto the LORD, with their meat offering, and their drink offerings, *even* an offering made by fire, of sweet savour unto the LORD. 23:19 Then ye shall sacrifice one kid of the goats for a sin offering, and two lambs of the first year for a sacrifice of peace offerings. 23:20 And the priest shall wave them with the bread of the first fruits *for* a wave offering before the LORD, with the two lambs: they shall be holy to the LORD for the priest. 23:21 And ye shall proclaim on the selfsame day, *that* it may be an holy convocation unto you: ye shall do no servile work *therein: it shall be* a statute for ever in all your dwellings throughout your generations. 23:22 And when ye reap the harvest of your land, thou shalt not make clean riddance of the corners of thy field when thou reapest, neither shalt thou gather any gleaning of thy harvest: thou shalt leave them unto the poor, and to the stranger: I *am* the LORD your God.

## జ్ఞాపకార్థశృంగధ్వని పండుగ, ప్రాయశ్చిత్తార్థ దినము;

23 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. 24– నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – ఏడవ నెలలో మొదటి దినము
మీకు విశ్రాంతి దినము. అందులో జ్ఞాపకార్థశృంగధ్వని వినినప్పుడు మీరు పరిశుద్ధ సంఘముగా కూడవలెను. 25 అందులో మీరు
జీవనోపాధియైన ఏ పనియు చేయుట మాని యెహోవాకు హోమము చేయవలెను. 26 మరియు యెహోవా మోషేకు ఈలాగు
సెలవిచ్చెను. 27 – ఈ యేడవ నెల పదియవ దినము పాపము నిమిత్తమైన ప్రాయశ్చిత్తార్థ దినము; అందులో మీరు పరిశుద్ధ
సంఘముగా కూడవలెను. మిమ్మును మీరు దుఃఖపరచుకొని యెహోవాకు హోమము చేయవలెను. 28 ఆ దినమున మీరు ఏ పనియు
చేయకూడదు; మీ దేవుడైన యెహోవా సన్నిధిని మీరు మీ నిమిత్తము ప్రాయశ్చిత్తము చేసికొనుటకై అది ప్రాయశ్చితార్థ దినము.

29 ఆ దినమున తన్ను తాను దుఃఖపరచు కొనని ప్రతివాడు తన ప్రజలలోనుండి కొట్టివేయబడును. 30 ఆ దినమున ఏ పనినైనను చేయు ప్రతివానిని వాని ప్రజలలోనుండకుండ నాశము చేసెదను. 31 అందులో మీరు ఏ పనియు చేయకూడదు. అది మీ సమస్త నివాసములలో మీ తరతరములకు నిత్యమైన కట్టడ. 32 అది మీకు మహా విశ్రాంతిదినము, మిమ్మును మీరు దుఃఖపరచుకొనవలెను

ఆ నెల తొమ్మిదవనాటి సాయంకాలము మొదలుకొని మరుసటి సాయంకాలము వరకు మీరు విశ్రాంతిదినముగా ఆచరింపవలెను.

***The feast of Trumpets, The day of atonement.*** 23:23 And the LORD spake unto Moses, saying, 23:24 Speak unto the children of Israel, saying, In the seventh month, in the first *day* of the month, shall ye have a sabbath, a memorial of blowing of trumpets, an holy convocation. 23:25 Ye shall do no servile work *therein:* but ye shall offer an offering made by fire unto the LORD. 23:26 And the LORD spake unto Moses, saying, 23:27 Also on the tenth *day* of this seventh month *there shall be* a day of atonement: it shall be an holy convocation unto you; and ye shall afflict your souls, and offer an offering made by fire unto the LORD. 23:28 And ye shall do no work in that same day: for it *is* a day of atonement, to make an atonement for you before the LORD your God. 23:29 For whatsoever soul *it be* that shall not be afflicted in that same day, he shall be cut off from among his people. 23:30 And whatsoever soul *it be* that doeth any work in that same day, the same soul will I destroy from among his people. 23:31 Ye shall do no manner of work: *it shall be* a statute for ever throughout your generations in all your dwellings. 23:32 It *shall be* unto you a sabbath of rest, and ye shall afflict your souls: in the ninth *day* of the month at even, from even unto even, shall ye celebrate your sabbath.

## పర్ణశాలల పండుగ

33 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. 34 – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – ఈ యేడవ నెల పదునయిదవ దినము మొదలుకొని యేడు దినముల వరకు యెహోవాకు పర్ణశాలల పండుగను జరుపవలెను. 35 వాటిలో మొదటి దినమున మీరు పరిశుద్ధ సంఘముగా కూడవలెను. అందులో మీరు జీవనోపాధియైన యే పనియు చేయకూడదు. 36 ఏడు దినములు మీరు యెహోవాకు హోమము చేయవలెను. ఎనిమిదవ దినమున మీరు పరిశుద్ధ సంఘముగా కూడి యెహోవాకు హోమార్పణము చేయవలెను. అది మీకు వ్రతదినముగా ఉండును. అందులో మీరు జీవనోపాధియైన యే పనియు చేయకూడదు. 37 యెహోవా నియమించిన విశ్రాంతిదినములు గాకయు, మీరు దానములనిచ్చు దినములుగాకయు, మీ మ్రొక్కుబడి దినములుగాకయు, మీరు యెహోవాకు స్వేచ్ఛార్పణములనిచ్చు దినములుగాకయు, యెహోవాకు హోమద్రవ్యమునేమి దహనబలి ద్రవ్యమునేమి నైవేద్యమునేమి బలినేమి పానీయార్పణములనేమి అర్పించుటకై పరిశుద్ధసంఘపు దినములుగా మీరు చాటింపవలసిన యెహోవా నియామక కాలములు ఇవి. 38 ఏ అర్పణదినమున ఆ అర్పణమును తీసికొని రావలెను. 39 అయితే ఏడవ నెల పదునయిదవ దినమున మీరు భూమి పంటను కూర్చుకొనగా ఏడు దినములు యెహోవాకు పండుగ ఆచరింపవలెను. మొదటి దినము విశ్రాంతి దినము, ఎనిమిదవ దినము విశ్రాంతి దినము. 40 మొదటి దినమున మీరు దబ్బపండ్లను ఈతమట్టలను గొంజి చెట్లకొమ్మలను కాలువలయొద్దనుండు నిరవంజి చెట్లను పట్టుకొని యేడుదినములు మీ దేవుడైన యెహోవా సన్నిధిని ఉత్సహించు చుండవలెను. 41 అట్లు మీరు ఏటేట ఏడు దినములు యెహోవాకు పండుగగా ఆచరింపవలెను. ఇది మీ తరతరములలో నిత్యమైన కట్టడ. ఏడవ నెలలో దానిని ఆచరింపవలెను. ఇది మీ తరతరములలో నిత్యమైన కట్టడ. ఏడవ నెలలో దానిని ఆచరింపవలెను. 42 నేను ఐగుప్తుదేశములో నుండి ఇశ్రాయేలీయులను రప్పించి నప్పుడు వారిని పర్ణశాలలో నివసింప చేసితినని మీ జనులు ఎరుగునట్లు ఏడు దినములు మీరు పర్ణశాలలో నివసింపవలెను. ఇశ్రాయేలీయులలో పుట్టిన వారందరు పర్ణశాలలో నివసింపవలెను. 43 నేను మీ దేవుడనైన యెహోవాను. 44 అట్లు మోషే ఇశ్రాయేలీయులకు యెహోవా నియామక కాలములను తెలియ చెప్పెను.

***The feast of Tabernacles.*** 23:33 And the LORD spake unto Moses, saying, 23:34 Speak unto the children of Israel, saying, The fifteenth day of this seventh month *shall be* the feast of tabernacles *for* seven days unto the LORD. 23:35 On the first day *shall be* an holy convocation: ye shall do no servile work *therein.* 23:36 Seven days ye shall offer an offering made by fire unto the LORD: on the eighth day shall be an holy convocation unto you; and ye shall offer an offering made by fire unto the LORD: it *is* a solemn assembly; *and* ye shall do no servile work *therein.* 23:37 These *are* the feasts of the LORD, which ye shall proclaim *to be* holy convocations, to offer an offering made by fire unto the LORD, a burnt offering, and a meat offering, a sacrifice, and drink offerings, every thing upon his day: 23:38 Beside the sabbaths of the LORD, and beside your gifts, and beside all your vows, and beside all your freewill offerings, which ye give unto the LORD. 23:39 Also in the fifteenth day of the seventh month, when ye have gathered in the fruit of the land, ye shall keep a feast unto the LORD seven days: on the first day *shall be* a sabbath, and on the eighth day *shall be* a sabbath. 23:40 And ye shall take you on the first day the boughs of goodly trees, branches of palm trees, and the boughs of thick trees, and willows of the brook; and ye shall rejoice before the LORD your God seven days. 23:41 And ye shall keep it a feast unto the LORD seven days in the year. *It shall be* a statute for ever in your generations: ye shall celebrate it in the seventh month. 23:42 Ye shall dwell in booths seven days; all that are Israelites born shall dwell in booths: 23:43 That your generations may know that I made the children of Israel to dwell in booths, when I brought

them out of the land of Egypt: I *am* the LORD your God. 23:44 And Moses declared unto the children of Israel the feasts of the LORD.

# లేవీయ కాండము 24వ అధ్యాయము

## ప్రదీపము కొరకు నూనె, భక్ష్యముల కొరకు పిండి

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2 – దీపము నిత్యము వెలుగుచుండునట్లు ప్రదీపము కొరకు దంచి తీసిన అచ్చమైన ఒలీవనూనెను తేవలెనని ఇశ్రాయేలీయులకు ఆజ్ఞాపించుము. 3 ప్రత్యక్షపు గుడారములో శాసనముల అడ్డతెరకు వెలుపల అహరోను సాయంకాలము మొదలుకొని ఉదయము వరకు అది వెలుగునట్లుగా యెహోవా సన్నిధిని దాని చక్కపరచవలెను. ఇది మీ తరతరములకు నిత్యమైన కట్టడ. 4 అతడు నిర్మలమైన దీపవృక్షము మీద ప్రదీపములను యెహోవా సన్నిధిని నిత్యము చక్కపరచవలెను. 5 నీవు గోధుమలపిండిని తీసికొని దానితో పన్నెండు భక్ష్యములను వండవలెను. ఒక్కొక్క భక్ష్యమున సేరు సేరు పిండి యుండవలెను. 6 యెహోవా సన్నిధిని నిర్మలమైన బల్లమీద ఆరేసి భక్ష్యములు గల రెండు దొంతులుగా వాటని ఉంచవలెను. 7 ఒక్కొక్క దొంతిమీద స్వచ్ఛమైన సాంబ్రాణి ఉంచవలెను. అది యెహోవా యెదుట మీ ఆహారమునకు జ్ఞాపకార్థమైన హోమముగా ఉండును. 8 యాజకుడు ప్రతి విశ్రాంతి దినమున నిత్య నిబంధనను బట్టి ఇశ్రాయేలీయుల యొద్ద దాని తీసికొని నిత్యము యెహోవా సన్నిధిని చక్కపరచవలెను. 9 అది అహరోనుకును అతని సంతతివారికి ఉండవలెను. వారు పరిశుద్ధస్థలములో దాని తినవలెను. నిత్యమైన కట్టడ చొప్పున యెహోవాకు చేయు హోమములలో అది అతి పరిశుద్ధము.

**Leviticus 24:** ***Oil for the lamps, The shew-bread.*** 24:1 And the LORD spake unto Moses, saying, 24:2 Command the children of Israel, that they bring unto thee pure oil olive beaten for the light, to cause the lamps to burn continually. 24:3 Without the vail of the testimony, in the tabernacle of the congregation, shall Aaron order it from the evening unto the morning before the LORD continually: *it shall be* a statute for ever in your generations. 24:4 He shall order the lamps upon the pure candlestick before the LORD continually. 24:5 And thou shalt take fine flour, and bake twelve cakes thereof: two tenth deals shall be in one cake. 24:6 And thou shalt set them in two rows, six on a row, upon the pure table before the LORD. 24:7 And thou shalt put pure frankincense upon *each* row, that it may be on the bread for a memorial, *even* an offering made by fire unto the LORD. 24:8 Every sabbath he shall set it in order before the LORD continually, *being taken* from the children of Israel by an everlasting covenant. 24:9 And it shall be Aaron's and his sons'; and they shall eat it in the holy place: for it *is* most holy unto him of the offerings of the LORD made by fire by a perpetual statute

## దైవ ధూషకుడు రాళ్లతో చావగొట్టబడవలెను

10 ఇశ్రాయేలీయురాలగు ఒక స్త్రీకిని ఐగుప్తీయుడగు ఒక పురుషునికిని పుట్టినవాడొకడు ఇశ్రాయేలీయుల మధ్యకు వచ్చెను. 11 ఆ ఇశ్రాయేలీయురాలి కుమారునికిని ఒక ఇశ్రాయేలీయునికిని పాళెములో పోరుపడగా ఆ ఇశ్రాయేలీయురాలి కుమారుడు యెహోవా నామమును దూషించి శపింపగా జనులు మోషే యొద్దకు వాని తీసికొనివచ్చిరి. వాని తల్లిపేరు షెలోమీతు; ఆమె దాను గోత్రికుడైన దిబ్రీకుమార్తె 12 యెహోవా యేమి సెలవిచ్చునో తెలిసికొనువరకు వానిని కావలిలో ఉంచిరి. 13 అప్పుడు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 14 – శపించినవానిని పాళెము వెలుపలికి తీసికొనిరమ్ము; వాని శాపవచనమును వినినవారందరు వాని తలమీద తమ చేతులుంచిన తరువాత సర్వసమాజము రాళ్లతో వాని చావగొట్టవలెను. 15 మరియు నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – తన దేవుని శపించువాడు తన పాపశిక్షను భరింపవలెను. 16 యెహోవా నామమును దూషించువాడు మరణశిక్ష నొందవలెను; సర్వసమాజము రాళ్లతో అట్టివానిని చావగొట్టవలెను. పరదేశియేగాని స్వదేశియేగాని యెహోవా నామమును దూషించినయెడల వానికి మరణశిక్ష విధింపవలెను. 17 ఎవడైనను ఒకనిని ప్రాణహత్యచేసిన యెడలవానికి మరణశిక్ష విధింపవలెను. 18 జంతు ప్రాణహత్య చేసినవాడు ప్రాణమునకు ప్రాణమిచ్చి దాని నష్టము పెట్టుకొనవలెను. 19 ఒకడు తన పొరుగు వానికి కళంకము కలుగజేసినయెడల వాడు చేసినట్లు వానికి చేయవలెను. 20 విరుగ గొట్టబడిన దాని విషయములో విరుగగొట్టబడుటయే శిక్ష. కంటికి కన్ను పంటికి పన్ను చెల్లవలెను. వాడు ఒకనికి కళంకము కలుగజేసినందున వానికి కళంకము కలుగజేయవలెను. 21 జంతువును చావగొట్టినవాడు దాని నష్టము నిచ్చుకొనవలెను. నరహత్య చేసినవానికి మరణశిక్ష విధింపవలెను. 22 మీరు పక్షపాతము లేక తీర్పుతీర్చవలెను. మీలోనున్న పరదేశికి మీరు చేసినట్టు మీ స్వదేశికిని చేయవలెను. నేను మీ దేవుడనైన యెహోవానని వారితో చెప్పుము అనెను. 23 కాబట్టి మోషే ఇశ్రాయేలీయులతో ఈలాగు చెప్పెను – శపించిన వానిని పాళెము వెలుపలికి తీసికొనిపోయి రాళ్లతో వాని చావగొట్టవలెను. యెహోవా మోషేకు ఆ జ్ఞాపించినట్టు ఇశ్రాయేలీయులు చేసిరి..

***The law of blasphemy, blasphemer is stoned.*** 24:10 And the son of an Israelitish woman, whose father *was* an Egyptian, went out among the children of Israel: and this son of the Israelitish *woman* and a man of Israel strove together in the

camp; 24:11 And the Israelitish woman's son blasphemed the name *of the LORD,* and cursed. And they brought him unto Moses:
(and his mother's name *was* Shelomith, the daughter of Dibri, of the tribe of Dan:) 24:12 And they put him in ward, that the mind
of the LORD might be shewed them. 24:13 And the LORD spake unto Moses, saying, 24:14 Bring forth him that hath cursed
without the camp; and let all that heard *him* lay their hands upon his head, and let all the congregation stone him. 24:15 And thou
shalt speak unto the children of Israel, saying, Whosoever curseth his God shall bear his sin. 24:16 And he that blasphemeth the
name of the LORD, he shall surely be put to death, *and* all the congregation shall certainly stone him: as well the stranger, as he
that is born in the land, when he blasphemeth the name *of the LORD,* shall be put to death. 24:17 And he that killeth any man
shall surely be put to death. 24:18 And he that killeth a beast shall make it good; beast for beast. 24:19 And if a man cause a
blemish in his neighbour; as he hath done, so shall it be done to him; 24:20 Breach for breach, eye for eye, tooth for tooth: as he
hath caused a blemish in a man, so shall it be done to him *again.* 24:21 And he that killeth a beast, he shall restore it: and he that
killeth a man, he shall be put to death. 24:22 Ye shall have one manner of law, as well for the stranger, as for one of your own
country: for I *am* the LORD your God. 24:23 And Moses spake to the children of Israel, that they should bring forth him that had
cursed out of the camp, and stone him with stones. And the children of Israel did as the LORD commanded Moses.

# లేవీయ కాండము 25వ అధ్యాయము

## ఏడవ సంవత్సరము భూమికి మహావిశ్రాంతి కాలము

1 మరియు యెహోవా సీనాయికొండ మీద మోషేకు  ఈలాగు సెలవిచ్చెను 2 – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – నేను
మీకిచ్చుచున్న దేశములోనికి మీరు  వచ్చిన తరువాత ఆ భూమికూడ  యెహోవా పేరిట విశ్రాంతి  కాలమును, ఆచరింపవలెను.
3 ఆరు సంవత్సరములు నీ చేను విత్తవలెను.  ఆరు సంవత్సరములు  నీ ఫలవృక్షములతోటను  బద్దించి  దాని ఫలములను కూర్చుకొన
వచ్చును.  4 ఏడవ సంవత్సరము భూమికి మహావిశ్రాంతి కాలము,  అనగా యెహోవా పేరిట విశ్రాంతి సంవత్సరముగా ఉండవలెను.
అందులో నీ చేను విత్తకూడదు; నీ ఫలవృక్షములతోటను శుద్ధిపరచకూడదు  5 నీ కారుచేల పంటను కోసికొనకూడదు, శుద్ధిపరచని నీ
వృక్షఫలములను ఏరుకొనకూడదు; అది భూమికి విశ్రాంతి సంవత్సరము. 6 అప్పుడు భూమి యొక్క విశ్రాంతి సంవత్సర సస్యము నీకును
నీ దాసునికిని నీ దాసికిని  నీ జీతగానికిని నీతో నివసించు  పరదేశికిని ఆహారమగును.   7 మరియు నీ పశువులకును నీ దేశజంతువు
లకును దాని పంట అంతయు మేతగా ఉండును.

**Leviticus 25 :*The sabbath of rest for the land in the seventh year.*** 25:1 And the LORD spake unto
Moses in mount Sinai, saying, 25:2 Speak unto the children of Israel, and say unto them, When ye come into the land which I
give you, then shall the land keep a sabbath unto the LORD. 25:3 Six years thou shalt sow thy field, and six years thou shalt
prune thy vineyard, and gather in the fruit thereof; 25:4 But in the seventh year shall be a sabbath of rest unto the land, a sabbath
for the LORD: thou shalt neither sow thy field, nor prune thy vineyard. 25:5 That which groweth of its own accord of thy harvest
thou shalt not reap, neither gather the grapes of thy vine undressed: *for* it is a year of rest unto the land. 25:6 And the sabbath of
the land shall be meat for you; for thee, and for thy servant, and for thy maid, and for thy hired servant, and for thy stranger that
sojourneth with thee, 25:7 And for thy cattle, and for the beast that *are* in thy land, shall all the increase thereof be meat.

## సునాద సంవత్సరము

8 మరియు ఏడు విశ్రాంతి సంవత్సరములను, అనగా ఏడేసి యేండ్లుగల సంవత్సరములను లెక్కింపవలెను. ఆ యేడు విశ్రాంతి
సంవత్సరములకాలము నలుబది తొమ్మిది  సంవత్సరములగును. 9  ఏడవ నెల పదియవనాడు మీ స్వదేశమంతట శృంగనాదము చేయ
వలెను. ప్రాయశ్చిత్తార్థదినమున మీ దేశమంతట ఆ శృంగనాదము చేయవలెను.   10 మీరు ఆ సంవత్సరమును, అనగా ఏబదియవ
సంవత్సరమును పరిశుద్ధపరచి మీ దేశవాసులకందరికి విడుదల కలిగినదని చాటింపవలెను;    అది మీకు సునాదముగా నుండును;
అప్పుడు మీలో ప్రతివాడు తన స్వాస్థ్యమును తిరిగి పొందవలెను; ప్రతివాడు తన కుటుంబమునకు తిరిగి రావలెను. 11ఆ సంవత్సరము,
అనగా ఏబదియవ సంవత్సరము మీకు సునాద కాలము.  అందులో మీరు  విత్తకూడదు కారుపంటను కోయకూడదు శుద్ధిపరచని నీ
ఫలవృక్షముల పండ్లను ఏరుకొనకూడదు. 12 అది సునాద కాలము;  అది మీకు పరిశుద్ధమగును, పొలములో దానంతట అదే పండిన
పంటను మీరు తినెదరు. 13 ఆ సునాద సంవత్సరమున   మీలో ప్రతివాడు తన స్వాస్థ్యమును  మరల పొందవలెను.  14  నీవు నీ
పొరుగువానికి వెలకు ఇచ్చిన దేని  విషయములోకాని  నీ పొరుగువాని దగ్గర నీవు కొనిన దేని విషయములో కాని మీరు ఒకరినొకరు
బాధింపకూడదు.  15  సునాద సంవత్సరమైన తరువాత గడచిన యేండ్ల లెక్కచొప్పున నీ పొరుగువాని యొద్ద నీవు దానిని కొనవలెను.
పంటల లెక్క చొప్పున అతడు నీకు దానిని అమ్మవలెను.   16 ఆ సంవత్సరముల లెక్క హెచ్చిన కొలది  దాని వెల  హెచ్చింపవలెను,
ఆ సంవత్సరముల లెక్క తగ్గినకొలది దాని  వెల తగ్గింపవలెను.  ఏలయనగా పంటల  లెక్క చొప్పున అతడు దాని నీకు అమ్మెనుగదా.
17 మీరు ఒకరి  నొకరు బాధింపక నీ దేవునికి భయపడవలెను. నేను మీ దేవుడనైన యెహోవాను. 18  కాబట్టి మీరు నాకట్టడలను
నా విధులను గైకొని వాటిననుసరించి నడుచుకొనవలెను. 19  అప్పుడు మీరు మీదేశములో సురక్షితముగా నివసించెదరు,  ఆ భూమి

ఫలించును. మీరు తృప్తిగా భుజించి దానిలో సురక్షితముగా నివసించెదరు. 20 ఏడవ యేట మేము ఏమి తిందుము? ఇదిగో మేము
చల్లను పంటకూర్చను వల్లగాదే అనుకొందురేమో. 21 అయితే నేను ఆరవయేట నా దీవెన మీకు కలుగునట్లు ఆజ్ఞాపించెదను; అది
మూడేండ్ల పంటను మీకు కలుగజేయును. 22 మీరు ఎనిమిదవ సంవత్సరమును విత్తనములు విత్తి తొమ్మిదవ సంవత్సరము వరకు
పాత పంట తినెదరు; దాని పంటను కూర్చువరకు పాతదానిని తినెదరు.

***The jubilee of the fiftieth year, Oppression forbidden.*** 25:8 And thou shalt number seven sabbaths of years unto thee, seven times seven years; and the space of the seven sabbaths of years shall be unto thee forty and nine years. 25:9 Then shalt thou cause the trumpet of the jubile to sound on the tenth *day* of the seventh month, in the day of atonement shall ye make the trumpet sound throughout all your land. 25:10 And ye shall hallow the fiftieth year, and proclaim liberty throughout *all* the land unto all the inhabitants thereof: it shall be a jubile unto you; and ye shall return every man unto his possession, and ye shall return every man unto his family. 25:11 A jubile shall that fiftieth year be unto you: ye shall not sow, neither reap that which groweth of itself in it, nor gather *the grapes* in it of thy vine undressed. 25:12 For it *is* the jubile; it shall be holy unto you: ye shall eat the increase thereof out of the field. 25:13 In the year of this jubile ye shall return every man unto his possession. 25:14 And if thou sell *ought* unto thy neighbour, or buyest ought of thy neighbour's hand, ye shall not oppress one another: 25:15 According to the number of years after the jubile thou shalt buy of thy neighbour, *and* according unto the number of years of the fruits he shall sell unto thee: 25:16 According to the multitude of years thou shalt increase the price thereof, and according to the fewness of years thou shalt diminish the price of it: for *according* to the number *of the years* of the fruits doth he sell unto thee. 25:17 Ye shall not therefore oppress one another; but thou shalt fear thy God: for I *am* the LORD your God. 25:18 Wherefore ye shall do my statutes, and keep my judgments, and do them; and ye shall dwell in the land in safety. 25:19 And the land shall yield her fruit, and ye shall eat your fill, and dwell therein in safety. 25:20 And if ye shall say, What shall we eat the seventh year? behold, we shall not sow, nor gather in our increase: 25:21 Then I will command my blessing upon you in the sixth year, and it shall bring forth fruit for three years. 25:22 And ye shall sow the eighth year, and eat *yet* of old fruit until the ninth year; until her fruits come in ye shall eat *of* the old *store.*

## విక్రయము, విడిపింపు

23 భూమిని శాశ్వత విక్రయము చేయకూడదు. ఆ భూమి నాదే, మీరు నా యొద్ద కాపురమున్న పరదేశులు. 24 మీ స్వాస్థ్యమైన
ప్రతి పొలము మరల విడిపింపబడునట్లుగా దాని అమ్ముకొనవలెను. 25 నీ సహోదరుడు బీదవాడై తన స్వాస్థ్యములో కొంత అమ్మిన
తరువాత అతనికి సమీప బంధువుడు విడిపింప వచ్చినయెడల తన సహోదరుడు అమ్మినదానిని అతడు విడిపించును. 26 అయితే
ఒకడు సమీప బంధువుడు లేకయే దాని విడిపించు కొనుటకు కావలసిన సొమ్ము సంపాదించిన యెడల 27 దానిని అమ్మినది మొదలు
కొని గడచిన సంవత్సరములు లెక్కించి యెవరికి దానిని అమ్మెనో వారికి ఆ శేషము మరల ఇచ్చి తన స్వాస్థ్యమును పొందును.
28 అతనికి దాని రాబట్టుకొనుటకై కావలసిన సొమ్ము దొరకని యెడల అతడు అమ్మిన సొత్తు సునాదసంవత్సరము వరకు కొనిన వాని
వశములో ఉండవలెను. సునాదసంవత్సరమున అది తొలగిపోవును; అప్పుడతడు తన స్వాస్థ్యమును మరల నొందును. 29 ఒకడు
ప్రాకారముగల ఊరిలోని నివాసగృహమును అమ్మిన యెడల దాని అమ్మినదినము మొదలుకొని నిండు సంవత్సరములోగా దాని
విడిపింపవచ్చును; ఆ సంవత్సర దినములోనే దాని విడిపించుకొనవచ్చును. 30 అయితే ఆ సంవత్సరదినములు నిండకమునుపు
దాని విడిపింపని యెడల ప్రాకారముగల ఊరిలోనున్న ఆ యిల్లు కొనినవారికి వారి తరతరములకు అది స్థిరముగానుండును. అది
సునాద కాలమున తొలగిపోదు. 31 చుట్టును ప్రాకారములులేని గ్రామములలోని యిండ్లను వెలిపొలములుగా ఎంచవలెను. అవి
విడుదల కావచ్చును; అవి సునాదకాలములో తొలగిపోవును. 32 అయితే లేవీయుల పట్టణములు, అనగా వారి స్వాధీన పట్టణములలోని
యిండ్లను విడిపించుటకు అధికారము లేవీయులకు శాశ్వతముగా ఉండును. 33 లేవీయుల పట్టణముల యిండ్లు ఇశ్రాయేలీయుల మధ్య
నున్న వారి స్వాస్థ్యము గనుక ఒకడు లేవీయుల యొద్ద ఇల్లు సంపాదించిన యెడల పిత్రార్జిత పట్టణములో అమ్మబడిన ఆ యిల్లు
సునాదసంవత్సరమున తొలగిపోవును. 34 వారు తమ పట్టణముల ప్రాంతభూములను అమ్ముకొనకూడదు; అవి వారికి శాశ్వత స్వాస్థ్యము

***Redemption of the land and houses.*** 25:23 The land shall not be sold for ever: for the land *is* mine; for ye *are* strangers and sojourners with me. 25:24 And in all the land of your possession ye shall grant a redemption for the land. 25:25 If thy brother be waxen poor, and hath sold away *some* of his possession, and if any of his kin come to redeem it, then shall he redeem that which his brother sold. 25:26 And if the man have none to redeem it, and himself be able to redeem it; 25:27 Then let him count the years of the sale thereof, and restore the overplus unto the man to whom he sold it; that he may return unto his possession. 25:28 But if he be not able to restore *it* to him, then that which is sold shall remain in the hand of him that hath bought it until the year of jubile: and in the jubile it shall go out, and he shall return unto his possession. 25:29 And if a man sell a dwelling house in a walled city, then he may redeem it within a whole year after it is sold; *within* a full year may he redeem it. 25:30 And if it be not redeemed within the space of a full year, then the house that *is* in the walled city shall be established for ever to him that bought it throughout his generations: it shall not go out in the jubile. 25:31 But the houses of the villages which have no wall round about them shall be counted as the fields of the country: they may be redeemed, and they shall go out in the jubile. 25:32 Notwithstanding the cities of the Levites, *and* the houses of the cities of their possession, may the Levites redeem at any time. 25:33 And if a man purchase of the Levites, then the house that was sold, and the city of his possession, shall go out in

*the year of* jubile: for the houses of the cities of the Levites *are* their possession among the children of Israel. 25:34 But the field
of the suburbs of their cities may not be sold; for it is their perpetual possession.

## బీదల యెడల కనికరము

35 పరవాసియైనను అతిథియైనను నీ సహోదరుడొకడు బీదవాడై నిరాధారుడై నీయొద్దకు వచ్చినయెడల నీవు వానికి సహాయము
చేయవలెను; అతడు నీవలన బ్రదుకవలెను. 36 నీ దేవునికి భయపడి వానియొద్ద వడ్డినైనను తీసికొనకూడదు; నీ సహోదరుడు నీవలన
బ్రదుకవలెను. 37 నీ రూకలు వానికి వడ్డికియ్యకూడదు; నీ ఆహారమును వానికి లాభమున కియ్యకూడదు. 38 నేను మీకు కనాను
దేశమునిచ్చి మీకు దేవుడగునట్లు ఐగుప్తుదేశములోనుండి మిమ్మును రప్పించిన మీ దేవుడనైన యెహోవాను. వారిచేత బానిససేవ
చేయించుకొనకూడదు 39 నీ యొద్ద నివసించు నీ సహోదరుడు బీదవాడై నీకు అమ్మబడిన యెడల వానిచేత బానిససేవ చేయించుకొన
కూడదు. 40 వాడు జీతగానివలెను పరవాసివలెను నీ యొద్ద నివసించు సునాద సంవత్సరము వరకు నీ యొద్ద దాసుడుగా
ఉండవలెను. 41 అప్పుడతడు తన పితరుల స్వాస్థ్యమును మరల అనుభవించునట్లు తన పిల్లలతో కూడ నీయొద్దనుండి బయలుదేరి
తనవంశస్థుల యొద్దకు తిరిగి వెళ్లవలెను. 42 ఏలయనగా వారు నాకే దాసులైయున్నారు, నేను ఐగుప్తులో నుండివారిని రప్పించితిని;
దాసులను అమ్మినట్లు వారిని అమ్మకూడదు; 43 నీ దేవునికి భయపడి అట్టివానిని కఠినముగా చూడకుము. 44 మీ చుట్టపట్టనున్న
జనములలో నుండి దాసీలను దాసులను కొనవచ్చును. 45 మరియు మీ మధ్యనివసించు పరదేశులను నీ దేశములో వారికి పుట్టిన
వారిని కొనవచ్చును; వారు మీ సొత్తగుదురు. 46 మీ తరువాత మీ సంతతివారికి స్వాస్థ్యముగా ఉండునట్లు మీరు ఇట్టివారిని
స్వతంత్రించుకొనవచ్చును; వారు శాశ్వతముగా మీకు దాసులగుదురు కాని, ఇశ్రాయేలీయులైన మీరు సహోదరులు గనుక ఒకనిచేత
ఒకడు కఠినసేవ చేయించుకొనకూడదు. 47 పరదేశియేగాని నీయొద్ద నివసించువాడేగాని ధనసంపాదనము చేసికొనుచున్నప్పుడు అతని
యొద్ద నివసించు నీ సహోదరుడు బీదవాడై నీ యొద్ద నివసించు ఆ పరదేశికైనను ఆ పరదేశి కుటుంబములో వేరొకనికైనను తన్ను
అమ్ముకొనిన యెడల 48 తన్ను అమ్ముకొనిన తరువాత వానికి విడుదల కావచ్చును. వాని సహోదరులలో ఒకడు వానిని విడిపింప
వచ్చును. 49 వాని పినతండ్రియేగాని పినతండ్రి కుమారుడేగాని వాని వంశములో వాని రక్తసంబంధియేగాని వాని విడిపింపవచ్చును.
కావలసిన క్రయధనము వానికి దొరికిన యెడల తన్ను తాను విడిపించుకొనవచ్చును. 50 అప్పుడు వాడు అమ్మబడిన సంవత్సరము
మొదలుకొని సునాద సంవత్సరము వరకు తన్ను కొనినవానితో లెక్క చూచుకొనవలెను. వాని క్రయధనము ఆ సంవత్సరముల లెక్క
చొప్పున ఉండవలెను. తాను జీతగాడైయుండిన దినముల కొలది ఆ క్రయధనమును తగ్గింపవలెను. 51 ఇంక అనేక సంవత్సరములు
మిగలియుండిన యెడల వాటిని బట్టి తన్ను అమ్మిన సొమ్ములో తన విమోచనక్రయధనములను మరల ఇయ్యవలెను. 52 సునాద
సంవత్సరమునకు కొన్ని సంవత్సరములే తక్కువైన యెడల అతనితో లెక్క చూచుకొని సంవత్సరముల లెక్కచొప్పున తన విమోచన
క్రయధనమును అతనికి చెల్లింపవలెను. 53 ఏటేటికి జీతగానివలె వాడతనియొద్ద ఉండవలెను. అతడు మీ కన్నులయెదుట వానిచేత
కఠినముగా సేవ చేయించకూడదు. 54 అతడు ఈ రీతిగా విడిపింపబడని యెడల సునాద సంవత్సరమున వాడు తన పిల్లలతో కూడ
విడుదలనొందును. 55 ఏలయనగా ఇశ్రాయేలీయులు నాకే దాసులు; నేను ఐగుప్తు దేశములో నుండి రప్పించిన నా దాసులే. నేను మీ
దేవుడనైన యెహోవాను.

***Compassion towards the poor. :***25:35 And if thy brother be waxen poor, and fallen in decay with thee; then thou shalt
relieve him: *yea, though he be* a stranger, or a sojourner; that he may live with thee. 25:36 Take thou no usury of him, or
increase: but fear thy God; that thy brother may live with thee. 25:37 Thou shalt not give him thy money upon usury, nor lend
him thy victuals for increase. 25:38 I *am* the LORD your God, which brought you forth out of the land of Egypt, to give you the
land of Canaan, *and* to be your God.25:39 And if thy brother *that dwelleth* by thee be waxen poor, and be sold unto thee; thou
shalt not compel him to serve as a bondservant: 25:40 *But* as an hired servant, *and* as a sojourner, he shall be with thee, *and* shall
serve thee unto the year of jubile: 25:41 And *then* shall he depart from thee, *both* he and his children with him, and shall return
unto his own family, and unto the possession of his fathers shall he return. 25:42 For they *are* my servants, which I brought forth
out of the land of Egypt: they shall not be sold as bondmen. 25:43 Thou shalt not rule over him with rigour; but shalt fear thy
God. 25:44 Both thy bondmen, and thy bondmaids, which thou shalt have, *shall be* of the heathen that are round about you; of
them shall ye buy bondmen and bondmaids. 25:45 Moreover of the children of the strangers that do sojourn among you, of them
shall ye buy, and of their families that *are* with you, which they begat in your land: and they shall be your possession. 25:46 And
ye shall take them as an inheritance for your children after you, to inherit *them for* a possession; they shall be your bondmen for
ever: but over your brethren the children of Israel, ye shall not rule one over another with rigour. 25:47 And if a sojourner or
stranger wax rich by thee, and thy brother *that dwelleth* by him wax poor, and sell himself unto the stranger *or* sojourner by thee,
or to the stock of the stranger's family: 25:48 After that he is sold he may be redeemed again; one of his brethren may redeem
him: 25:49 Either his uncle, or his uncle's son, may redeem him, or *any* that is nigh of kin unto him of his family may redeem
him; or if he be able, he may redeem himself. 25:50 And he shall reckon with him that bought him from the year that he was sold
to him unto the year of jubile: and the price of his sale shall be according unto the number of years, according to the time of an
hired servant shall it be with him. 25:51 If *there be* yet many years *behind,* according unto them he shall give again the price of

his redemption out of the money that he was bought for. 25:52 And if there remain but few years unto the year of jubile, then he shall count with him, *and* according unto his years shall he give him again the price of his redemption. 25:53 *And* as a yearly hired servant shall he be with him: *and the other* shall not rule with rigour over him in thy sight. 25:54 And if he be not redeemed in these *years,* then he shall go out in the year of jubile, *both* he, and his children with him. 25:55 For unto me the children of Israel *are* servants; they *are* my servants whom I brought forth out of the land of Egypt: I *am* the LORD your God.

# లేవీయ కాండము 26వ అధ్యాయము

## ఆజ్ఞలను అనుసరించి ప్రవర్తించినయెడల

1 మీరు విగ్రహములను చేసికొనకూడదు. చెక్కిన ప్రతిమనుగాని బొమ్మనుగాని నిలువపెట్టకూడదు. మీరు సాగిలపడుటకు ఏదొక
రూపముగా చెక్కబడిన రాతిని మీదేశములో నిలుపకూడదు. నేను మీ దేవుడనైన యెహోవాను. 2 నేను నియమించిన విశ్రాంతి దినము
లను మీరు ఆచరింపవలెను, నా పరిశుద్ధ మందిరమును సన్మానింపవలెను, నేను యెహోవాను. 3 మీరు నా కట్టడలను బట్టి నడచు
కొని నా ఆజ్ఞలను ఆచరించి వాటిని అనుసరించి ప్రవర్తించినయెడల 4 మీ వర్షకాలములలో మీకు వర్షమిచ్చెదను, మీ భూమి
పంటనిచ్చును, మీ పొలముల చెట్లు ఫలించును, 5 మీ ద్రాక్ష పండ్ల కాలమువరకు మీ నూర్పు సాగుచుండును, మీరు తృప్తిగా
భుజించి మీ దేశములో నిర్భయముగా నివసించెదరు. 6। ఆ దేశములో నేను మీకు క్షేమము కలుగజేసెదను. మీరు పండుకొను
నప్పుడు ఎవడును మిమ్మును భయపెట్టడు, ఆ దేశములో దుష్టమృగములు లేకుండ చేసెదను, మీ దేశములోనికి ఖడ్గమురాదు; 7 మీరు
మీ శత్రువులను తరిమెదరు; వారు మీ యెదుట ఖడ్గముచేత పడెదరు. 8 మీలో అయిదుగురు నూరుమందిని తరుముదురు; నూరు
మంది పదివేలమందిని తరుముదురు; మీ శత్రువులు మీ యెదుట ఖడ్గముచేత కూలుదురు. 9 ఏలయనగా నేను మిమ్మును కటాక్షించి
మీకు సంతానమిచ్చి మిమ్మును విస్తరింపచేసి మీతో, నేను చేసిన నిబంధనను స్థాపించెదను. 10 మీరు చాలాకాలము నిలువైయున్న
పాతగిలిన ధాన్యమును తినెదరు; క్రొత్తది వచ్చినను పాతది మిగిలి యుండును. 11 నా మందిరమును మీ మధ్య ఉంచెదను; మీ
యందు నా మనస్సు అసహ్యపడదు. 12 నేను మీ మధ్య నడిచెదను మీకు దేవుడనైయుందును; మీరు నాకు ప్రజలైయుందురు.
13 మీరు ఐగుప్తీయులకు దాసులు కాకుండ వారి దేశములోనుండి మిమ్మును రప్పించితిని; నేను మీ దేవుడనై యెహోవాను. నేను మీ
కాడి పలుపులను తెంపి మిమ్మును నిలువుగా నడవచేసితిని.

**Leviticus 26 :*Promises upon keeping the precepts.*** 26:1 Ye shall make you no idols nor graven image, neither rear you up a standing image, neither shall ye set up *any* image of stone in your land, to bow down unto it: for I *am* the LORD your God. 26:2 Ye shall keep my sabbaths, and reverence my sanctuary: I *am* the LORD. 26:3 If ye walk in my statutes, and keep my commandments, and do them; 26:4 Then I will give you rain in due season, and the land shall yield her increase, and the trees of the field shall yield their fruit. 26:5 And your threshing shall reach unto the vintage, and the vintage shall reach unto the sowing time: and ye shall eat your bread to the full, and dwell in your land safely. 26:6 And I will give peace in the land, and ye shall lie down, and none shall make *you* afraid: and I will rid evil beasts out of the land, neither shall the sword go through your land. 26:7 And ye shall chase your enemies, and they shall fall before you by the sword. 26:8 And five of you shall chase an hundred, and an hundred of you shall put ten thousand to flight: and your enemies shall fall before you by the sword. 26:9 For I will have respect unto you, and make you fruitful, and multi 26:11 And I will set my tabernacle among you: and my soul shall not abhor you. 26:12 And I will walk among you, and will be your God, and ye shall be my people. 26:13 I *am* the LORD your God, which brought you forth out of the land of Egypt, that ye should not be their bondmen; and I have broken the bands of your yoke, and made you go upright. ply you, and establish my covenant with you. 26:10 And ye shall eat old store, and bring forth the old because of the new.

## అవిధేయులైన యెడల

14 మీరు నా మాట వినక నా ఆజ్ఞలన్నిటిని అనుసరింపక నా కట్టడలను నిరాకరించిన యెడలను, 15 నా ఆజ్ఞలన్నిటిని అను
సరింపక నా నిబంధనను మీరునట్లు మీరు నా తీర్పుల విషయమై అసహ్యించుకొనిన యెడలను, 16 నేను మీకు చేయునదేమనగా,
మీ కన్నులను క్షీణింప చేయునట్టియు ప్రాణమును ఆయాసపరచునట్టియు తాపజ్వరమును క్షయరోగమును మీ మీదికి రప్పించెదను.
మీరు విత్తిన విత్తనములు మీకు వ్యర్థములగును, మీ శత్రువులు వాటి పంటను తినెదరు; 17 నేను మీకు పగవాడనవుదును; మీ
శత్రువుల యెదుట మీరు చంపబడెదరు; మీ విరోధులు మిమ్మును ఏలెదరు; మిమ్మును ఎవరును తరుమకపోయినను మీరు పారి
పోయెదరు. 18 ఇవన్నియు సంభవించినను మీరింక నా మాటలు వినని యెడల నేను మీ పాపములను బట్టి మరి ఏడంతలుగా
మిమ్మును దండించెదను. 19 మీ బలగర్వమును భంగపరచి, ఆకాశము ఇనుమువలెను భూమి ఇత్తడివలెను ఉండచేసెదను. 20 మీ
బలము ఉడిగిపోవును; మీ భూమి ఫలింపకుండును; మీ దేశవృక్షములు ఫలమియ్యకుండును. 21 మీరు నా మాట విననొల్లక నాకు
విరోధముగా నడిచినయెడల నేనుమీ పాపములనుబట్టి మరి ఏడంతలుగా మిమ్మును బాధించెదను. 22 మీ మధ్యకు అడవిమృగములను

రప్పించెదను; అవి మిమ్మును సంతానరహితులగా చేసి మీ పశువులను హరించి మిమ్మును కొద్దిమందిగా చేయును. మీ మార్గములు పాడైపోవును. 23 శిక్షలమూలముగా మీరు నాయెదుట గుణపడక నాకు విరోధముగా నడిచినయెడల 24 నేను కూడ మీకు విరోధముగా నడిచెదను; మీ పాపములను బట్టి ఇక ఏడంతలుగా మిమ్మును దండించెదను. 25 మీ మీదికి ఖడ్గమును రప్పించెదను; అది నా నిబంధనవిషయమై ప్రతి దండన చేయును; మీరు మీ పట్టణములలో కూడియుండగా మీ మధ్యకు తెగులును రప్పించెదను; మీరు శత్రువుల చేతికి అప్పగింపబడెదరు. 26 నేను మీ ఆహారమును, అనగా మీ ప్రాణాధారమును తీసివేసిన తరువాత పదిమంది స్త్రీలు ఒక్క పొయ్యిలోనే మీకు ఆహారము వండి తూనికె చొప్పున మీ ఆహారమును మీకు మరల ఇచ్చెదరు, మీరు తినెదరుగాని తృప్తి పొందరు. 27 నేను ఈలాగు చేసినతరువాత మీరు నా మాట వినక వినక విరోధముగా నడిచినయెడల 28 నేను కోపపడి మీకు విరోధముగా నడిచెదను. నేనే మీ పాపములను బట్టియేడంతులుగా మిమ్మును దండించెదను. 29 మీరు మీ కుమారుల మాంసమును తినెదరు, మీ కుమార్తెల మాంసములను తినెదరు. 30 నేను మీయున్నత స్థలములను పాడుచేసెదను; మీ విగ్రహములను పడగొట్టెదను; మీ బొమ్మల పీనుగులమీద మీ పీనుగులను పడవేయించెదను. 31 నా మనస్సు మీ యందు అసహ్యపడును, నేను మీ పట్టణములను పాడుచేసెదను, మీ పరిశుద్ధస్థలములను పాడుచేసెదను; మీ సువాసనగల వాటి సువాసనను ఆఘ్రాణింపను. 32 నేనే మీ దేశమును పాడుచేసిన తరువాత దానిలో కాపురముండు మీ శత్రువులు దాని చూచి ఆశ్చర్యపడెదరు. 33 జనములలోనికి మిమ్మును చెదరగొట్టి మీ వెంట కత్తిదూసెదను, మీ దేశము పాడైపోవును, మీ పట్టణములు పాడుపడును. 34 మీరు మీ శత్రువుల దేశములో నుండగా మీ దేశము పాడైయున్న దినములన్నియు అది తన విశ్రాంతి కాలములను అనుభవించును. 35 అది పాడైయుండు దినములన్నియు అది విశ్రమించును. మీరు దానిలో నివసించినప్పుడు అది విశ్రాంతి కాలములో పొందకపోయిన విశ్రాంతిని అది పాడైయుండు దినములలో అనుభవించును. 36 మీలో మిగిలినవారు తమ శత్రువుల దేశములలో ఉండగా వారి హృదయములలో అధైర్యము పుట్టించెదను; కొట్టుకొని పోవుచున్న ఆకు చప్పుడు వారిని తరుమును, ఖడ్గము ఎదుటనుండి పారిపోవునట్లు వారు ఆ చప్పుడు విని పారిపోయెదరు; తరుమువాడు లేకయే పడెదరు. 37 తరుమువాడు లేకయేవారు ఖడ్గమును చూచినట్టుగా ఒకనిమీద నొకడు పడెదరు; మీ శత్రువులయెదుట మీరు నిలువలేకపోయెదరు. 38 మీరు జనముగానుండక నశించెదరు. మీ శత్రువుల దేశము మిమ్మును తినివేయును. 39 మీలో మిగిలినవారు మీ శత్రువుల దేశములలో తమ దోషములను బట్టి క్షీణించిపోయెదరు. మరియు వారు తమమీదికి వచ్చిన తమ తండ్రుల దోషములనుబట్టి క్షీణించిపోయెదరు.

***Threatenings against disobedience.*** 26:14 But if ye will not hearken unto me, and will not do all these commandments; 26:15 And if ye shall despise my statutes, or if your soul abhor my judgments, so that ye will not do all my commandments, *but* that ye break my covenant: 26:16 I also will do this unto you; I will even appoint over you terror, consumption, and the burning ague, that shall consume the eyes, and cause sorrow of heart: and ye shall sow your seed in vain, for your enemies shall eat it. 26:17 And I will set my face against you, and ye shall be slain before your enemies: they that hate you shall reign over you; and ye shall flee when none pursueth you. 26:18 And if ye will not yet for all this hearken unto me, then I will punish you seven times more for your sins. 26:19 And I will break the pride of your power; and I will make your heaven as iron, and your earth as brass: 26:20 And your strength shall be spent in vain: for your land shall not yield her increase, neither shall the trees of the land yield their fruits. 26:21 And if ye walk contrary unto me, and will not hearken unto me; I will bring seven times more plagues upon you according to your sins. 26:22 I will also send wild beasts among you, which shall rob you of your children, and destroy your cattle, and make you few in number; and your *high* ways shall be desolate. 26:23 And if ye will not be reformed by me by these things, but will walk contrary unto me; 26:24 Then will I also walk contrary unto you, and will punish you yet seven times for your sins. 26:25 And I will bring a sword upon you, that shall avenge the quarrel of *my* covenant: and when ye are gathered together within your cities, I will send the pestilence among you; and ye shall be delivered into the hand of the enemy. 26:26 *And* when I have broken the staff of your bread, ten women shall bake your bread in one oven, and they shall deliver *you* your bread again by weight: and ye shall eat, and not be satisfied. 26:27 And if ye will not for all this hearken unto me, but walk contrary unto me; 26:28 Then I will walk contrary unto you also in fury; and I, even I, will chastise you seven times for your sins. 26:29 And ye shall eat the flesh of your sons, and the flesh of your daughters shall ye eat. 26:30 And I will destroy your high places, and cut down your images, and cast your carcases upon the carcases of your idols, and my soul shall abhor you. 26:31 And I will make your cities waste, and bring your sanctuaries unto desolation, and I will not smell the savour of your sweet odours. 26:32 And I will bring the land into desolation: and your enemies which dwell therein shall be astonished at it. 26:33 And I will scatter you among the heathen, and will draw out a sword after you: and your land shall be desolate, and your cities waste. 26:34 Then shall the land enjoy her sabbaths, as long as it lieth desolate, and ye be in your enemies' land; *even* then shall the land rest, and enjoy her sabbaths. 26:35 As long as it lieth desolate it shall rest; because it did not rest in your sabbaths, when ye dwelt upon it. 26:36 And upon them that are left *alive* of you I will send a faintness into their hearts in the lands of their enemies; and the sound of a shaken leaf shall chase them; and they shall flee, as fleeing from a sword; and they shall fall when none pursueth. 26:37 And they shall fall one upon another, as it were before a sword, when none pursueth: and ye shall have no power to stand before your enemies. 26:38 And ye shall perish among the heathen, and the land of your enemies shall eat you up. 26:39 And they that are left of you shall pine away in their iniquity in your enemies' lands; and also in the iniquities of their fathers shall they pine away with them.

## పశ్చాత్తాప పడినయెడల దేవుడు జ్ఞాపకము చేసికొనును

40 వారు నాకు విరోధముగా చేసిన తిరుగుబాటును తమ దోషమును తమ తండ్రుల దోషమును ఒప్పుకొని తాము నాకు
విరోధముగా నడిచితిమనియు 41నేను తమకు విరోధముగా నడిచితిననియు తమ శత్రువుల దేశములోనికితమ్మును రప్పించితిననియు
ఒప్పుకొనిన యెడల, అనగా లోబడని తమ హృదయములు లొంగి తాము చేసిన దోషమునకు ప్రతిదండనను అనుభవించితిమని ఒప్పు
కొనినయెడల, 42 నేను యాకోబుతో చేసిన నా నిబంధనను జ్ఞాపకము చేసికొందును; ఆ దేశమునుకూడ జ్ఞాపకము చేసికొందును.
43 వారిచేత విడువబడి వారు లేనప్పుడు పాడైపోయినవారి దేశమును తనవిశ్రాంతిదినములను అనుభవించును. వారు నా తీర్పులను
తిరస్కరించి నా కట్టడలను అసహ్యించుకొనిరి. ఆ హేతువుచేతనే వారు తమ దోషశిక్ష న్యాయమని ఒప్పుకొందురు. 44 అయితే వారు
తమ శత్రువుల దేశములో ఉన్నప్పుడు వారిని నిరాకరింపను; నా నిబంధనను భంగపరచి వారిని కేవలము నశింప జేయునట్లు వారి
యందు అసహ్యపడను. ఏలయనగా నేను వారి దేవుడునైన యెహోవాను. 45 నేను వారికి దేవుడనైయుండునట్లు వారి పూర్వీకులను
జనముల యెదుట ఐగుప్తులోనుండి రప్పించి వారితో చేసిన నిబంధనను ఆ పూర్వీకులనుబట్టి జ్ఞాపకము చేసికొందును. నేను
యెహోవాను అని చెప్పుము అనెను. 46 యెహోవా మోషేద్వారా సీనాయికొండ మీద తనకును ఇశ్రాయేలీయులకును మధ్య నియ
మించిన కట్టడలను తీర్పులును ఆజ్ఞలును ఇవే.

***God promises to remember those that repent.*** 26:40 If they shall confess their iniquity, and the iniquity of their
fathers, with their trespass which they trespassed against me, and that also they have walked contrary unto me; 26:41 And *that* I
also have walked contrary unto them, and have brought them into the land of their enemies; if then their uncircumcised hearts be
humbled, and they then accept of the punishment of their iniquity: 26:42 Then will I remember my covenant with Jacob, and also
my covenant with Isaac, and also my covenant with Abraham will I remember; and I will remember the land. 26:43 The land also
shall be left of them, and shall enjoy her sabbaths, while she lieth desolate without them: and they shall accept of the punishment
of their iniquity: because, even because they despised my judgments, and because their soul abhorred my statutes. 26:44 And yet
for all that, when they be in the land of their enemies, I will not cast them away, neither will I abhor them, to destroy them
utterly, and to break my covenant with them: for I *am* the LORD their God. 26:45 But I will for their sakes remember the
covenant of their ancestors, whom I brought forth out of the land of Egypt in the sight of the heathen, that I might be their God: I
*am* the LORD. 26:46 These *are* the statutes and judgments and laws, which the LORD made between him and the children of
Israel in mount Sinai by the hand of Moses.

# లేవీయ కాండము 27వ అధ్యాయము

## మ్రొక్కుబడి చేసినయెడల నిర్ణయింపవలసిన వెల

1 మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను. 2 – నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము – ఒకడు విశేషమైన మ్రొక్కుబడి
చేసినయెడల నీవు నిర్ణయించిన వెలచొప్పున వారు యెహోవాకు దాని చెల్లిపవలెను. 3 నీవు నిర్ణయింపవలసిన వెలయేదనగా, ఇరువది
ఏండ్లు మొదలుకొని అరువది ఏండ్లవయస్సు వరకు మగవానికి పరిశుద్ధస్థలముయొక్క తులమువంటి యేబది తులముల వెండి
నిర్ణయింపవలెను. 4 ఆడుదానికి ముప్పది తులములు నిర్ణయింపవలెను. 5 అయిదేండ్లు మొదలుకొని యిరువది ఏండ్లలోపలి వయస్సు
గల మగవానికి ఇరువది తులముల వెలను, ఆడుదానికి పది తులముల వెలను నిర్ణయింపవలెను. 6 ఒక నెల మొదలుకొని అయిదేండ్ల
లోపలి వయస్సుగల మగవానికి అయిదు తులముల వెండి వెలను ఆడుదానికి మూడు తులముల వెండి వెలను నిర్ణయింపవలెను.
7 అరువది ఏండ్ల ప్రాయముదాటిన మగవానికి పదునైదు తులముల వెలను ఆడుదానికి పదితులముల వెలనునిర్ణయింపవలెను. 8 ఒకడు
నీవు నిర్ణయించిన వెలను చెల్లింపలేనంత బీదవాడైన యెడల అతడు యాజకుని యెదుట నిలువలెను; అప్పుడు యాజకుడు అతని వెలను
నిర్ణయించును. మ్రొక్కుకొనిన వాని కలిమి చొప్పున వానికి వెలను నిర్ణయింపవలెను. 9 యెహోవాకు అర్పణముగా అర్పించు పశువులలో
ప్రతిదానిని యెహోవాకు ప్రతిష్ఠితముగా ఎంచవలెను. 10 అట్టిదానిని మార్చకూడదు; చెడ్డదానికి ప్రతిగా మంచిదానినైనను మంచిదానికి
ప్రతిగా చెడ్డదానినైనను, ఒకదానికి ప్రతిగా వేరొకదానిని ఇయ్యకూడదు. పశువుకు పశువును మార్చినయెడల అదియు దానికి మారుగా
ఇచ్చినదియు ప్రతిష్ఠితమగును. 11 జనులు యెహోవాకు అర్పింకూడని అపవిత్ర జంతువులలో ఒకదానిని తెచ్చినయెడల ఆ జంతువును
యాజకుని యెదుట నిలువబెట్టవలెను. 12 అది మంచిదైతేనేమి చెడ్డదైతేనేమి యాజకుడు దాని వెలను నిర్ణయింపవలెను; యాజకుడవగు
నీవు నిర్ణయించిన వెల స్థిరమగును. 13 అయితే ఒకడు అట్టిదానిని విడిపింపగోరిన యెడల నీవు నిర్ణయించిన వెలలో అయిదవవంతు
వానితో కలుపవలెను. ఇల్లు, భూమి, పొలములకు సంభంధించి14 ఒకడుతన యిల్లుయెహోవాకు ప్రతిష్ఠితమగుటకై దానిని ప్రతిష్ఠించిన
యెడల అది మంచిదైనను చెడ్డదైనను యాజకుడు దాని వెలను నిర్ణయింపవలెను; యాజకుడు నిర్ణయించిన వెల స్థిరమగును. 15 తన
యిల్లు ప్రతిష్ఠించిన వాడు దాని విడిపింపగోరిన యెడల అతడు నీవు నిర్ణయించిన వెలలో అయిదవవంతు దానితో కలుపవలెను;
అప్పుడు ఆ యిల్లు అతనిదగును. 16 ఒకడు తన పిత్రార్జితమైన పొలములో కొంత యెహోవాకు ప్రతిష్ఠించినయెడల దాని చల్లబడు

విత్తనముల కొలచొప్పున దాని వెలను నిర్ణయింపవలెను.   పందుము యవల విత్తనములు ఏబది తులముల వెండి వెలగలది.  అతడు
సునాదసంవత్సరము మొదలుకొని తన పొలమును ప్రతిష్ఠించినయెడల నీవు నిర్ణయించు వెల స్థిరము.   18 సునాద సంవత్సరమైన
తరువాత ఒకడు తన పొలమును ప్రతిష్ఠించినయెడల యాజకుడు మిగిలిన సంవత్సరము వరకు వానికి వెలను నిర్ణయింపవలెను. నీవు
నిర్ణయించిన వెలలో దాని వారడి తగ్గింపవలెను.    19 పొలమును ప్రతిష్ఠించినవాడు దాని విడిపింపగోరినయెడల నీవు నిర్ణయించిన
వెలలో అయిదవవంతును అతడు దానితో కలుపవలెను. అప్పుడు అది అతనిదగును. 20 అతడు ఆ పొలమును విడిపింపనియెడలను
వేరొకనికి దాని అమ్మినయెడలను మరి ఎన్నటికిని దాని విడిపింపవీలుకాదు.  21 ఆ పొలము సునాదసంవత్సరమున విడుదల కాగా
అది ప్రతిష్ఠించిన పొలమువలె యెహోవాకు ప్రతిష్టితమగును; ఆ స్వాస్థ్యము యాజకునిదగను.    22 ఒకడు తాను కొనిన పొలమును,
అనగా తన స్వాస్థ్యములో చేరనిదానిని యెహోవాకు ప్రతిష్ఠించిన యెడల 23 యాజకుడు సునాద సంవత్సరము వరకు నిర్ణయించిన
వెల చొప్పున అతనికి నియమింపవలెను. ఆ దినమందే నీవు నిర్ణయించిన వెల మేరచొప్పున యెహోవాకు ప్రతిష్ఠితముగా దాని
చెల్లింపవలెను. 24 సునాద సంవత్సరమున ఆ భూమి యెవని పిత్రార్జితమైనదో వానికి, అనగా ఆ పొలమును అమ్మిన వానికి అది
తిరిగిరావలెను. 25 నీ వెలలన్నియు పరిశుద్ధస్థలముయొక్క వెల చొప్పున నిర్ణయింపవలెను. ఒక తులము ఇరువది చిన్నములు.

**Leviticus 27 :*The law concerning vows, Of persons and animals.*** 27:1 And the LORD spake unto
Moses, saying, 27:2 Speak unto the children of Israel, and say unto them, When a man shall make a singular vow, the persons
*shall be* for the LORD by thy estimation. 27:3 And thy estimation shall be of the male from twenty years old even unto sixty
years old, even thy estimation shall be fifty shekels of silver, after the shekel of the sanctuary. 27:4 And if it *be* a female, then thy
estimation shall be thirty shekels. 27:5 And if *it be* from five years old even unto twenty years old, then thy estimation shall be of
the male twenty shekels, and for the female ten shekels. 27:6 And if *it be* from a month old even unto five years old, then thy
estimation shall be of the male five shekels of silver, and for the female thy estimation *shall be* three shekels of silver. 27:7 And
if *it be* from sixty years old and above; if *it be* a male, then thy estimation shall be fifteen shekels, and for the female ten shekels.
27:8 But if he be poorer than thy estimation, then he shall present himself before the priest, and the priest shall value him;
according to his ability that vowed shall the priest value him. 27:9 And if *it be* a beast, whereof men bring an offering unto the
LORD, all that *any man* giveth of such unto the LORD shall be holy. 27:10 He shall not alter it, nor change it, a good for a bad,
or a bad for a good: and if he shall at all change beast for beast, then it and the exchange thereof shall be holy. 27:11 And if *it be*
any unclean beast, of which they do not offer a sacrifice unto the LORD, then he shall present the beast before the priest: 27:12
And the priest shall value it, whether it be good or bad: as thou valuest it, *who art* the priest, so shall it be. 27:13 But if he will at
all redeem it, then he shall add a fifth *part* thereof unto thy estimation. 27:14 And when a man shall sanctify his house *to be* holy
unto the LORD, then the priest shall estimate it, whether it be good or bad: as the priest shall estimate it, so shall it stand. 27:15
And if he that sanctified it will redeem his house, then he shall add the fifth *part* of the money of thy estimation unto it, and it
shall be his. 27:16 And if a man shall sanctify unto the LORD *some part* of a field of his possession, then thy estimation shall be
according to the seed thereof: an homer of barley seed *shall be valued* at fifty shekels of silver. 27:17 If he sanctify his field from
the year of jubile, according to thy estimation it shall stand. 27:18 But if he sanctify his field after the jubile, then the priest shall
reckon unto him the money according to the years that remain, even unto the year of the jubile, and it shall be abated from thy
estimation. 27:19 And if he that sanctified the field will in any wise redeem it, then he shall add the fifth *part* of the money of thy
estimation unto it, and it shall be assured to him. 27:20 And if he will not redeem the field, or if he have sold the field to another
man, it shall not be redeemed any more. 27:21 But the field, when it goeth out in the jubile, shall be holy unto the LORD, as a
field devoted; the possession thereof shall be the priest's. 27:22 And if *a man* sanctify unto the LORD a field which he hath
bought, which *is* not of the fields of his possession; 27:23 Then the priest shall reckon unto him the worth of thy estimation, *even*
unto the year of the jubile: and he shall give thine estimation in that day, *as* a holy thing unto the LORD. 27:24 In the year of the
jubile the field shall return unto him of whom it was bought, *even* to him to whom the possession of the land *did belong.* 27:25
And all thy estimations shall be according to the shekel of the sanctuary: twenty gerahs shall be the shekel.

## ప్రతిష్ఠించినదానిని అమ్మకూడదు, విడిపింపనుకూడదు

26 అయితే జంతువులలో తొలిపిల్ల యెహోవాది గనుక యెవడును దాని ప్రతిష్ఠింపకూడదు; అది ఎద్దయిననేమి గొఱ్ఱెమేకల
మందలోనిదైననేమి యెహోవాదగును.    27 అది అపవిత్రజంతువైన యెడల వాడు నీవు నిర్ణయించు వెలలో అయిదవ వంతు దానితో
కలిపి దాని విడిపింపవచ్చును. దాని విడిపింపనియెడల నీవు నిర్ణయించిన వెలకు దాని అమ్మవలెను.    28 అయితే మనుష్యులలోగాని
జంతువులలోగాని స్వాస్థ్యమైన పొలములలోగాని తనకు కలిగినవాటన్నిటిలో దేనినైనను ఒకడు యెహోవాకు ప్రతిష్ఠించినయెడల
ప్రతిష్ఠించినదానిని అమ్మకూడదు, విడిపింపనుకూడదు, ప్రతిష్ఠించినసమస్తము యెహోవాకు అతిపరిశుద్ధముగాఉండును. 29 మనుష్యులు
ప్రతిష్ఠించు వాటిలో దేనినైనను విడిపింపక హతము చేయవలెను. 30 భూధాన్యములలోనేమి వృక్షఫలములో నేమి భూఫలములన్నిటిలో
దశమభాగము యెహోవా సొమ్ము, అది యెహోవాకు ప్రతిష్ఠితమగును. 31 ఒకడు తాను చెల్లింపవలసిన దశమభాగములలో దేనినైనను
విడిపింపగోరినయెడల దానిలో అయిదవ వంతును దానితో కలుపవలెను.   32 గోవులలోనేగాని గొఱ్ఱెమేకలలోనేగాని, కోలక్రింద
నడుచునన్నిటిలో దశమభాగము ప్రతిష్ఠితమగును.  33 అది మంచిదో చెడ్డదో పరిశోధింపకూడదు, దాని మార్చకూడదు. దాని మార్చిన

యెడల అదియు దానికి మారుగా నిచ్చినదియు ప్రతిష్ఠితములగును; అట్టిదాని విడిపింపకూడదని చెప్పుము. 34 ఇవి యెహోవా సీనాయి కొండ మీద ఇశ్రాయేలీయుల  కొరకు మోషే ఇచ్చిన ఆజ్ఞలు.

***Devoted things not to be redeemed. - Conclusion. ---***27:26 Only the firstling of the beasts, which should be the LORD'S firstling, no man shall sanctify it; whether *it be* ox, or sheep: it *is* the LORD'S. 27:27 And if *it be* of an unclean beast, then he shall redeem it according to thine estimation, and shall add a fifth *part* of it thereto: or if it be not redeemed, then it shall be sold according to thy estimation. 27:28 Notwithstanding no devoted thing, that a man shall devote unto the LORD of all that he hath, *both* of man and beast, and of the field of his possession, shall be sold or redeemed: every devoted thing *is* most holy unto the LORD. 27:29 None devoted, which shall be devoted of men, shall be redeemed; *but* shall surely be put to death. 27:30 And all the tithe of the land, *whether* of the seed of the land, *or* of the fruit of the tree, *is* the LORD'S: *it is* holy unto the LORD. 27:31 And if a man will at all redeem *ought* of his tithes, he shall add thereto the fifth *part* thereof. 27:32 And concerning the tithe of the herd, or of the flock, *even* of whatsoever passeth under the rod, the tenth shall be holy unto the LORD. 27:33 He shall not search whether it be good or bad, neither shall he change it: and if he change it at all, then both it and the change thereof shall be holy; it shall not be redeemed. 27:34 These *are* the commandments, which the LORD commanded Moses for the children of Israel in mount Sinai.